RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 || సంచిక : 38 || ఆదిలాబాద్ || మంగళవారం,జూన్ 10, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# వచ్చే బడ్జెట్లో జనాభా దామాషా ప్రకారం

# నిధుల కేటాయింపు

- సమ సమాజ నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- ప్రజల ఎజెండానే చట్టంగా చేసి పరిపాలన సాగిస్తున్నాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క








హైదరాబాద్ : వచ్చే బడ్జెట్లో రాష్ట్రంలోని జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో అవకాశాలు పెరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన ఖమ్మం జిల్లా కేంద్రంలో గౌడ సంఘం భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించి సమ సమాజం స్థాపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజల ఎజెండానే చట్టంగా చేసి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పరిపాలన చేస్తుంది అన్నారు.ఎన్నికల ముందు చెప్పినట్టుగా అధికారంలోకి రాగానే బీసీ కుల గణన చేసి వారు జనాభాలో 56 శాతం ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పింది, స్థానిక సంస్థల్లో, ఉద్యోగాల్లో వారికి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసి కేంద్రానికి పంపామని ఇది ఇందిరమ్మ ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం అని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ మోడల్ దేశవ్యాప్తంగా జరగాలి అని రాహుల్ గాంధీ ఒక్కొక్కటిగా వివరాలతో చెబుతుంటే మొదట నవ్వారు.. ఇప్పుడు తెలంగాణ మోడల్ దేశానికే దిక్సూచిగా మారిందని తెలిపారు. ఇది తెలంగాణ ప్రజల విజయం అని పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో ఉన్న బీసీల సంఖ్యను కుల సర్వే చేసి తద్వారా వనరులు, సంపద, పాలన అధికారాల్లో అత్యంత వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఆమె ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రసంగాన్ని తానే %త్ఘుఅం-శ్రీఫ్ఇశీఅ% చేశానని సీఎం గుర్తు చేశారు. బీసీ కుల గణన తెలంగాణ నుంచే మొదలుపెడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన మేరకు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంగా తను యావత్ క్యాబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించి శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టామని తెలిపారు. ప్రణాళిక శాఖను చూస్తున్న తాను 50 రోజుల రోజుల్లోనే ఒక చిన్న పొరపాటు లేకుండా విజయవంతంగా సర్వే పూర్తి చేసి దేశ చరిత్రలోనే ఓ రికార్డు సృష్టించామని తెలిపారు. స్వాతంత్రం వచ్చాక ఏ రాష్ట్రంలో కుల గణనకు ఎవరు సాహసం చేయలేదని తెలిపారు, కుల సర్వే ప్రారంభించిన మొదట్లో చాలా పొరపాట్లు జరుగుతాయి, పట్టుకుందామని చాలామంది చూశారు కానీ సర్వే కార్యక్రమాన్ని మా మంత్రి వర్గం ప్రతిష్టాత్మకంగా భావించి అనేక రాష్ట్రాల్లో తిరిగి ఎలాంటి పొరపాటు లేకుండా బీసీ సర్వేను పూర్తి చేసామని తెలిపారు. ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్ గా గుర్తించి, ప్రతి బ్లాక్ కు ఒక ఎనిమరేటర్, ప్రతి మండలానికి ఒక ఇంచార్జ్, జిల్లాకు అదనపు కలెక్టర్ ఇన్చార్జి, వీరందరిపై కలెక్టర్ పర్యవేక్షణ, ప్రతిరోజు 10 ఇళ్లకు మించి సర్వే చేయవద్దని ప్రభుత్వ యంత్రాంగానికి ఆదేశించి శాస్త్రీయంగా సర్వేను పూర్తి చేసినట్టు తెలిపారు. ఏడాది లోపలోనే గౌడ సంఘ భవనం నిర్మాణం పూర్తి చేసుకోవాలని, ఇక్కడే నిరుద్యోగులకు ఒక కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయిస్తామని, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏడాదిలోపే ఏర్పాటు చేసుకోవాలని డిప్యూటీ సీఎం గౌడ సంఘం నాయకులను కోరారు. ఈ కార్యక్రమాలకు కావలసిన సహకారాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందిస్తుందని భరోసా ఇచ్చారు. విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకొని అద్భుతంగా ఎదిగే ప్రాంగణంగా తీర్చిదిద్దాలని డిప్యూటీ సీఎం కోరారు. చైతన్యానికి మారుపేరు, బలహీన వర్గాలకు పుట్టినిల్లు ఖమ్మం జిల్లా అని డిప్యూటీ సీఎం తెలిపారు. ధీరోదాతుడైన సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని బలహీన వర్గాలు స్ఫూర్తిని పొందాలి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న వరంగల్ జిల్లాకు 40 కిలోమీటర్ల దూరంలో సామాన్య కుటుంబంలో జన్మించి సమాజాన్ని ప్రభావితం చేశారని తెలిపారు. వరంగల్ నుంచి మొదలుపెడితే గోల్కొండ వరకు అనేక కోటలను కొల్లగట్టి స్వాధీన పరుచుకుని పరిపాలన సాగించారని, బలహీన వర్గాలు కూడా పాలించగలవు అని పాపన్న సమాజాన్ని ప్రభావితం చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. మెట్ కాఫ్ అనే చరిత్రకారుడు పాపన్న జీవిత చరిత్రను వెలికి తీశాడని తెలిపారు.

# కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు తెలుసు

- బీజేపీ, కాంగ్రెస్ ఎజెండా ఒక్కటే కేసీఆర్ ను బదనాం చేయడమే లక్ష్యం
- మరో దేశంలో కాళేశ్వరం నిర్మించి ఉంటే అది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేది
- కానీ మన దేశంలో మాత్రం కాంగ్రెస్, బిజెపి కుసంస్కారం
- కుచ్చితమైన రాజకీయాలకు పావుగాల మారింది, కేటీఆర్ ఆగ్రహం
- ప్రాజెక్ట్ అనేది వ్యక్తిగత నిర్ణయం కాదు మంత్రివర్గ ఆమోదంతోనే నిర్మాణం
- కుట్రపూరిత రాజకీయాలకు భయపడేది లేదు
- బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక






కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరయ్యేందుకు సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు వచ్చిన మాజీ మంత్రి, బీఆర్ ఎస్ సీనియర్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

హైదరాబాద్ :

కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీల విమర్శలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రెండు పార్టీలు ఒక్కటే ఏజెండాతో కలిసి మా పార్టీ అధినేత కెసిఆర్ గారిని బదనాం చేయాలన్న కుట్రతో పనిచేస్తున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక్క వ్యక్తి నిర్ణయం మాత్రమే కాదని,అప్పటి తెలంగాణ మంత్రివర్గం సమిష్టిగా నిర్ణయం తీసుకుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని కూడా గతంలో మంత్రులుగా పనిచేసిన ఈటెల రాజేందర్ తో పాటు హరీష్ రావు స్పష్టం చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం ప్రభుత్వ విధానపర నిర్ణయం. ఆచరణలో పెట్టే బాధ్యత అధికారులు, యంత్రాంగం పై ఉంటుంది. కాళేశ్వరం ప్రాజెక్ట నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, కాళేశ్వరం అంశంలో దాచాల్సిందేమీ లేదు. ఇది సంపూర్ణంగా పారదర్శకంగా జరిగిన పనిఅని చెప్పారు. హరీశ్ రావు ప్రజెంటేషన్ చూస్తే అసలు విషయం తెలుస్తుందన్నారు. మొన్న మా మా పార్టీ నేత హరీశ్ రావు చేసిన ప్రజెంటేషన్‌ను చూసి ఉంటే ప్రతి ఒక్కరికీ కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రాధాన్యత, ప్రయోజనం సులభంగా అర్థమయ్యేదని కేటీఆర్ అన్నారు. అరటిపండు వొలిచినట్టుగా హరీశ్ రావు వివరించారు" అని కేటీఆర్ ప్రస్తావించారు. 45 లక్షల ఎకరాలకు నీరు అందించేలా కాళేశ్వరం లాంటి ప్రాజెక్ట్ ను ఇతర దేశాల్లో ఏ నాయకుడు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసి ఉంటే, ఆ దేశ చరిత్రలో వారి వారి పేరు అజరామరంగా, శాశ్వతంగా నిలిచిపోయేదని, ఆ నాయకుడి పాలనను ప్రశంసలతో ముంచేత్తేవారన్నారు. కానీ మనదేశంలో మాత్రం రాజకీయ కుయుక్తులు, కుట్రలకు ఇంతటి ఘనమైన కాళేశ్వరం ప్రాజెక్టు పావుగా మారిందని" కేటీఆర్ వ్యాఖ్యానించారు. "బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి ఒకే ఎజెండాతో పనిచేస్తున్నాయి. ఏదో ఒకటి చేసి కేసీఆర్ ను బదనాం చేయాలని చూస్తున్నాయి. దున్నపోతు ఈనిందంటే దుడ్డేను కట్టేయమన్నట్టుగా అసత్య ఆరోపణలు చేస్తూ నోటీసులతో వేధిస్తున్నారు" అని కేటీఆర్ మండిపడ్డారు. ఎలాగైనా మమ్మల్ని ఇరిటేట్ చేయాలని నోటీసులు ఇస్తున్నారు. మేము ఇప్పటికే ఈ అంశంలో చెప్పాల్సినదంతా స్పష్టంగా చెప్పాము. ఈరోజు కమిషన్ ముందు హరీశ్ రావు పూర్తి అంశాలు వివరించారు. కేసీఆర్ చెప్పేదేమీ కొత్తగా ఉండదు" అని కేటీఆర్ అన్నారు.భాక్రా నాగల్, నాగార్జున సాగర్, నర్మద, ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టులు నిర్మించడానికి దశాబ్దాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్నాయని, కానీ కేసీఆర్ మాత్రం కేవలం నాలుగేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను పూర్తిచేశారని కేటీఆర్ గుర్తు చేశారు. "ఇది సాధారణ విషయం కాదు. మరో దేశంలో ఇలా జరిగి ఉంటే కేసీఆర్ కు సమున్నత పురస్కారాలు వచ్చేవి" అని అన్నారుకానీ మన దేశంలో మాత్రం బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇంతటి భారీ ప్రాజెక్టును రికార్డు సమయంలో కట్టినందుకు ఇబ్బందులకు గురి చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే విధ్వంసకర కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రస్తుతం నడుస్తున్నదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా వైఫల్యంపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. పదవుల్లోకి రాగానే ప్రజలను మోసం చేశారు. రాష్ట్రాన్ని విధ్వంసకర ఆలోచనలతో నాశనం చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు భయపడే వారెవరు మా పార్టీలో లేరని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీడియా మేనేజ్‌మెంట్ తో ప్రధాని మోదీ దృష్టిలో పడేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# రాగల నాలుగురోజులు తెలంగాణలో ఈదురుగాలులతో వర్షాలు



హైదరాబాద్ జూన్ 9: తెలంగాణలో రాగల నాలుగురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలుంటాయని చెప్పింది. వాయువ్య ఉత్తరప్రదేశ్ పరిసర ప్రాంతాల నుంచి మధ్యప్రదేశ్, విదర్భ మీదుగా తెలంగాణ వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోందని పేర్కొంది. ఉత్తర తమిళనాడు నుంచి దక్షిణ మహారాష్ట్ర తీరం వరకు ఇంటీరియర్ కర్నాటక మీదుగా సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని పేర్కొంది.

# అర్చక, ఉద్యోగులకు గ్రాట్యుటీ రూ 4 లక్షల నుండి రూ 8 లక్షలకు పెంపు

- సంక్షేమ నిధి ఏర్పాటు... వారి సేవలను గుర్తిస్తూ ప్రభుత్వ కీలక నిర్ణయం
- పోస్టరును రిలీజ్ చేసిన మంత్రి కొండా సురేఖ, ఎండోమెంటు ఉన్నతాధికారులు



హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాయాలయాల్లో పని చేస్తున్న అర్చకుల చిరకాల కోరికను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీర్చారు. అన్ని ఆలయాల్లో సుదీర్ఘ కాలంగా సేవలు అందిస్తున్న అర్చక, ఉద్యోగ సంక్షేమ నిమిత్తం ప్రత్యేకంగా నిధిని ఏర్పాటు చేశారు. సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ వెంకటరావు తదితర అధికారులతో అర్చక, ఉద్యోగ సంక్షేమ నిధి పోస్టరును రిలీజ్ చేశారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... అర్చక, ఉద్యోగుల కోసం తమ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని వివరించారు. ఈ సంక్షేమ ట్రస్టు ద్వారా దేవాదాయ శాఖ పరిధిలో గల సహాయ కమీషనర్ స్థాయి వరకు గల దేవాలయాలలో పని చేసే సుమారు 13,700 మంది అర్చకులు, ఇతర ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందని ఆమె వ్యాఖ్యానించారు. అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యూటి ఇవ్వడం జరుగుతుందన్నారు. ధూపదీప నైవేద్య అర్చకులకు మరణానంతరము చెల్లించు గ్రాట్యూటి నిర్ధారించినట్టు చెప్పారు. మరణానంతరము చెల్లించు ఎక్స్ గ్రేషియా, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తము చెల్లింపు ఈ నిధి ఉపయోగపడుతుందన్నారు. ఈ నిధి కింద ఉద్యోగులకు.... మెడికల్ రీయింబర్స్ మెంట్, వివాహ నిమిత్త పథకం, ఉపనయన పథకం, గృహ నిర్మాణ, కొనుగోలు మరియు మరమ్మత్తుల నిమిత్త పథకం, విద్యా పథకం, విధులు నిర్వహించలేని వికలాంగులైన ఉద్యోగులకు ఆర్థిక సహాయ పథకం అందజేయడం జరుగుతుందన్నారు. పైన పేర్కొన్న పథకాలలో రెగ్యులర్ అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యూటి పథకానికి 28.05.2025 రోజున అర్చక సంక్షేమ బోర్డు వారు గతంలో చెల్లించిన గ్రాట్యుటీ రూ 4 లక్షల నుండి రూ 8 లక్షలకు పెంచినట్టు చెప్పారు. ఇట్టి గ్రాట్యుటీ మొత్తమును సదరు ఉద్యోగి యొక్క బ్యాంకు ఖాతాలో ఏక మొత్తములో వారి సర్వీసు కాలమునకు లోబడి చెల్లిస్తామన్నారు. ఎవరైనా అకాలం చనిపోతే, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ20,000/- ల నుండి రూ 30,000/- లకు పెంచినట్టు చెప్పారు. కాగా, ఈ అంశానికి సంబంధించి ప్రాంతీయ, జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులు అర్చక, ఉద్యోగ సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేస్తారని మంత్రి వివరించారు. ఈ నిర్ణయంతో అర్చకులు, దేవాదాయ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున లబ్ధి జరుగుతుందని మంత్రి కొండా సురేఖ ఆశాభావం వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

### విద్యా వ్యాప్తికి ఓ అద్భుత వరం

రాయడానికి అందుబాటులో ఉన్న ఏకైక ఉత్తమ సాధనం "బాల్‌పాయింట్" పెన్ లేదా "బాల్ పెన్" అని మనకు తెలుసు. చిన్నారి నుంచి పండు ముసలి వరకు అందరి హస్త భూషణం బాల్ పెన్. బాల్ పెన్‌ను చూడని, స్పర్శించని వారు ఉంచారా ! విద్యా బోధన, విద్యావంతుల జేబు భూషణం, వ్యాపార గణాంకాల పునాది, సమాచార వితరణశీలి పెన్ను మాత్రమే. నేడు ప్రపంచవ్యాప్తంగా పెన్ను అంటేనే బాల్‌పాయింట్ పెన్ అనేది నిర్వివాదాంశం. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా మన ఇంటి నేస్తం అయ్యింది బాల్ పెన్ను. గతంలో ఇంకులో ముంచి రాసుకునే పన్నులు, సిరా నింపి రాసుకునే పన్నులను చూసాం. నేడు ఇంకా పెన్ను అంతరించిపోయింది. బాల్‌పాయింట్ పెన్ను మన నిత్య నేస్తం అయ్యింది. 1888లో జాన్ లావుడ్ అనే శాస్త్రవేత్త ఇంకు పెన్నును కనుగొనడం జరిగింది. ఇంకు పెన్ను వాడుకలో వచ్చిన అసౌకర్యాల వల్ల మరో మెరుగైన పెన్ను అవసరం ఏర్పడింది. 1938లో "లాజ్లో బిరో" అనే హంగేరియన్ జర్నలిస్టు బాల్‌పాయింట్ పెన్నులు తెలిసాయి రూపొందించడం, తర్వాత 10 జూన్ 1943న తన సోదరుడు ఇంజనీర్ "జియార్జీ బిరో"తో కలిసి బాల్పాయింట్ పెన్నును పెటెంట్ చేయడం జరిగింది. ఈ పరమ అద్భుత ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి ఏట 10 జూన్‌న ప్రపంచ దేశాలు "జాతీయ బాల్‌పాయింట్ పెన్ దినోత్సవం (నేషనల్ బాల్‌పాయింట్ పెన్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. జాతీయ బాల్‌పాయింట్ పెన్ దినం వేదికగా పెన్నులు కృతజ్ఞతలు తెలపడం, వివిధ రకాల పెన్నుల ప్రదర్శనలు, పెన్నులను అలంకరించి కృతజ్ఞతలు తెలపడం, పెన్‌తో మన ఆప్తులకు ఉత్తరం రాయడం, పెన్ను ప్రాధాన్యాన్ని గూర్చి వ్యాసం రాయడం, బాల్ పెన్ ఆవిష్కర్తలకు కృతజ్ఞతలు తెలపడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు. నాటి నుంచి నేటి వరకు విద్యాలయాలు, విద్యావంతులు, వ్యాపారవేత్తలు, కార్యాలయాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు, అన్ని వర్గాల ప్రజలు/యువా/పిల్లలకు ఆత్మీయ నేస్తంగా, గౌరవాన్ని పెంచే చవకైన సాధనంగా, జేబుకు అలంకారంగా బాల్‌పాయింట్ పెన్ను అపార అద్వితీయ సేవలను అందిస్తున్నది. బాల్‌పాటింట్ పెన్ సాధనంగా విద్యా బోధనలు, సాంస్కృతిక వికాసం, ఆర్థిక వ్యవస్థలు, సగటు మనిషి జీవనశైలిలో ఓ అవిభాజ్య భాగం అయ్యింది. ఒక్క బాల్‌పాయింట్ పెన్‌తో దాదాపు 50,000 పదాలు రాస్తూ 100 పేజీల వరకు రాయవచ్చు. ప్రతి ఒక్కరు సాలీనా సగటున 4.3 బాల్ పెన్నులను వాడడం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా సెకనుకు 125 బాల్ పెన్నుల అమ్మకాలు జరుగుతున్నాయి. పలు రకాల బ్రాండ్లు, అద్భుత ఆకృతులు, ఆకర్షణీయ కళా సంపదలతో బాల్ పెన్నులు మనకు అందుబాటులో ఉన్నాయి. తరగతి గది గుండెకాయ బాల్ పెన్ అని తెలుసుకోవాలి. అందరికీ చవకగా అందుబాటులో ఉన్న బాల్‌పాయింట్ పెన్నులు నమ్మకమైన, నాణ్యమైన, మృదు రాతల ధారలు పారిస్తున్నాయి. తేలికగా పేపరుపై పారడం, సులభంగా ఆరిపోవడం, అందమైన రాతలకు వారధిగా కావడం బాల్ పెన్ను ప్రత్యేకతలుగా పేర్కొనాలి. ఆకర్షణీయమైన రంగులు, వివిధ కాళాకృతులతో నేడు బాల్ పెన్నులు పిల్లలు/యువతలో చదుకోవాలనే, రాయాలనే ఉత్సుకతను ప్రేరేపిస్తున్నాయి. నేడు అందమైన బాల్‌పాయింట్ పెన్నులు వ్యక్తుల స్థాయిని, వ్యక్తిత్వాలను చెప్పకనే చెబుతున్నాయి. మన జేబులో చేరిన పెన్ను మన హృదయ ఉపరితలంపై నాట్యమాడుతూ మనకు సమోన్నత గౌరవాన్ని ఆర్జించి పెడుతున్నాయి. మన జీవితంలో ఒక విడదీయరాని భాగమైన బాల్‌పాయింట్ పెన్నులను పూజాగదిలో ఇష్టదైవం ముందు పెట్టి మనకు విజ్ఞాన వివేకాలను అందించమని వేడుకుందాం. మన బాల్‌పాయింట్ పెన్నుకు శతకోటి వందనాలు అర్పిద్దాం, సన్మార్గంలో నడిచే ధైర్యాన్ని ఇవ్వమని వేడుకుందాం.

# చుట్టుముడుతున్న యుద్ధాగ్ని జ్వాలలు

రష్యాతో భారత్ తన సంబంధాలు తెంచుకోవాలని చెప్పడం ద్వారా అమెరికా దాదాపుగా భారత్‌ను హెచ్చరించినట్లుగానే భావించాలి. అమెరికా వాణిజ్య కార్యదర్శి లుత్నిక్ మాటలు డొనాల్డ్ ట్రంప్ మాటలుగానే భావించాలి. రష్యా వద్ద ఆయుధాలు కొనుగోలు చేయడం వాషింగ్టన్‌ను వ్యతిరేకించడమేనన్న అమెరికా వ్యాఖ్యలు అనుచితం. అమెరికా తన ఆర్థిక దివాళాకోరుతనాన్ని ట్రేడ్ డీల్స్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తూ ఇబ్బందిపెట్టాలని చూసిన ట్రంప్‌కు భారత్ కూడా ప్రతీకార సుంకాలతోనే గుణపాఠం నేర్పడానికి సంసిద్ధమైనది. చిరకాల మిత్రులైన భారత్- రష్యాలను విడదీయాలనే దుర్మార్గమైన ఆలోచనకు అమెరికా స్వస్తి చెప్పాలి. ఉగ్రమూకలకు స్వర్గధామమైన పాకిస్తాన్ పట్ల అమెరికా ఉదార స్వభావాన్ని ప్రదర్శించడం సిగ్గుచేటు. ఇటీవల పుతిన్- అజిత్ దోవల్ మధ్య జరిగిన సంభాషణలు అమెరికాకే కాకుండా చైనా, పాక్, బ్రిటన్‌లకు వెన్నులో వణుకు పుట్టించాయి. ఒక వైపు అమెరికా, బ్రిటన్ మరికొన్ని యూరప్ దేశాలు రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు భారీగా ఆయుధాలను సరఫరా చేస్తున్నాయి. ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ, భారత్‌లో మారణహోమం సృష్టిస్తున్న పాక్‌ను మందలించకుండా భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాల (%ువతీతీశీతీ- అర్ ఖవీఅజఉఅవం%) కు వెన్నుదన్నుగా నిలుస్తున్న పాక్‌ను ఎదిరించేందుకు రష్యాతో ఆయుధ ఒప్పందం కుదుర్చుకుంటున్న భారత్‌పై ఈర్ష్యాద్వేషాలను ప్రదర్శిస్తున్న అమెరికా వైఖరి అసమంజసం. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎంతో అందమైన ప్రాంతం. ఉగ్రవాదులతో, జిహాదీ శిక్షణలో ఎలాంటి అభివృద్ధి సాధించకుండా పిఓకె నిస్తేజంగా మారిపోయింది. పిఓకె ప్రజలకు తినడానికి తిండిలేదు. విద్య, ఉపాధి అవకాశాలు లేవు. భారత్‌లోని జమ్మూ కశ్మీర్ ఇందుకు విరుద్ధం. కశ్మీర్ ప్రజలు టూరిజంతో ఉపాధి అవకాశాలు పొందుతున్నారు.

ఉగ్రవాదం వలన జీవితాలు ఎంత దుర్భరంగా మారతాయో అక్కడ ప్రజలకు అర్థమైనది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంత కాలం అలజడులు చెలరేగినా అక్కడ జరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలు కశ్మీర్ ప్రజల్లో మార్పును తెచ్చిన మాట కాదనలేని సత్యం. ఎవరో కొద్ది మంది చేసే పనుల వలన కశ్మీర్‌లో ఏదో జరిగిపోతుందనుకోవడం విడ్డూరం. జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని గమనించిన తరువాత పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు కూడా భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. జై శంకర్, యోగి ఆదిత్యనాథ్, రాజ్ నాథ్ సింగ్ వంటి వారు పిఓకె స్వాధీనం గురించి ఇదివరకే తమ అభిప్రాయాలను కుండబద్దలు గొట్టినట్టు చెప్పారు. పిఓకెను భారత్ స్వాధీనం చేసుకుంటుందా? ఇందుకు చైనా, అమెరికాలు అభ్యంతరం చెప్పి, పాక్‌కు ఆయుధాలు సరఫరా చేసి భారత్‌పై యుద్ధానికి ప్రేరేపిస్తాయా? అనే విషయం తేలాలి. రష్యా- ఉక్రెయిన్ల మధ్య గత మూడున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపడం అమెరికాకు చేతకాలేదు. పైగా ట్రంప్‌ను జెలెన్‌స్కీ ప్రత్యక్షంగానే విమర్శించిన విషయం మరవలేం. తన మద్దతు లేకపోతే ఉక్రెయిన్ యుద్ధం చేయలేదని డాంబికాలు పలికిన అమెరికాను సవాల్ చేస్తూ, మునుపెన్నడూ లేని విధంగా రష్యాపై ఉక్రెయిన్ స్పైడర్ వెబ్ ఆపరేషన్‌ను చేపట్టి రష్యాను భయపడేలా చేసింది. రష్యాలోని కీలకమైన క్రిమియా బ్రిడ్జిని ఉక్రెయిన్ కూల్చింది. 41 యుద్ధ విమానాలు, ఒక బ్రిడ్జిని ధ్వంసం చేసి పటిష్టమైన రక్షణ వ్యవస్థ కలిగిన రష్యాకు సవాల్ విసిరిన ఉక్రెయిన్‌కు నాటో దేశాలు సహకారం అందించడం వలన జరిగే మహావిలయాన్ని ఊహించగలమా? రష్యా కూడా ఉక్రెయిన్‌కు చెందిన వందలాది మంది సైనికులను హతమార్చినట్టు ప్రకటించుకుంది. ఉక్రెయిన్ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా చేసిన హెచ్చరిక ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చెప్పలేం.

రష్యాకు యుద్ధంలో సహాయం చేయడానికి ఉత్తర కొరియా సంసిద్ధత వ్యక్తం చేసింది. వేలాది సైన్యం, ఆయుధాలతో కిమ్ రష్యాకు అండగా ఉండబోతున్నారు. ఉక్రెయిన్ రష్యాపై ఆకస్మికంగా దాడి చేసి ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేయడం అవాంఛనీయ పరిణామంగా భావించాలి. అహం దెబ్బతిన్న రష్యా ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో విరుచుకుపడడానికి సిదంగా ఉంది. రష్యా రిటాలియేషన్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించలేం. ఈ పరిణామాల వలన అమెరికా, నాటో దేశాలు ఉక్రెయిన్ పక్షాన నిలబడి భారీ యుద్ధానికి తెరతీసే అవకాశముంది. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకుందని అందరూ భావిస్తున్న తరుణంలో అనుకోని విధమైన మలుపులు తిరుగుతూ ప్రపంచాన్ని భయానకమైన వాతావరణంలోకి నెట్టింది. ఉక్రెయిన్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌కు స్పష్టం చేసారు. ఎక్స్ ద్వారా ట్రంప్ ఈ విషయాన్ని తేల్చిచెప్పారు. భారత్ -రష్యా సంబంధాలను అమెరికా జీర్ణించుకోలేకపోతున్నది. భారత దేశానికి అంతర్జాతీయంగా అన్నివిధాలుగా సహకరిస్తున్న ఏకైక విశ్వసనీయమైన దేశం రష్యా. అలాంటి రష్యాకు మన దేశం ఎంతో రుణపడి ఉంది. 1971లో జరిగిన ఇండో- పాక్ యుద్ధంలో అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు తెలిపినా, అప్పటి సోవియట్ యూనియన్ భారత్‌కు అన్ని విధాలా సాయంచేసి నిజమైన స్నేహానికి నిర్వచనం చెప్పింది. అప్పటి సోవియట్ యూనియన్ నుంచి నేటి రష్యా వరకు భారత్‌కు వెన్నంటి ఉన్న మిత్ర దేశంతో భారత్‌ను వేరుచేయాలని అమెరికా విఫల ప్రయత్నాలు చేస్తున్నది. ఆసియా, ఐరోపా ఖండాల్లో విస్తరించి ఉన్న రష్యా ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో ఒక భాగం. కొన్ని దేశాల కుట్రల వలన, మిఖాయిల్ గోర్బచేవ్ విధానాల వలన ఎంతో ఖ్యాతి గాంచిన సోవియట్ యూనియన్ విడిపోయింది. 15 కామన్ వెల్త్ ఇండిపెండెంట్ స్టేట్స్‌లో రష్యా ఒక కీలకమైన దేశం. సోవియట్ యూనియన్ నుంచి విడిపోయిన రష్యా ఈనాటికీ మిగిలిన ప్రాంతాల కంటే అత్యధిక ఆయుధ, సైనిక బలగం గల దేశం. అప్పటి సోవియట్ యూనియన్ మాదిరిగా రష్యా కూడా ఒక అగ్రరాజ్యం. ప్రపంచంలోనే అత్యధిక విస్తీర్ణంగల దేశంగా మైదానాలతో, వ్యవసాయ భూములతో, సహజ వనరులతో తులతూగుతున్న రష్యా అంటే ఈనాటికీ కొన్ని దేశాలకు గిట్టదు. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు రష్యాకు బద్ధశత్రువులు. ఇటీవల కాలంలో రష్యాపట్ల స్నేహ వైఖరిని ప్రదర్శించినట్లు నటించిన ట్రంప్ తన దుర్బుద్ధిని చాటుకున్నారు. రష్యా కు భారత్ మరింత సన్నిహితంగా మెలగడం అమెరికాకు నచ్చుడంలేదు. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులు ట్రంప్ అధికారంలోకి రావడానికి కృషి చేసారు. ఎన్నికల తర్వాత అక్రమ వలసదారుల పేరుతో భారతీయులకు సంకెళ్ళు వేసి, యుద్ధ విమానాల్లో వారిని భారత్‌కు పంపించి, ఘోరంగా అవమానించాడు. భారత్‌ను ప్రశంసిస్తూ, మోడీ తన మిత్రుడంటూనే అమెరికా అధ్యక్షుడయ్యాక ట్రంప్ భారత్‌కు వెన్నుపోటు పొడిచాడు. ట్రంప్ చేష్టలను తట్టుకోలేక అతని ఆప్తమిత్రుడైన ఎలాన్ మస్క్ కూడా ట్రంప్‌ను అభిశంసించి, గద్దె దించాలని, జెడి వాన్స్‌ను అధ్యక్ష స్థానంలో నిలబెట్టాలని ప్రయత్నించడం గమనార్హం. భారత్ విషయంలో కూడా ట్రంప్ ధోరణి సముచితంగా లేదు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశంగా, అత్యధిక జనాభా గల దేశంగా భారత్ తన సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుకోవడానికి ఎంతో కృషి చేస్తున్నది. ఈ క్రమంలో రష్యా భారత్‌కు అన్ని విధాలా అండగా ఉంటున్నది. చైనా, పాకిస్తాన్, అజర్ బైజాన్, బంగ్లాదేశ్, టర్కీ వంటి దేశాలు భారత్‌పట్ల అకారణ విద్వేషాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఒకప్పుడు ఇండో- చీనీ భాయ్‌భాయ్ అంటూనే 1962లో భారత్‌తో యుద్ధానికి తలపడి, భారత్ భూభాగాలను ఆక్రమించి చైనా నమ్మకద్రోహం చేసింది. టిబెట్ బౌద్ధ గురువు దలైలామాకు భారత్ ఆశ్రయమివ్వడమనే అంశంతో చైనా భారత్‌తో యుద్ధానికి దిగిందనే వాదనలో పసలేదు.

భారత్ లోని ఈశాన్య ప్రాంతాన్ని తమ అధీనంలోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా నాడు చైనా యుద్ధం చేసింది. చికెన్ నెక్‌గా పిలవబడుతున్న సిలిగురి కారిడార్‌ను వివాదాస్పదం చేసి ఈశాన్య భారతాన్ని మింగేయడానికి డ్రాగన్ దేశం విస్తృతంగా ప్రయత్నిస్తున్నది. భారత భూభాగాలను తమవిగా పేర్లు మార్చుకుంటూ భౌగోళిక పటాలను సృష్టిస్తున్నది. పాక్‌తో అంటకాగుతూ భారత్ సార్వభౌమత్వాన్ని ప్రశ్నిస్తున్నది. ఇక పాకిస్తాన్ విషయం వేరే చెప్పాల్సిన అవసరం లేదు. పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడినప్పటికీ, భారత్‌ను ఇంకా ఉగ్రవాదంతో ఇబ్బందులకు గురిచేస్తున్నది. భారత్‌లో కశ్మీర్ విలీనం రాజా హరిసింగ్ నేతృత్వంలో చట్టబద్ధంగా జరిగినా కశ్మీర్‌లోని కొంత భూభాగాన్ని పాక్ ఆక్రమించుకుంది. అదే పాక్ ఆక్రమిత కశ్మీర్. పాక్ ఆక్రమిత కశ్మీర్ కేవలం ఉగ్రవాదులకు నిలయం. ఇక్కడ నుండే ఉగ్రవాద కార్యకలాపాలను పాక్ కొనసాగిస్తూ, ఎల్ఓసివద్ద కాల్పులు జరుపుతూ, కవ్వింపు చర్యలకు పాల్పడుతూ, ఉగ్రవాదులను కశ్మీర్‌లోకి ప్రవేశపెట్టి, భారత్‌లో అమాయకుల ప్రాణాలను బలితీసుకుంటున్నది. పహల్గాం దారుణ మారణకాండకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ధి చెప్పింది. భారత్ ఆయుధ శక్తికి బెంబేలెత్తిన పాక్ కాల్పుల విరమణకు ప్రతిపాదన చేయడంతో భారత్ తాత్కాలికంగా శాంతించింది. అయినప్పటికీ పాక్, పాక్‌కు వత్తాసు పలుకుతున్న శత్రుదేశాల కుయుక్తులనుండి దేశాన్ని కాపాడుకోవడానికి భారత్ తన మిత్రదేశమైన రష్యాతో ఆయుధాల విషయంలో సంప్రదింపులు జరుపుతున్నది. అమెరికాకు భారత్ వైఖరి నచ్చడం లేదు. రష్యా- ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని ఆపలేని అమెరికా తానేదో భారత్‌ను ట్రేడ్ డీల్ ద్వారా బెదిరించి, దారికి తెచ్చానని చెప్పడం విడ్డూరం. ఏదిఏమైనప్పటికీ వర్తమాన ప్రపంచం యుద్ధాల రూపంలో ఒక పెను సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న మాట వాస్తవం. ప్రపంచానికి పెద్దన్నలా వ్యవహరించే అమెరికా సమస్యను మరింత జటిలం చేస్తున్నది. డొనాల్డ్ ట్రంప్ మాటలు చేష్టలు యుద్ధాలను ఆపకపోగా, ఆయుధ వ్యాపారానికి యుద్ధాలను వాడుకుంటున్న దాఖలాలు కనబడుతున్నాయి. ఐక్యరాజ్య సమితితోపాటు, బాధ్యతాయుతంగా వ్యవహరించవలసిన కొన్ని దేశాలు ప్రస్తుత యుద్ధ సంక్షోభాన్ని నివారించడానికి ఎలాంటి కృషి చేయడం లేదు. ఇజ్రాయెల్- పాలస్తీనా, రష్యా- ఉక్రెయిన్, ఇండో- పాక్‌ల మధ్య ఏర్పడిన తీవ్రమైన సంఘర్షణను తేలిగ్గా తీసుకోవడం ఆక్షేపణీయం.

# 'ప్రతిజ్ఞ' రూపకర్త పైడిమర్రి

మనదేశంలో ఉదయం దాదాపు ప్రతి పాఠశాలలో ప్రార్ధనా సమయంలో ఇంగ్లీష్ లోనో, తెలుగు లోనో, ఇతర భాషలలోనో తప్పనిసరిగా పిల్లలు చదివే "భారత దేశం నా మాతృభూమి, భారతీయు లందరూ నా సహోదరులు.." అనే "ప్రతిజ్ఞ" (ప్లెడ్జ్) రాసిన గొప్ప జాతీయ భావాలు కలిగిన రచయిత మాత్రం చాలా మందికి తెలియదు. ప్రతి రోజు విద్యార్థులు పాఠశాల దిన చర్యను ప్రారంభించే ముందు వందే మాతరం, జనగణమన జాతీయ గీతాలతో పాటు 'భారతదేశము నా మాతృభూమి..' అనే ప్రతిజ్ఞను సామూహికంగా చేసే విషయం నిత్య అనుసరణీయమే. వందేమాతరం రాసింది బంకించంద్ర ఛటర్జీ, జనగణమన రాసింది రవీంద్రనాథ్ ఠాగూర్ అని, సారే జహాసే అచ్ఛా రాసింది మహమ్మద్ ఇక్బాల్ అని పిల్లలను అడిగితే సమాధానం చెప్తారు. పాఠశాల క్విజ్ పోటీలలో తప్పక వేసే ప్రశ్నలు ఇవి. కానీ ప్రతిజ్ఞ రచయిత గురించి పుస్తకాలలో లేక ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తెలియపరచకుండా ఉంచడమే బాధాకరం. తెలంగాణలోని నల్గొండ సమీపంలోని అన్నెపర్తిలో పుట్టడమే ఆయన చేసుకున్న పాపమో, లేక ఈ తెలంగాణ గడ్డకు కలిగిన శాపమో? నాటి పాలకుల పక్షపాత వైఖరియో తెలియదు కాని...జాతీయ భావం ప్రేరేపించే ప్రతిజ్ఞ యాభై ఏళ్లకు పైబడి పాఠ్య పుస్తకాల్లో ముద్రితమై కనిపిస్తున్నా అది రాసిన రచయిత పేరు దశాబ్దాలుగా ఎక్కడా ప్రస్తావించక పోవడం బాధాకరం. తెలుగుతో పాటు సంస్కృతం, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, గుజరాతీ, మరాఠీ.. తొమ్మిది భాషల్లోకి అనువాదమై, ఆరు దశాబ్దాల కిందటి నుంచే పాఠ్య పుస్తకాల్లో ప్రచురించిన ఈ ప్రతిజ్ఞను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే గుర్తించడం గమనార్హం. కారణం ఈ ప్రతిజ్ఞను రాసింది తెలంగాణ వాసి కావడమే. ఆయనే నల్గొండ జిల్లా, అన్నెపర్తికి చెందిన తెలుగు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు. వెంకట సుబ్బారావు (1916 జూన్ 10 – 1988 ఆగష్టు 13) 1916, జూన్ 10న పైడిమర్రి వెంకట రామయ్య, రాంబాయమ్మ దంపతులకు నల్లగొండ కేంద్రానికి సమీపంలో ఉండే అన్నెపర్తిలో జన్మించారు. విద్యాభ్యాసం మొత్తం అన్నెపర్తి, నల్లగొండ లోనే సాగింది. తెలుగు,



సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్, అరబిక్ భాషల్లో నిష్ణాతులు. హైదరాబాద్ రాష్ట్రం లోనే ట్రెజరీ విభాగంలో ప్రభుత్వోద్యోగం సంపాదించారు. ఆ తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడ్డాక ఖమ్మం, నిజామాబాద్, నెల్లూరు, విశాఖపట్నం, నల్లగొండ జిల్లాల్లో పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం 1988 ఆగష్టు 13 న అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయన జమిందారీ, భూస్వామ్య వెట్టిచాకిరీని నిరసిస్తూ ఎన్నోకథలు రాశారు. ఆయన తన 18వ ఏటనే కాలభైరవుడు (1936) పేరున చిన్న నవల రాశారు. దేవదత్తుడు, తులసీదాసు, త్యాగరాజు మొదలైన పద్య కావ్యాలు, బ్రహ్మ చర్యము, గృహస్థ జీవితము, స్త్రీ ధర్మము, ఫిరదౌసి, తార, శ్రీమతి అనే నాటకాలు రాశారు. సింగపురీ నృకేసరీ శతకం, బాల రామాయణం మొదలైన రచనలు, అనేక అనువాద రచనలు కూడా చేశారు. గోలకొండ, సుజాత, ఆంధ్రపత్రిక, భారతి, నవజీవన్, ఆనందవాణి పత్రికలలో అయన రచనలు ప్రచురితమైనాయి. ఆయన పద్యాలు గోలకొండ కవుల సంచికలోను, కథలు ఉషస్సు కథా సంకలనం, తెలంగాణ తొలితరం కథలులో 'నౌకరి' కథ వచ్చింది. 1945లోనే ఉషస్సు కథల సంపుటిని వెలువరించారు. 1945-46 లలో నల్లగొండలో జరిగిన ఆంధ్రసారస్వత పరిషత్తు సభలలో ప్రముఖ పాత్ర వహించారు. పదవీ విరమణ తర్వాత సర్వేలు గురుకుల పాఠశాలలో కొంతకాలం స్వచ్ఛందంగా పనిచేశారు. 1962 చైనా యుద్ధ సమయంలో ఆయన విశాఖ పట్టణంలో ట్రెజరీ అధికారిగా పనిచేస్తున్న కాలంలో, విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిం చేందుకు పైడిమర్రి "ప్రతిజ్ఞ"కు రూపకల్పన చేశారు. రాసిన దానిని 1963లో విశాఖపట్నంలోని ఒక పాఠశాలలో తొలిసారిగా ప్రతిజ్ఞ చేయించారు. "ప్రతిజ్ఞ"ను ప్రముఖ రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు తెన్నేటి విశ్వనాథం దృష్టికి తీసుకెళ్లగా, సాహితీవేత్త అయిన అప్పటి విద్యాశాఖ మంత్రి, విజయ నగరం రాజాగా పేరు గాంచిన పీవీజీ రాజుకు అంద చేశారు. ఆయన నాటి ముఖ్య మంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డితో చర్చించారు. 1963లో "ప్రతిజ్ఞ" ను పాఠ్య పుస్తకాలలో చేర్చి ప్రతిరోజు ప్రార్థనా సమయంలో చదివిం చాలని ఉత్తర్వులు జారీ చేసారు. 1964లో బెంగుళూరులో ప్రముఖ న్యాయ నిపుణుడు మహ్మద్ కరీం చాగ్లా అధ్యక్షతన కేంద్రీయ విద్యా సలహా మండలి సమావేశం జరిపి నపుడు జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరించారు. తరువాత దీన్ని అన్ని భాషల్లోకి అనువాదం చేయించారు. 1965 తర్వాత కేంద్ర ప్రభుత్వం దీనిని ఇంగ్లీష్ లో పొందుపరచి దేశవ్యాప్తంగా అమలు చేశారు. పైడిమర్రి రాసిన ప్రతిజ్ఞలో కాలాను గుణంగా కొన్ని స్వల్ప మార్పులు జరిగి, కొన్ని గ్రాంథికం పదాల స్థానంలో వాడుక భాష వాడి, ఇతర భాషల్లోకి అనువదించి 1963 నుంచి దేశ ప్రతిజ్ఞగా అమలులోకి తెచ్చారు. 1965 జనవరి 26 నుంచి దేశ వ్యాప్తంగా పాఠశాలల్లో చదువు తున్నారు. పాఠ్య పుస్తకాలలో ప్రచురిస్తున్న ప్రతిజ్ఞకు పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక 2014 నవంబరు 27న రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి, రాష్ట్ర గవర్నర్‌కు తెలంగాణ సీఎం కెసీఆర్ కు విజ్ఞప్తి చేయగా, 2015-16 విద్యా సంవత్సరం నుంచి కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో అన్ని భాషల్లో అన్ని ప్రభుత్వ పాఠ్య పుస్తకాలలో జాతీయ ప్రతిజ్ఞతో పాటు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రిస్తున్నారు.

# పౌర హక్కుల మేధావి

పౌరహక్కుల ఉద్యమానికి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిపెట్టిన ఘనత బాలగోపాల్ కే దక్కుతుంది. బాలగోపాల్ ఒక మధ్యతరగతి తెలుగు బ్రాహ్మణ దంపతుల ఎనిమిది మంది పిల్లలలో ఐదవ సంతానం- కందాళ్ళ పార్థనాథ శర్మ మరియు రాళ్ళపల్లి నాగమణి దంపతులకు బాలగోపాల్ 1952, జూన్ 10న బళ్ళారి, కర్ణాటకలో జన్మించాడు. ఆయన సోదరులలో ఒకరైన అనంత భారత సైన్యంలో డాక్టర్. . మాతామహుడు: ప్రముఖ సాహితీవేత్త రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ. ఈటీవీ2లో చాలాకాలం తెలుగు వెలుగు కార్యక్రమానికి నిర్వాహకురాలు గా ఉన్న మృణాలిని సోదరి. ఒకటి నుంచి డిగ్రీ వరకు తిరుపతిలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి, వరంగల్ లోని ఆర్ఈసీ నుంచి గణితంలో పీహెచ్‌డీ, 1980లో కాకతీయ విశ్వ విద్యాలయంలో గణిత అధ్యాకు డిగా ఉద్యోగంలో చేరిక, 1985లో ఉద్యోగానికి రాజీనామా, అప్పటి నుంచి హక్కుల ఉద్యమానికే పూర్తిగా అంకితం అయ్యాడు. మూడు దశాబ్దాలుగా అవిశ్రాంత కృషి సలిపిన ప్రముఖ హక్కుల నేత, న్యాయవాది, హేతువాది మేధావి. హైదరాబాద్ లోని గుడిమల్కాపూర్ ప్రియా కాలనీలో నివసించాడు. ఆయన భార్య వసంత లక్ష్మి ఆంధ్రజ్యోతిలో పాత్రికేయురాలు. వారికి ప్రభాత అనే కుమారుడు కలిగాడు. మానవతా విలువల కోసం పోరు సల్పుతు, ఆదివాసీ ఉద్యమం నుంచి విప్లవోద్యమం వరకు, పౌరహక్కుల ఉద్యమం నుంచి మానవ హక్కులు ఉద్యమం వరకు, కూలీ పోరాటం నుంచి భూపోరాటం వరకు అన్నిరకాల ఉద్యమాలతో పెనవేసుకు పోయిన నాయకు డాయన. ఎక్కడ అన్యాయం, వివక్ష, అణిచివేత, అసమానతలు కనిపించినా నిష్కర్షగా, నిక్కచ్చిగా, నిర్భయంగా పోరాడాడు. ఈ క్రమంలో వచ్చిన బెదిరింపుల్ని ఏనాడూ లెక్కచేయలేదు. ఆయనపై ఎన్నోసార్లు భౌతిక దాడులు జరిగినా రెట్టించిన ఉత్సాహంతో పనిచేశాడు. బూటకపు ఎన్‌కౌంటర్లను వెలుగు లోకి తేవడంతో పోలీసులు ఆయనపై నక్సలైట్‌గా ముద్ర వేశారు. కొత్తగూడెంలో ఓసారి ఆయనపై దాడికి పాల్పడిన పోలీసులు చనిపోయాడని భావించి, మురికి కాల్వలో పడేసి వెళ్లగా పీడీఎస్‌యూ కార్యకర్తలు ఆయన్ను కాపాడారు. ఆయన మానవ హక్కుల ఉద్యమంతో పూర్తిగా సంబంధం కలిగి ఉన్న తరువాత చాలా కాలం తరువాత న్యాయవాదిగా మారడానికి ఎంచు కున్నాడు. బాలగోపాల్ 1983 మరియు 1997 మధ్య ఆంధ్రప్రదేశ్ సివిల్ లిబర్టీస్ కమిటీ (ఎపిసిఎల్సి) ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. ఎపిసిఎల్‌సి లో అభిప్రాయ భేదాల తరువాత, అతను ఎపిసిఎల్‌సిని వదిలి మానవ హక్కుల ఫోరంను ఏర్పాటు చేశాడు. 26 సంవత్సరాల కాలంలో, అతను ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర ప్రాంతాలలో ప్రభుత్వ దళాలు వేలాది మంది చట్టవిరుద్ధ హత్యల కేసులను నమోదు చేశాడు. 1980 ల చివరలో మావోయిస్టులు చేసిన కిడ్నాప్ వరుస సందర్భంగా, అప్రమత్తమైన సంస్థ ప్రజా బంధు ( ?ఫ్రెండ్స్ ఆఫ్ ది పీపుల్ ) ఆయనను అపహరించి, ఇద్దరు పోలీసు అధికారులను నక్సలైట్ కస్టడీ నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పోలీసుల తో సంబంధాలున్నాయని అనుమానించిన ఈ సంస్థ, అపహరణకు గురైన పోలీసులను తిరిగి ఇచ్చిన తర్వాతే ఆయనను విడుదల చేసింది. బాలగోపాల్ 90 దశక ప్రారంభం వరకు ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో ప్రచురించిన అనేక వ్యాసాలలో మాండలిక మార్క్సిస్ట్ పద్ధతిని అనుసరించాడు. సోవియట్ యూనియన్ పతనంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలగోపాల్ సమాధానాల కోసం మార్క్సిజంలో మానవతావాద సంప్రదాయాలను అన్వేషించడం ప్రారంభించాడు. 90 వ దశకంలో ఆయన వ్యాసాలు ఈ మార్పును ప్రతిబింబిస్తాయి. రాజ్య హింస తోపాటు ప్రైవేటు హింసను ఆయన వ్యతిరేకించాడు. నక్సల్బరీ ఉద్యమానికి ఎంతోమంది కార్యకర్తలను అందించిన ఆయన ఆ తర్వాత క్రమంలో విప్లవపార్టీల వైఖరిని తప్పుబట్టారు. ప్రజలకు చేరువకావడంలో ఎం.ఎల్ పార్టీలు విఫలమయ్యాయని విమర్శిం చారు. ఆయన రాసిన 'నక్సల్బరీ ఉద్యమం, గమ్యం, గమనం', 'చీకటి కోణం' పుస్తకాలు సంచలనం సృష్టించాయి. మావోయిస్టుల హింస చర్యలపై ఆయన బహిరంగంగా విమర్శిం చడం నక్సలైట్ల నుండి తీవ్ర విమర్శలను ఆకర్షించింది. పశ్చిమ బెంగాల్‌లోని లాల్ ఘడ్ లో జరిగిన హింసపై ఆయన చేసిన వ్యాఖ్యల తరువాత, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల కోటేశ్వర్ రావు... బాలగోపాల్‌ను లాల్ గఢ్ నిరోధక ప్రాంతాన్ని సందర్శించి నిజమైన చిత్రాన్ని తెలుసుకోవాలని సవాలు చేశాడు. ఆయన 2008 లో భారతదేశ ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి సవాళ్ళపై నిపుణుల సమూహంలో సభ్యుడిగా పనిచేశాడు. మానవ హక్కులు అవిభక్త మైనవని ఆయన నమ్మాడు. అతను తన సరళమైన జీవనానికి మరియు ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో క్రమం తప్పకుండా కనిపించే విశ్లేషణాత్మక వ్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. ఇపిడబ్ల్యులోని అతని కథనాలలో ఇందిరా గాంధీ పాలన, రిజర్వేషన్ల సమస్య, వివిధ ప్రదేశాలలో ఎప్పటికప్పుడు మానవ హక్కుల ఉల్లంఘన, గుజరాత్ అల్లర్లు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, భూసేకరణ, ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ, వైయస్ఆర్ ప్రభుత్వం మరియు సిపిఐ-మావోయిస్టుల మధ్య చర్చలు తదితరాలతో ఆయన పాత్ర విడదీయరానిది.



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూన్09వ్రుదయం ప్రతినిధి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈవిఎం, వివిప్యాడ్ వేర్ హౌస్ గోడౌను ను సోమవారం జిల్లా కలెక్టరు/జిల్లా ఎన్నికల అధికారి గౌతంతో కలిసి చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సిఈఓ, జిల్లా ఎన్నికల అధికారి, పార్టీల ప్రతినిధుల సమక్షంలో వేర్ హౌజ్ సీల్ తెరిచి గోడౌన్ లోని ఈవిఎం, వివిప్యాడ్ లు భద్రపరిచిన పెట్టెలను పరిశీలించారు. ఈవిఎం, వివిప్యాడ్ లను భద్రపరిచిన పెట్టెలను తెరిచి పరిశీలించారు. ఈవిఎం, వివిప్యాడ్ లకు సంబంధించి భద్రత వివరాలను జిల్లా ఎన్నికల అధికారి సిఈఓకు వివరించారు. తనిఖీ అనంతరం వారి సమక్షంలోనే గోడౌన్ తాళం వేసి సీల్ చేయడం జరిగింది. ముందుగా జిల్లా ఎన్నికల అధికారి పూలమొక్కతో సిఈఓకు స్వాగతం పలికారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, శామీర్ పేట్ ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే పరిశీలించి పరిష్కరించాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.





మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూన్09వ్రుదయం ప్రతినిధి): సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టరు (70) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అదనపు కలెక్టరు స్పష్టం చేసారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు.

ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు కోట అభివృద్ధికీ కృషి చేస్తాం

**మాజీ ఎమ్మెల్సీ కొండా**

వరంగల్ ఈస్ట్ జూన్ 9 ( వుదయం ప్రతినిధి)వరంగల్ , తూర్పు కోట లోని ముదిరాజ్ భవన్ (సంగరబోయిన ఇంద్రసేన స్మారక భవన్)నిర్మాణం పూర్తికోసం 20లక్షల స్పెషల్ నిధులు (%వాణఖీ%) మరియు యాదవ వాడలో 30 లక్షల జనరల్ ఫండ్ నిధులతో సీసీ రోడ్, సీసీ డ్రైన్స్ నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిదర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ లతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కీ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అధ్యక్షత వహించాగ ముఖ్య అతిధులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీదర్ రావు, మేయర్ గుండు సుధారాణి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తూర్పు కోట ప్రాంతం గ్రామీణ వాతావరణంలో అభివృద్ధి కీ దూరం ఉందని ఈ మధ్య కాలంలో అభివృద్ధి చెస్తున్నామని రాబోయే కాలంలో తూర్పు కోట అభివృద్ధి కీ ప్రత్యేక కృషి చేస్తామని అన్నారు. ముదిరాజ్ భవన్ కు 20లక్షలు పూర్తికాగానే మరో 20లక్షలు మంజూరు చేయించి పైన ఇంకో అంతస్తూ నిర్మిస్తామని అన్నారు, అలాగే పెరుక, యాదవ, దళిత ఇతర కమ్యూనిటీలకు కూడా కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి కృషి చెస్తామని అలాగే స్థానిక సమస్యలు డ్రైనేజీ, రోడ్డు నిర్మాణాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరికి అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, కార్పొరేటర్ వస్కులు బాబు, బస్వరాజ్ కుమార్,%జుఖఎం% చైర్మన్ కేడెల జనార్దన్,మాజీ కార్పొరేటర్స్ కేడెల పద్మ, కత్తెరశాల వేణు గోపాల్, యెలగం లీలావతి సత్యనారాయణ, మెడిది రజిత మధు, స్థానిక డివిజన్ అధ్యక్షులు దూడయ్య, ముఖ్య నాయకులు సంగరాబోయిన చందర్, బెడదా వీరన్న, కర్ణాకర్, రాంబాబు, కేశవరాజు, మేకల కుమార్, శిరబోయిన ఎల్లయ్య, బంగారి శ్రీనివాస్,రాజు,లత, రాణి,కుమార్, రాజేష్, నరేష్,గిరి,కృష్ణ,ప్రవీణ్,కిషోర్, రాజమల్లు,అభిషేక్, బోలెషా, సమీర్,సారంగపాణి నగర నాయకులు శంకర్ రెడ్డి,ధనలక్ష్మి, తోట వేణు, లావణ్య,శ్రీధర్, శివ, రాజేష్ లతో పాటు తదితరులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సూర్య హాస్పిటల్ పునః ప్రారంభం..

**లపరోస్కోపి సర్జరీ సూర్య హాస్పిటల్ లో అందుబాటులోకి తెస్తాం.**
**డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాసరావు.**







పరకాల జూన్ 9 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలో సూర్య హాస్పిటల్ అధునాతన రీతిలో రూపుదిద్దుకుని పరకాల ప్రాంత ప్రజలకు మళ్ళీ అందుబాటులోకి వచ్చిన సందర్భంగా సూర్య హాస్పిటల్ అధినేత డాక్టర్.కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ చేతుల మీదుగా ప్రారంభించి,జ్యోతి ప్రజ్వలన చేశారు.ఐవిఎఫ్ ఇన్ ఫర్టిలిటీ, లఫరోస్కోపి సర్జన్ కొత్తగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ సూర్య హాస్పిటల్ పునః ప్రారంభం సందర్భంగా ఇప్పటినుండి నిరంతరం పూర్తి వైద్య సేవలు అందిస్తామని,ఈ హాస్పిటల్ లో ప్రతి ఆదివారం స్పెషలిస్ట్ డాక్టర్లు వచ్చి చూస్తారని త్వరలో లపరోస్కోపీ సర్జరీలని కూడా పరకాల సూర్య హాస్పిటల్ యందు అందుబాటులోకి తెస్తామని ఈ సదవకాశాన్ని పరకాల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సదా మీ సేవలో ఎల్లప్పుడూ ముందు ఉంటామని కోరుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్లు,బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని డా.కొత్తగట్టు శ్రీనివాస్ ను పుష్పగుచ్చం అందజేసి శాలువలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

# మావోయిస్టులతో చర్చలు జరపాలి

బోథ్, జూన్09వ్రుదయం ప్రతినిధి): బోథ్ మండలం పొచ్చర గ్రామానికి చెందిన మావోయిస్టు మైలారపు ఆడేళ్లు పార్థివ దేహాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆపరేషన్ ఖగార్ పేరుతో అమాయక బహుజనులను పొట్టన పెట్టుకోవడం సరికాదని వెంటనే మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

## భవిష్యత్తుకు పునాది ప్రభుత్వ పాఠశాలలు

ఆదిలాబాద్, జూన్09వ్రుదయం ప్రతినిధి): విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉజ్వల భవిష్యత్తు కల్పించాలని జన్నారం మండలంలోని బాదంపల్లి గ్రామ జడ్పీ పాఠశాల హెచ్ఎం జాడీ ప్రభాకర్ అన్నారు. అధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఆ గ్రామంలో ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి సదస్సులు

నిర్మల్, జూన్09వ్రుదయం ప్రతినిధి): భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం 2025 ను ప్రభుత్వం అమలు చేస్తుందని నిర్మల అర్బన్ ఉపా తహసిల్దార్ సామ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నిర్మల్ అంబెడ్కర్ భవనంలో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికీ 75 భూ సంబంధిత దరఖాస్తులు రాగా సోమవారం ఐదు దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో ఆర్ ఐ మహమ్మద్ మోయినుద్దీన్ సిబ్బంది ఉన్నారు.

# చెత్తను బయట పడేయొద్దు

ముథోల్,జూన్09వ్రుదయం ప్రతినిధి): లక్షెట్టిపేట పట్టణంలోని వివిధ వార్డుల ప్రజలు చెత్తను బయట పడవేయవద్దని మున్సిపల్ మేనేజర్ రాజశేఖర్ సూచించారు. 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం అధికారులు, సిబ్బంది పలు వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిఎంసి శంకరయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కట్ల రాకేష్, వార్డ్ ఆఫీసర్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ

హుజూరాబాద్, జూన్09వ్రుదయం ప్రతినిధి): హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసేందుకు హైకోర్టు నిరాకరించింది. కమలాపురం పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన కోర్టు 188 సెక్షన్‌ను కొట్టేసింది. మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని తేల్చి చెప్పింది. కాగా 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తనను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్‌రెడ్డి అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ..

**టెంకాయ కొట్టి పనులను ప్రారంభించిన జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల జూన్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు జోగిన్ పెల్లి గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల తో కలిసి ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగింది అందుకు సంబంధించిన ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని ఇందులో భాగంగా సోమవారం లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని నిర్మాణాలు చేపట్టాలని కోరారు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం అన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడమే కాకుండా అర్హులైన లబ్ధిదారులు అందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులందరికీ సన్న బియాన్ని పంపిణీ చేపట్టిందన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సతియోగం చేసుకోవాలి కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వన్నాల అంజిరెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి నాయకులు నేమూరి భూమయ్య ఇంద్రాల హరీష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా జూన్09వ్రుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండలం ఒతుకులపల్లి గ్రామానికి చెందిన మద్దూరి అఖిల తమకు సొంత ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం సుభాష్ నగర్, ఇంక్లైన్ బస్తి లకు చెందిన కాలనీవాసులు ప్రభుత్వం తమకు కేటాయించిన భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామ ప్రజలు తమ భూములు కె కె ఓపెన్ కాస్ట్ లో పోయాయని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన నాగుల కార్తీక్ మా తాతగారి పేరిట గల భూమిని వారసుడైన మా నాన్న పేరిట కాకుండా ఇతరులు అక్రమంగా తమ పేరిట మార్చుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన నిమ్మల బాపు తాను దివ్యాంగుడిని అని, తనకు దివ్యాంగ పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం నమునూరు గ్రామానికి చెందిన సల్లూరి దుర్గయ్య తాను కొనుగోలు చేసిన భూమిని తన పేరిట మార్పిడి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపుల పూర్ గ్రామానికి చెందిన నర్నేని అస్మిత తన తండ్రి పేరిట నస్పూర్ మండలం సీతారాంపల్లి శివారులో ఉన్న భూమి ఆయన మరణించినందున తనకు వారసత్వంగా వచ్చిందని, ఇట్టి భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని దౌర్జన్యం చేస్తున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీతరామ ప్రాజెక్టు నీరు మండల రైతులకు ఇవ్వాలి.




చంద్రుగొండ,జూన్09వ్రుదయం ప్రతినిధి):సీతరామ ప్రాజెక్టు సాగునీరు మండల రైతంగానికి ఇవ్వాలని, ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేయాలని బిఆర్ఎస్ మండల కమిటి డిమాండ్ చేసింది. సోమవారం ఆరుగ్యారంటీలను అమలు చేయాలని, సీతరామ ప్రాజెక్టు నీరు మండల రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ మండల కమిటి ఆద్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. జిల్లాలో ముగ్గురు రైతులు ఉన్నా రైతంగానికి, జిల్లా ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు.

ప్రజా సమస్యలను కాంగ్రెన్ ప్రభుత్వం గాలికొదిలిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కేవలం కాంగ్రెస్ వారికే ఇస్తున్నారన్నారు. పేదలకు దక్కాల్సిన ఇండ్లు ఉన్నవారికి కాంగ్రెస్ నాయకులు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేయటంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిని అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వరావు, నల్లమోతు వెంకటనారాయణ, నరుకుళ్ల సత్యనారాయణ, భూపతి రమేష్, మేడామోహన్రావు, సూర వెంకటేశ్వరరావు, గాదె లింగయ్య, ఉన్నం నాగరాజు, మద్దిరాల చిన్నపిచ్చయ్య, బాషా, సయ్యద్ యాకూబ్, బడికల శ్రావణ్, చీదెళ్ల పవన్ కుమార్, సత్తి నాగేశ్వరరావు, మద్దిరాల చిన్నపిచ్చయ్య, కల్లెం వెంకటేశ్వర్లు, కళోత్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



జన్నారం, జూన్ 9(వుదయం విలేకరి) కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ సైనికుల్లా పనిచేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.సోమవారం రోజున జన్నారం పట్టణంలోని స్థానిక జ్యోతి గార్డెన్ లో నిర్వహించిన సంస్థగత నిర్మాణ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి టిపిసిసి పరిశీలకులు రాఘవరెడ్డి, రాంభూపాల్ రెడ్డి లు విచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఖానాపూర్ నియోజకవర్గ చరిత్రలో ఎమ్మెల్యేగా గెలుపు పొంది 30 సంవత్సరాల చరిత్రను తిరగరాసానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ పసివుల్లా, సీనియర్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, సుభాష్ రెడ్డి, ఎస్ డి ఇసాక్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీలు రైతు సంక్షేమం కోసం పనిచేయాలి

ఆందోల్,జూన్09వ్రుదయం ప్రతినిధి): ఆత్మ కమిటీలు రైతు సంక్షేమం కోసం పనిచేయాలని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దుబ్బాక ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్య అతిథులుగా ఆయన హాజరయ్యారు.

అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మ కమిటీ బహిరంగ సభలో గాంధారి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో నడిపిస్తానని అన్నారు.

## నూతన మార్కెట్ కు ఎమ్మెల్యే శంకుస్థాపన

మహబూబ్‌నగర్,జూన్09వ్రుదయం ప్రతినిధి): మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో కూరగాయల మార్కెట్లో నూతన కూరగాయల అండ్ మాంస మార్కెట్ కు సోమవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మోర్డ్రన్ మార్కెట్ భవన నిర్మాణంలో లోపాలు, నాణ్యత రాకుండగా చూడాలి. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కోర్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, కౌన్సిలర్ మున్సిపల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి శ్రీహరి

మక్తల్, జూన్09వ్రుదయం ప్రతినిధి):నారాయణపేట జిల్లా మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి నిన్న మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సోమవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మంత్రి వాకిటి శ్రీహరి కుటుంబ సమేతంగా వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# రాజన్న గుడిలో తాజా పరిస్థితి ఇదే

వేములవాడ, జూన్09వ్రుదయం ప్రతినిధి): కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి గుడికి సోమవారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కనివిందు చేస్తున్నాయి. ముందుగా ధర్మగుండంలో స్నానాలు చేసిన తర్వాత స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులతో తలనీలాలు సమర్పించుకొని సేవలో తరించారు. భక్తులకు శీఘ్రంగా దర్శనమయ్యేలా ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ఏర్పడిన సంఘం ఎస్టియు

గజ్వేల్,జూన్09వ్రుదయం ప్రతినిధి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకై ఏర్పడిన మొట్టమొదటి సంఘం రాష్ట్రోపాధ్యాయ సంఘం అని జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్ అన్నారు. జూన్ 09 ఎస్టియు 79వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పిఎస్ డబ్ల్యు ఏ భవన్ లో పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐతా అంజయ్య, మధుసూదన్, ఉండ్రాళ్ల రాజేశం, రాచకొండ భూపాల్, కలకుంట్ల రాములు, భూమయ్య, ఆకుల హరిదాస్, బాలకిషన్, సిల్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్ లో మీడియాతో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్

సిద్దిపేట, జూన్09వ్రుదయం ప్రతినిధి):తెలంగాణ భవన్ లో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను అమలు చేస్తామని డిక్లరేషన్ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పుడు తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందన్నారు. న్యాయవ్యవస్థ మీద, చట్టాల మీద, రాజ్యాంగం మీద మాకు అపారమైన నమ్మకం బీఆర్ఎస్ పార్టీకి ఉందన్నారు. విద్వేషంతో ఆలోచన చేయకూడదు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టియుడబ్ల్యూజె కృషి

## మధిరలో ముమ్మరంగా టియుడబ్ల్యూజె (ఐజెయు) సభ్యత్వం నమోదు



మధిర జూన్ 9 వుదయం ప్రతినిధి: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ కోరారు. నియోజకవర్గ కేంద్రంలో సోమవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం కొంతమంది జర్నలిస్టులకు సభ్యత్వాన్ని అందజేశారు. ముందుగా ఇటీవల బైపాస్ సర్జరీ చేసుకున్న టీయూడబ్ల్యూజే ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పాగి బాలస్వామి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడుగు తెలుసుకున్నారు. అనంతరం ఇప్పటివరకు మధిరలో చేపట్టిన సభ్యత నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా రామ నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై అనేక సంవత్సరాలుగా టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి పలు సమస్యలను పరిష్కారం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మండల ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు సాధించిన ఘనత టియుడబ్ల్యూజె కే దక్కుతుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అదేవిధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని తాము కోరగా, ప్రభుత్వం నుండి సానుకూల స్పందన లభించిందన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు. అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజే (ఐజేయు) పోరాటాలు చేసి విజయం సాధించిందన్నారు. కరోనా బారిన పడిన జర్నలిస్టులకు తమ యూనియన్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం సభ్యత్వం ద్వారా వచ్చిన రూ. 8,200 నగదును పాగి బాలస్వామి జిల్లా బాధ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి నాగెళ్ళ శివానంద్, ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి నారాయణపేట బీజేవైఎం



నారాయణపేట టౌన్ జూన్ 9 (వుదయం ప్రతినిధి) వేసవి సెలవులు ముగించుకుని తిరిగి ప్రారంభం అవుతున్న వేళ పాఠశాల, కళాశాల విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని బీజేవైఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో డీఈవో, డి ఐ ఈ ఓ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కి సోమవారం వినతిపత్రంఅందచేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు జాజాపూర్ మణిశంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు శుభ్రమైన తాగునీటి వ్యవస్థ, పరిసరాలు శుభ్రంగా తరగతి గదుల్లో పరిసర ప్రాంతాల్లో శానిటైజేషన్ చేయాలని, ఎక్కడైనా పాఠశాలల్లో మరమ్మత్తులు చేయించాల్సి ఉంటే వాటిని తక్షణమే పూర్తి చేసి వర్షాకాలంలో నీరు కారే పరిస్థితి రాకుండా చూసుకోవాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు దీనికి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. విద్యాసంస్థలు ప్రారంభమైన తర్వాత బీజేవైఎం ఆధ్వర్యంలో పాఠశాలలు కళాశాలలను సందర్శించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు ఉన్నట్లు దృష్టికి వస్తే దానికి తగ్గట్టు బీజేవైఎం కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మోహన్, మనీ మోడీ, చేతన్, చంద్రశేఖర్, ప్రకాష్, అంజి, చామకూర నవీన్, అర్జున్ మిస్కిన్, అచ్యుత్, బాలకృష్ణ, త్రిశాంక్, రవి మిస్కిన్ లతోపాటు బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించండి



నారాయణపేట టౌన్ జూన్ 9 (వుదయం ప్రతినిధి) బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని బాలరక్షణ డిసిపిఓ జిల్లా ఇన్చార్జి అధికారి కరిష్మా అన్నారు. బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం జూన్ 12 సందర్భంగా వారం రోజుల స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఈ ర్యాలీ నారాయణపేట లోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రారంభించి పాత బస్ స్టాండ్ వరకు బాలకార్మికులకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిర్వహించారు. 14 సంవత్సరాల బాలలను ఖచ్చితంగా విద్యను పొందేలా చూడాలి అని కౌమార దశలో ఉన్న బాల బాలికలు ప్రమాద కర ప్రదేశాలలో పని చేయ కూడదు అని ,ఒక వేళ అలా ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలి అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నర్సింహులు మాట్లాడుతూ బాల కార్మికులు ఎక్కడైనా కనిపిస్తే 1098 కి సమాచారం ఇవ్వాలి అని, 24/7 మేము పిల్లల కోసం పని చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో పని చేసే డి డబ్ల్యు ఓ సిబ్బంది ,హబ్, సఖి, నిషా ముక్త భారత్, బాల సదనం, లోకల్ అంగన్వాడి టీచర్లు, జిల్లా బాలల రక్షణ విభాగం చైల్డ్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా వినియోగంతో భూమికి నష్టం

## వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్



రాయపర్తి జూన్ 9( వుదయం ప్రతినిధి): పంట సాగులో యూరియా అధికంగా వినియోగిస్తే భూమికి నష్టం వాటిల్లుతుందని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ అన్నారు. మండలంలోని కాట్రపల్లి బూరహన పల్లి మైలారం, మొరిపిరాల, తిర్మాలయపల్లి గన్నారం గ్రామాలలో సోమవారం నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. యూరియా రసాయాలను అవసరం మేరకే వినియోగించాలని చెప్పారు. త ద్వారా భూసారాన్ని పరీక్షించుకోవాలని సూచించారు. పంట మార్పిడితో కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కృషీ విజ్ఞాన కేంద్రం డాక్టర్ రాజు. డాక్టర్ హరికృష్ణ,గోపిక , భార్గవి, అర్చన, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, ఏ ఈ ఓ లు క్రాంతి కుమార్ మనస్విని తదితరులు పాల్గొన్నారు.

# మైలారంలో జయశంకర్ బడిబాట



శాయంపేట:9 (వుదయం ప్రతినిధి) మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మైలారంలో. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట నాలుగవ రోజు కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు. గ్రామస్తులు పాల్గొని ఇంటింటికి బడిబాట కార్యక్రమం నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఒత్తిడి లేని ఆరోగ్యకరమైన , ఆనందకరమైన విద్యను పొందుటకు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించేలా ప్రోత్సహిస్తూ బడి ఈడు పిల్లలందరినీ నర్సరీ నుంచి ఏడవ తరగతి వరకు చదివే పిల్లలను బడిలో నమోదు చేసే కార్యక్రమం నిర్వహించనైనది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ ఉపాధ్యాయులు సుభాషిని, అరుణ్ కుమార్, సంధ్యారాణి గ్రామస్తులు అంగన్వాడీ టీచర్లు మరియు యువజనలు పాల్గొన్నారు

# కందుకూర్ లో రెవిన్యూ సదస్సు



సత్తుపల్లి/ వేంసూర్ జూన్ 9 (వుదయం ప్రతినిధి) వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామపంచాయతీలో తాసిల్దార్ మాణిక్య రావు ఆధ్వర్యంలో గ్రామసభలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం సోమవారం నిర్వహించారు . ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం పరిష్కారంలో భాగంగా రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీను రెవిన్యూ సిబ్బంది మహేష్ రైతులు ప్రజలు పాల్గొన్నారు .

# మహాదేవపురం స్కూల్ ను సందర్శించిన రాష్ట్ర ఎడ్యుకేషనల్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



మధిర జూన్ 9 (వుదయం ప్రతినిధి) మధిర మండల పరిధిలోని మహాదేవపురంస్కూల్ నందు రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ అయినటువంటి మన ఆకునూరి మురళి సోమవారం సందర్శించారు. మహాదేవపురం స్కూల్ సెమీ రెసిడెన్షియల్ స్కూల్ గా మారబోతున్న సందర్భంలో ప్రజల ప్రజాభిప్రాయాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో మాటూరు పాఠశాల ఉపాధ్యాయులు



మధిర జూన్ 9 (వుదయం ప్రతినిధి) బడిబాట కార్యక్రమంలో భాగంగా నాట్ సోమవారం నాడు మాటూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీహరి ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మాటూరు గ్రామంలో ఇంటింటికి వెళ్ళి విద్యార్థుల నమోదు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందే సౌకర్యాలు వివరించారు. అదే విధంగా ప్రయివేట్ పాఠశాలలకు వెళ్ళే విద్యార్థుల తల్లిదండ్రులను కూడా కలిసి తమ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించమని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయి కృష్ణమాచార్యులు,ఇస్సాక్, శ్రీనివాస్ రావు, కృష్ణాంజనేయులు, శిరీష వాణి, నాగేశ్వరరావు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీల అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోండి.

## బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ డిమాండ్.



జూన్ 9 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి) బహుజన సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్ కి జిల్లాలో గ్యాస్ ఏజెన్సీలు సిలిండర్ డెలివరీ సమయంలో ఆన్లైన్లో బుక్ చేసిన రవాణ చార్జీల పేరుతో వినియోగదారుల నుండి అదనంగా 100 రూ" వరకు వసూలు చేస్తున్నారని రిసిప్ట్ బిల్లు అడుగుతే ఇవ్వకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని వినియోదారులకు అందుబాటులో ఉంచకుండా కమర్షియల్ సిలిండర్లకు బదులు ఇండ్లలో వాడే సిలిండర్లను హొటల్స్ బేకరీ షాపులలో నిల్వ ఉంచుతూ ప్రజలకు సకాలంలో అందించకుండా ఇబ్బందులు గురిచేస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని దళారులను గుర్తించి వారి లైసెన్సులు రద్దు చేసి ప్రజలను వారి బారి నుండి కాపాడాలని వారితో కుమ్మక్కైన అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ వేల్పుగొండ మహేందర్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మురారి సదానందం తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల జూన్ 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో సోమవారం నిర్వహించిన భూభారతి కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ని పెద్దమ్మతల్లి దేవాలయానికి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి నాయకులు నేమూరి భూమయ్య కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను వేంటనే అమలు చెయ్యాలి అని నిరసన తెలిపిన బి, ఆర్, యస్,



జూన్ 9 దమ్మపేట, (ఉదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయాలనీ,6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ నిరసన తెలిపి,తహసీల్దార్ కి మెమోరాండం అందజేసిన బి ఆర్ యస్ పార్టీ నాయకులు సోమవారం దమ్మపేట తహసీల్దార్ కార్యాలయం ముందు బి ఆర్ యస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్టు సాగునీరు కొరకు మరియు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇస్తామని చెప్పిన ఆరు గ్యారెంటీల అమలు చేయాలనీ జిల్లా అధ్యక్షులు రే గా కాంతారావు ఇచ్చిన పిలుపు మేరకు,నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టి, తహశీల్దారుకు వినతి పత్రాన్ని అందజేసారు,ఈ సందర్భంగా బి ఆర్ యస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18నెలలు గడిచినప్పటికీ ఇంతవరకు ఆరు గ్యారెంటీల అమలు నోచుకోకపోగా, సామాన్య ప్రజలను అష్ట కష్టాలను తెచ్చిపెడుతున్నది. గత సంవత్సరం సీతారామ ప్రాజెక్టు ముఖ్యమంత్రి హంగు ఆర్భాటాలతో వచ్చి ప్రారంభించినారు. కానీ ఇప్పటివరకు సీతారామ ప్రాజెక్టు నుండి జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందలేదు. ఇది చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి నిదర్శనం. కావున జిల్లాకు సీతారామ ప్రాజెక్టు సాగునీరు అలాగే 6 గ్యారంటీలు అమలు అయ్యేంతవరకు జిల్లాలో మంత్రుల పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇది చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి మొదటి హెచ్చరిక. ఇలాగే ఈ ప్రభుత్వం మొండి వైఖరిని కొనసాగిస్తే జిల్లా రైతుల పక్షాన సామాన్య ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు సోయం విరభద్రం, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసు బాబు,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు,నాయకులు దారా యుగుందర్,రావుల శ్రీనివాసరావు, తుమ్మల లక్ష్మన్ రావు,అబ్దుల్ జిన్న, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు సత్య,పాస్యం ప్రసాద్,వల్లెపు నాగేశ్వరావు, పాకనాటి శ్రీనివాసరావు, సత్యనారాయణ,మహేష్, పండు, సాయి, శేషాద్రి, పండేటి శ్రీను,మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీనివాసరావు, ధర్మ,మాజీ వార్డ్ సభ్యులు నాగరాజు పాల్గొన్నారు.

# యూరియా మోతాదుకు మించి వాడకూడదు

## అశ్వరావుపేట వ్యవసాయ శాస్త్రవేత్తలు



జూన్ 9 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట శాస్త్రవేత్తలు డాక్టర్ కే,నాగాంజలి మరియు డాక్టర్, పి, ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో సోమవారం దమ్మపేట మండల పరిధిలోని పట్వారి గూడెం లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ కే నాగాంజలి మాట్లాడుతూ యూరియా మోతాదుకి మించి వాడకూడదని సాగు ఖర్చు తగ్గించుకోవాలని అందుకోసం రైతులందరూ మట్టి పరీక్ష చేయించుకోవాలని, మట్టి నమూనా ఎలా తీసుకోవాలో రైతులకు తెలియజేశారు . అలాగే పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత , చెట్లను పెంచడం, పర్యావరణం కాపాడటం, నీటిని ఆదా చేసే పద్ధతులు గురించి రైతులకు వివరించారు. డాక్టర్ పి ఝాన్సీ రాణి మాట్లాడుతూ నేల సారాన్ని పెంచడంలో అపరాల ప్రాముఖ్యత వివరించారు. పామాయిల్ తోటలో వేసుకోదగ్గ సుగంధ ద్రవ్యాల పంటల గురించి తెలిపారు. మునగ సాగు, ఫామ్ పాండ్ యొక్క ప్రాధాన్యత గురించి రైతులకు తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి, డి, కేశవరావు, వివిధ రకాల సబ్సిడీ గురించి పచ్చిరొట్ట ఎరువుల విత్తనం సరఫరా గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు అశోక్, అలేఖ్య, శేఖర్, శివ మరియు అనిల్ పాల్గొన్నారు.

# తూర్పు కోట అభివృద్ధికీ కృషి చేస్తాం:

## మాజీ ఎమ్మెల్సీ కొండా

వరంగల్ ఈస్ట్ జూన్ 9 ( వుదయం ప్రతినిధి)వరంగల్ , తూర్పు కోట లోని ముదిరాజ్ భవన్ (సంగరబోయిన ఇంద్రసేన స్మారక భవన్)నిర్మాణం పూర్తికోసం 20లక్షల స్పెషల్ నిధులు (%ాణఖీ%) మరియు యాదవ వాడలో 30 లక్షల జనరల్ ఫండ్ నిధులతో సీసీ రోడ్, సీసీ డ్రైన్స్ నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిదర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ లతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కీ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అధ్యక్షత వహించాగ ముఖ్య అతిధులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీదర్ రావు, మేయర్ గుండు సుధారాణి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తూర్పు కోట ప్రాంతం గ్రామీణ వాతావరణంలో అభివృద్ధి కీ దూరం ఉందని ఈ మధ్య కాలంలో అభివృద్ధి చెస్తున్నామని రాబోయే కాలంలో తూర్పు కోట అభివృద్ధి కీ ప్రత్యేక కృషి చేస్తామని అన్నారు. ముదిరాజ్ భవన్ కు 20లక్షలు పూర్తికాగానే మరో 20లక్షలు మంజూరు చేయించి పైన ఇంకో అంతస్తూ నిర్మిస్తామని అన్నారు, అలాగే పెరుక, యాదవ, దళిత ఇతర కమ్యూనిటీలకు కూడా కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి కృషి చెస్తామని అలాగే స్థానిక సమస్యలు డ్రైనేజీ, రోడ్డు నిర్మాణాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరికి అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, కార్పొరేటర్ వస్కులు బాబు, బస్వరాజ్ కుమార్,%జుఖుఎం% చైర్మన్ కేడెల జనార్దన్,మాజీ కార్పొరేటర్స్ కేడెల పద్మ, కత్తేరశాల వేణు గోపాల్, యెలగం లీలావతి సత్యనారాయణ, మెడిది రజిత మధు, స్థానిక డివిజన్ అధ్యక్షులు దూడయ్య, ముఖ్య నాయకులు సంగరాబోయిన చందర్, బెడదా వీరన్న, కర్ణాకర్, రాంబాబు, కేశవరాజు, మేకల కుమార్, శిరబోయిన ఎల్లయ్య, బంగారి శ్రీనివాస్,రాజు,లత, రాణి,కుమార్, రాజేష్, నరేష్,గిరి,కృష్ణ,ప్రవీణ్,కిషోర్, రాజమల్లు,అభిషేక్, బోలేషా, సమీర్,సారంగపాణి నగర నాయకులు శంకర్ రెడ్డి,ధనలక్ష్మి, తోట వేణు, లావణ్య,శ్రీధర్, శివ, రాజేష్ లతో పాటు తదితరులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఉర్దూ భాషా చిత్రాలకూ గద్దర్ సినిమా అవార్డులు ఇవ్వండి - ఉర్దూ కళాకారుల వినతి



తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తెలుగు సినిమాల్లో ప్రముఖుల కృషిని గౌరవించేందుకు గద్దర్ సినిమా అవార్డుల ప్రకటన చిత్రపరిశ్రమతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కళాభిమానులందరిలో హర్షాతిరేకాలను కలిగించింది. అయితే, ఈ అవార్డులను ఉర్దూ భాషా చిత్రాలకు కూడ విస్తరించాలని ఉర్దూ సినిమా పరిశ్రమకు చెందిన సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక హృదయపూర్వక విజ్ఞప్తి చేస్తున్నారు. 2014 నుండి 2023 వరకు ప్రతి సంవత్సరము మూడు ఉత్తమ తెలుగు చిత్రాలను గౌరవించినట్లుగానే, ఉర్దూ సినిమాని కూడా గౌరవిం ఛలని కోరుతున్నారు. కనీసం ఒక్క ఉర్దూ సినిమాకైనా సంవత్సరానికి ఒక అవార్డు ఇచ్చి గౌరవించాలని వినమ్రంగా అభ్యర్థిస్తున్నారు. ఈ చర్య ఉర్దూ సినిమాల్లోని కళాత్మకతకు గుర్తింపు ఇవ్వడమే కాకుండా, ఈ భాషలో పనిచేసే చిత్రనిర్మాతలకు బలమైన ప్రోత్సాహంగా నిలుస్తుంది. గత కొన్ని దశాబ్దాలుగా ఉర్దూ సినిమా పరిశ్రమ అనేక ప్రశంసనీయమైన సినిమాలను అందించింది, ఇవి మన సమాజంలోని భాషా, సాంస్కృతిక, కళాత్మక సాంప్రదాయలను ప్రతి బింబ చేసింది. ప్రసిద్ధ కళాకారులు అహ్సాన్ ఖాన్, అజీజ్ రిజ్వాన్ మరియు రాజు రాజేంద్ర ప్రసాద్ లు ఇటీవల ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ను కలిసి ఉర్దూ సినీ పరిశ్రమ తరపున ఒక సమష్టి వినతిని సమర్పించారు. ఈ సమావేశంలో ఉర్దూ భాషా మీడియా మరియు సాంస్కృతిక కళల ప్రోత్సాహం కోసం ప్రభుత్వం నుండి గుర్తింపు, మద్దతు మరియు అభివృద్ధి అవసరమని వారు గుర్తు చేశారు. ఉర్దూ పరిశ్రమలోని కళాకారులు, సృష్టికర్తలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ ఉద్యమం ద్వారా గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి ఈ అంశం తీసుకెళ్లేలా చేయాలనే సంకల్పాన్ని వారు వ్యక్తం చేశారు.

# రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయం..

## మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్

రాయపర్తి జూన్ 9 (వుదయం ప్రతినిధి): రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం సదస్సులు నిర్వహిస్తుందని మండల తహసీల్దార్ ఎం శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మైలారం, పేర్కవేడు గ్రామాలలో రెవెన్యూ సదస్సు ఉద్దేశించి తహసిల్దార్ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. రైతులు ఎదుర్కొంటున్న పట్టాదారు పాస్ పుస్తకాల ఇతర సమస్యల పరిష్కారం కోసం చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి కొయ్యాడ చంద్రమోహన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమానికి బీసీ మంత్రులు మద్దతివ్వాలి



జన్నారం, జూన్9(వుదయం విలేకరి) బీసీ ఉద్యమానికి బిసి మంత్రులు తమ మద్దతు తెలపాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య అన్నారు.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ లు ఇద్దరు బీసీ మంత్రులు ఉండగా నేడు వాకిటి శ్రీహరి తో కలిసి ముగ్గురు మంత్రులు అయ్యారన్నారు.ఈ ముగ్గురు బిసి మంత్రులు బీసీ ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా విస్తరించడానికి మద్దతు పలకాలని ముందు వరుసలో నిలబడి పోరాడటానికి సిద్ధం కావాలని కోరారు.వీరి నుండి ఒకరు ముఖ్యమంత్రి పదవి చేపట్టడానికి సిద్ధపడి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోదూరి చంద్రయ్య, కో కన్వీనర్ మూల భాస్కర్ గౌడ్, మంచిర్యాల డివిజన్ మోకు దెబ్బ అధ్యక్షుడు ఒల్లాల నరస గౌడ్, మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ , ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంద్ర పురుషోత్తం,ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఐలవేణి రవి,పొనకల్ పట్టణ మున్నూరు కాపు సంఘం కార్యదర్శి దాసరి శ్రీనివాస్ ,వడ్డెర సంఘం అధ్యక్షుడు కుంట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తోటి విద్యార్థినిలకు వైశాలి రెడ్డి మార్గదర్శిగా నిలిచింది

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్



జూన్ 9 అశ్వరావుపేట, (వుదయం ప్రతినిధి ): నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆదివాసి ముద్దుబిడ్డ పట్టుదలతో, ఏకాగ్రతతో మొక్కవోని దీక్షతో ప్రభుత్వ పాఠశాలలో చదివిన (పి వి టి జి) బాలిక యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజీ సికింద్రాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో బిఏ లో సీటు సంపాదించిన వైశాలి రెడ్డి తోటి విద్యార్థినిలకు స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకురాలిగా నిలవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో అశ్వరావు పేట మండలం బండారు గుంపు గ్రామానికి చెందిన వైశాలి రెడ్డి యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్ సికింద్రాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో బిఏ లో సీట్ సంపాదించిందని ఆయన అన్నారు. ఆమె బిఏ కోర్స్ చదవడానికి హాస్టల్ ఫీజు మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం చదవడానికి ఐటీడీఏ ద్వారా ప్రోత్సాహకంగా విడతలవారీగా చెల్లించడం జరిగిందని, బిఏ సెకండ్ ఇయర్ కోర్సు పూర్తయినందున మిగిలిన హాస్టల్ ఫీజు రూపాయలు 19, 280 వేల రూపాయలు చెక్కును ఆమెకు అందించడం జరిగిందని అన్నారు. చెక్కు అందించిన అనంతరం బాలికకు బాలిక తల్లిదండ్రులకు అభినందిస్తూ ఖాళీ సమయంలో క్రింది తరగతి విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా మీ యొక్క ప్రతిభను వారికి తెలియజేసి చదువు పట్ల మక్కువ కలిగేలా స్ఫూర్తి నింపాలని, తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం మోపకుండా నెలకు కొంత ఆర్థిక వెనులు బాటు చేసుకోవడానికి ప్రయత్నించాలని బాలికకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్ బాలిక తల్లి తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న 108 సిబ్బంది

## కుటుంబ సభ్యులకు 6 లక్షల నగదు అందజేత



కరీంనగర్,జూన్ 09 (వుదయం విలేఖరి): ఆపదలో ఉన్న క్షతగాత్రులకు సేవలు అందించి ప్రాణాలు నిలపడమే కాదు, వారిని ఆసుపత్రికి చేర్చి వారి వస్తువులను నగదును అందించి నిజాయితీకి మారుపేరుగా నిలుస్తున్నారు కరీంనగర్ 108 సిబ్బంది. వివరాల్లోకి వెళితే మే 31 ఉదయం కరీంనగర్ జిల్లా చిన్న ఆసంపల్లి గ్రామానికి చెందిన రాజ్ మహ్మద్ (70), అఫ్జల్ బి (65) అని దంపతులు కరీంనగర్ నుండి చిన్న ఆసంపల్లి గ్రామానికి వెళుతుండగా బద్దిపల్లి ఎక్స్ రోడ్ వద్ద అజాగ్రత్తగా వెళుతున్న ట్రాక్టర్ దంపతులు ప్రయాణిస్తున్న విచక్ర వాహనాన్ని ఢీకొనగా ఇరువురికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది పైలట్ ఖాతా సంపత్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఎనగందుల తిరుపతి హుటా హుటిన ఘటనా స్థలికి చేరుకొని వారికి ప్రాథమిక వైద్యం అందించి, వారి వద్ద ఉన్న 6 లక్షల నగదును జాగ్రత్తగా భద్రపరచి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి బాధితులను తరలించారు. వారి వద్ద ఉన్న చరవాణి సహాయంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా ఆసుపత్రికి చేరుకున్న తర్వాత సిబ్బంది వద్ద ఉన్న 6 లక్షల నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేసి వారి నిజాయితీ నీ చాటారు. సకాలంలో 108 సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మా అత్తా మామ ల ప్రాణాలు కాపాడారు. వారి వద్ద ఉన్న 6లక్షల నగదు ను అందించి నిజాయితీ చాటారు. 108 అంబులెన్స్ సిబ్బంది సేవలు అనిర్వచనీయమని అభినందించారు. ఎండీ రఫీ కుటుంబ సభ్యులు

# నాడు రైతులకు శాపం నేడు పిల్లల చావులకు కారణం బాధ్యత గత ప్రభుత్వందే



జయశంకర్ భూపాలపల్లి జూన్ 09(వుదయం ప్రతినిధి) నాడు రైతుల పాలిట శాపంగా మారింది మేడిగడ్డ బ్యారేజ్ అని నేడు పిల్లల చావులకు కారణమైందని దీనికి సంబంధించి పూర్తి బాధ్యత గత ప్రభుత్వం దేనని అన్నారం గ్రామం తాజా మాజీ ఎంపీటీసీ మంచినీళ్ళ దుర్గయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు ఆరోపించారు సోమవారం వారు వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ మంథని నియోజకవర్గానికి చుక్క నీరు ఇవ్వని మేడిగడ్డ బ్యారేజ్ కట్టించి ఈ ప్రాంత పిల్లల చావులకు కారణమైంది మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అని పుట్ట మధుపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు మేడిగడ్డ ప్రాజెక్టు మా ప్రాంతానికి అవసరం లేదని ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే రైతులు వ్యతిరేకించిన ఎమ్మెల్యేగా ఉన్న పుట్ట మధు ఈ ప్రాంత రైతుల వద్ద నుండి బలవంతంగా భూసేకరణ చేసి రైతుల నోట్లో మట్టి కొట్టి నేడు పిల్లల చావులకు కారణమయ్యాడని ఆరోపించారు మృతి చెందిన పిల్లల తల్లిదండ్రులు దుఃఖంలో ఉంటే పరామర్శ పేరుతో వచ్చి రాజకీయ విమర్శలు చేస్తూ మైకుల ముందు ఊగిపోతూ శ్రీధర్ బాబు పై చిల్లర విమర్శలు చేయడం ఆయనకే చెల్లుతుందని అన్నారు మహాదేవపూర్ ప్రభుత్వ దవాఖానకు వచ్చింది పరామర్శించడానికి కాదు, మైకుల ముందు ఊగిపోవడానికా అని ప్రశ్నించారు పిల్లల చావులకు ప్రత్యక్షంగా పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు నే కారణమని ఆయనపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# మంత్రి వర్గ విస్తరణలో మున్నూరు కాపులకు అన్యాయం.

## జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మున్నూరు కాపు సంఘ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ చేదలు సత్యనారాయణ



కోరుట్ల జూన్ 09 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ ఇటీవల చేపట్టిన మంత్రివర్గ విస్తరణలో మున్నూరు కాపులకు అన్యాయం జరిగిందని జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మున్నూరు కాపు సంఘ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ చేదలు సత్యనారాయణ అన్నారు గతంలో మున్నూరు కాపు కులానికి చెందిన డి శ్రీనివాస్ పొన్నాల లక్ష్మయ్య లాంటి నేతలు పిసిసి అధ్యక్షులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి లుగా రాష్ట్రానికి సేవ చేశారని అలాంటి మున్నూరు కాపు కులానికి చెందిన వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించకపోవడం యావత్ తెలంగాణ మున్నూరు కాపులకు అన్యాయం చేసినట్లేనన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ఆలోచించి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని మున్నూరు కాపుల పక్షాన కోరుతున్నామన్నారు తెలంగాణ రాష్ట్రంలోనే 49 లక్షల మున్నూరు కాపులు ఉన్నారని అలాంటి మున్నూరు కాపులకు మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పునరాలోచించి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపుల పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మున్నూరు కాపు సంఘ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ చేదలు సత్యనారాయణ తో పాటు మల్లారెడ్డి తిరుపతి సుధాకర్ రాజేశ్ గంగాధర్ లింగారెడ్డి గంగారెడ్డి ఇతర మున్నూరు కాపు నేతలు తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభానికి సిద్ధమైన ఎల్ .ఏ గార్డెన్



వరంగల్ జూన్ 9 (వుదయం ప్రతినిధి) :వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలో లక్ష్మి ఆంజనేయ గార్డెన్ (ఎల్ .ఏ గార్డెన్ ) నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమైందని ప్రొ.జంపుల అంజనేయులు తెలిపారు. ఈమేరకుప్రొ.జంపుల అంజనేయులు - భాగ్యలక్ష్మి ,దయాకర్ శీరిష ,తాళ్ళ శిల్ప- రజినీకాంత్ (యుఎస్ ఏ ) ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రొ : జంపుల అంజనేయులు మాట్లాడుతూ వివాహాది శుభకార్యాలు, పుట్టిన రోజు వేడుకలు తదితర అన్ని రకాల శుభకార్యాలకు అనుకూలంగా విశాలమైన ప్రత్యేక గదులతో ధర్మరావుపేట శివారులో నిర్మించడం జరిగిందన్నారు. ఖానాపురం మండలంలోని ధర్మరావుపేటతో పాటు పలు గ్రామాలకు అందుబాటులో సువిశాల స్థలంలో నిర్మితమైన నూతన ఫంక్షన్ హాల్ ను సద్వినియోగించుకోవాలని కోరారు.

# దుష్ప్రచారాలు మానండి బ్యారేజ్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి



జయశంకర్ భూపాలపల్లి జూన్ 09(వుదయం ప్రతినిధి) మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం పై దుష్ప్రచారాలు మాని బ్యారేజ్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ యూత్ మండల ఉపాధ్యక్షుడు సంద్ర రాజు డిమాండ్ చేశారు సోమవారం ఆయన వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ పై దుష్ప్రచారాలు ఆపి బ్యారేజ్ వద్ద సందర్శనకు వచ్చే పర్యాటకులకు మార్గదర్శకాల ప్రమాద హెచ్చరిక బోర్లను ఏర్పాటు చేయాలని అన్నారు ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రాంతానికి చెందిన ఆరుగురు పిల్లలు మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గల్లంతై మృతి చెందారని ఆరోపించారు గత ప్రభుత్వ పాలనలో బ్యారేజీలో నీరు నిల్వ ఉన్న సమయంలో ఇలాంటి సంఘటనలు జరగలేదని వాపోయారు ప్రభుత్వం మేడిగడ్డ బ్యారేజ్ ను నిర్వీర్యం చేయడానికి బ్యారేజ్ పై దుష్ప్రచారాలు చేస్తూ బ్యారేజ్ తోపాటు పరిసర ప్రాంతంపై నిర్లక్ష్యం వహిస్తుందని దానితోనే ఆరుగురు పిల్లలు బ్యారేజ్ వద్ద నీటిలో గల్లంతయి మృతి చెందారని ఆరోపించారు వెంటనే ప్రభుత్వంతో పాటు సంబంధిత అధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత
-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి జూన్ 9 (వు దయం ప్రతినిధి) పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఇండ్లు లేని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు సోమవారం పట్టణంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర పొల్యూషన్ కమిటీ మెంబర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, సంజీవ యాదవ్ విజయ్ కుమార్ రెడ్డి, మోతిలాల్ నాయక్, పర్వత రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



జన్నారం, జూన్ 9(వుదయం విలేకరి) కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ సైనికుల్లా పనిచేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.సోమవారం రోజున జన్నారం పట్టణంలోని స్థానిక జ్యోతి గార్డెన్ లో నిర్వహించిన సంస్థ గత నిర్మాణ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి టిపిసిసి పరిశీలకులు రాఘవరెడ్డి, రాంభూపాల్ రెడ్డి లు విచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఖానాపూర్ నియోజకవర్గ చరిత్రలో ఎమ్మెల్యేగా గెలుపు పొంది 30 సంవత్సరాల చరిత్రను తిరగరాసానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ పసివుల్లా, సీనియర్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, సుభాష్ రెడ్డి, ఎస్ డి ఇసాక్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోనే ప్రభుత్వ ఆసుపత్రిని కొనసాగించాలి

## కలెక్టర్ కు సిపిఎం వినతి



నారాయణపేట టౌన్ జూన్ 9 (వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోనే ప్రభుత్వ ఆసుపత్రిని కొనసాగించాలని సిపిఎం నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటరామరెడ్డి, కార్యవర్గ సభ్యులు బలరాం మాట్లాడుతూ ప్రజలకు అన్ని విధాలుగా అనువుగా ఉండి వైద్య సేవలకు అనుకూలంగా ఉన్న ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ ను పట్టణానికి దూరంగా 13 కిలోమీటర్ల దూరంలో గడ్డమీది అప్పక్పల్లి గ్రామానికి తరలించడం అన్యాయమని వారు అన్నారు. అత్యవసర వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో అత్యధిక జనాభా కలిగిన నారాయణపేట పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తక్షణమే జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ నారాయణపేట జిల్లా కేంద్రానికి మార్చాలని వారు అన్నారు. ఇప్పుడున్న భవనం పాతది కావడంతో తప్పని పరిస్థితిలో ఆసుపత్రి తరలించాల్సి వచ్చిందని కలెక్టర్ తెలుపగా సిపిఎం నాయకులు కలగజేసుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో దాదాపుగా ఎనిమిది కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం నిరుపయోగంగా ఉన్నదని ఈ భవనంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని కొనసాగించవచ్చని కలెక్టర్ ను కోరారు. గత ప్రభుత్వ పెద్దల అనాలోచిత నిర్ణయం అహంకారపూరిత వైఖరితో అత్యవసర వైద్య సేవలు ప్రజలు అందుకోవడానికి అనేక ఇబ్బందులకుగురిచేసిందన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను నేటి ప్రభుత్వము సరిచేసి ప్రజలకు అనుకూలమైన విధానాలను కొనసాగించాలని కోరారు.అదేవిధంగా ప్రభుత్వ వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీ కూడా వనపర్తికి తరలిస్తున్నారని దానినిఅడ్డుకోవాలనినారాయణపేట లోనే యధావిధిగా కొనసాగించాలని కలెక్టర్ ని కోరారు. కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం నాయకులు కాశప్ప,నరహరి తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి.
- డిసిఈబి సెక్రటరీ గారే కృష్ణమూర్తి



రాయపర్తి జూన్ 9 (వుదయం ప్రతినిధి ):ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభిస్తుందని డి సి ఈ బి సెక్రటరీ గారె కృష్ణమూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం గారే కృష్ణమూర్తి,ఏంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నసీన సుల్తానా, హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ లతో కలిసి 2025 -26 సంవత్సర బడిబాట గ్రామసభ ను జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి ఆదేశాల మేరకు ఏపిఎం కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్ కుమార్ సహకారంతో 150 మంది తల్లిదండ్రులు గ్రామ సమైక్య సభ్యులు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థులు సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా గారే కృష్ణమూర్తి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చెప్పించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి నాణ్యమైన విద్యను పొందాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాల మౌలిక వసతులు ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,మధ్యాహ్న భోజనం, అల్పాహారం, తాగునీటి వసతి ఇలా అనేక రకాల సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మధ్యమాలలో విద్యార్థులకు బోధనలు జరుగుతాయని తెలిపారు. ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయుల కృషితో తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జిల్లాస్థాయి ర్యాంకులు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతినెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతి పై సమగ్ర సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, సహేస్తా తఫీమ్,మురళి, వివేక్, నరేష్ , రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ హక్కుల కోసం ఎస్టియు నిరంతరం పోరాటం...

-ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఎస్టియు కీలకపాత్ర...
-ఎస్టియు 79 వ ఆవిర్భావ దినోత్సవం...
-ఎస్టియు ద్వితీయ కార్యవర్గ సమావేశం...




జగిత్యాల జూన్ 09 (వుదయం ప్రతినిధి) గత 78 ఏళ్లుగా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్టియు నిరంతర పోరాటం చేసి సమస్యల సాధనలో కీలక పాత్ర పోషించిన ఎస్టియు 79 వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చారిత్రాత్మకమని ఎస్టియు జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మచ్చశంకర్ బైరం హరికిరణ్ లు హర్షం వ్యక్తం చేశారు సోమవారం స్థానిక విద్యానగర్ లోని ఎస్టియు భవన్లో జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ ఆధ్వర్యంలో సంఘ పతాక ఆవిష్కరణ చేసి 79 వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు అనంతరం జరిగిన ద్వితీయ కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ నిజాం ప్రభుత్వంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కారం కోసం మగ్దూం మొయినోద్దీన్ ఆధ్వర్యంలో 1947 జూన్ 9 న స్టేట్ టీచర్స్ యూనియన్ ఆవిర్భవించిందన్నారు అప్పటి నుంచి నిరంతరం ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతూ మొదటగా పిఆర్సీ డిఎ పెన్షన్ లను సాధించి పెట్టిన ఘనత ఎస్టియు కే దక్కుతుందన్నారు ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా అలాగే భౌతికశాస్త్రం ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ లు ప్రతి ఉన్నత పాఠశాలలో ఉండాలని మొదటగా చెప్పి దానిని సాధించిందని ఉపాధ్యాయులకు అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయించిన ఘనత ఎస్టియూ దేనన్నారు ఈ విధంగా ఉపాధ్యాయుల హక్కులు బాధ్యతలు సంక్షేమం పాఠశాలల బలోపేతం కోసం కృషి చేస్తూ పేద విద్యార్థుల ఉన్నతిని ఆకాంక్షిచే సంఘం స్టేట్ టీచర్స్ యూనియన్ అని ఎస్టియు ముందు తరం నాయకులైన కాళోజీ ప్రో జయశంకర్ పూర్వ ఎమ్మెల్సీ లైన వి పి రాఘవాచారి వాణి విజయరామారావు శ్యాం సుందర్ రామ్మూర్తి అలాగే రాష్ట్ర జిల్లా పూర్వ అధ్యక్ష కార్యదర్శుల బాటలో నడిచి సంఘ బలోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు రాష్ట్ర కార్యదర్శులు సీర్నాంచ రవీందర్ పాలెపు శివ రామకృష్ణ లు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వ్యవస్థతో నేడు సంఘాలు నిర్వీర్యం అవుతున్నాయని గత ఎమ్మెల్సీలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఉపాధ్యాయ వ్యవస్థను చులకన చేస్తూ ప్రభుత్వ పెద్దలు మాట్లాడడం భావితరానికి గొడ్డలి పెట్టు అని అన్నారు ఆర్థికేతర అంశాలైన 2003 డీఎస్సీ లో ఎంపికైన వారికి పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని పెండింగ్ డీఏ లను మంజూరు చేసి వెంటనే మంచి పిఆర్సి ప్రకటించాలని వెంటనే ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని పాఠ్యపుస్తకాల కరికులం మార్చాల్సిన అవసరం ఉందని వారు ద్వితీయ కార్యవర్గ సమావేశంలో సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు బండి శ్రీనివాస్ మేకల ప్రవీణ్ సిరిపురం రాజేష్ ఊరడి ప్రభాకర్ ఏగ్యారపు వెంకటేష్ గుండెల నరేష్ విద్యామణి కృష్ణ గుర్రం తిరుపతిరెడ్డి ఉన్నారు ఈసందర్భంగా మగ్ధూం మొయినోద్దీన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించిన తదుపరి జిల్లాలో ఎస్టియు సీనియర్ నాయకులు రిటైర్డ్ హెడ్మాస్టర్ కన్నోజు ఈశ్వరయ్య ను శాలువా తో సన్మానించారు

# భూభారతి చట్టంతో భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం.

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల జూన్ 09 (ఉదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు సోమవారం కోరుట్ల మండలం జోగిన్ పల్లి పైడిమడుగు పైడిమడుగు గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ భూ సదస్సులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించుకొని జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూదార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి నాయకులు నేమూరి భూమయ్య మండల రెవెన్యూ అధికారులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తాం...

**-పేదింటి ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...**
**-అభివృద్ధి సంక్షేమ కోసం అనునిత్యం కృషి...**
**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల జూన్ 09 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల మండలం జోగిన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉండి బిఆర్ఎస్ చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోని అర్హులైన వారందరిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు పేద ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని గ్యారెంటీలను అమలు పరుస్తూ అభివృద్ధి సంక్షేమ వైపు ముందుకు సాగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు వచ్చిన హామీ మేరకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇలా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందన్న కోరుట్ల నియోజకవర్గం మొత్తంలో సుమారు 5000 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని నిర్మాణం ఎలా జరుగుతుంటే అలా డబ్బులు మీ బ్యాంకు ఖాతాలో జమవుతాయని తెలిపారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి నాయకులు నేమోరి భూమయ్య కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తుకు ప్రభుత్వం కృషి...

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల జూన్ 09 (ఉదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం చిట్టాపూర్ మొగిలిపేట గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సందర్శించారు రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మల్లాపూర్ మండలం చిట్టాపూర్ మొగిలిపేట గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులకు కోరారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి నాయకులు నేమూరి భూమయ్య వనతడుపుల నర్సయ్య మండల రెవెన్యూ అధికారులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# వాకిటి శ్రీహరికి మంత్రి పదవిపై పేట ముదిరాజుల హర్షం




నారాయణపేట టౌన్ జూన్ 9 (ఉదయం ప్రతినిధి) మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి రావడంతో నారాయణపేట జిల్లా కేంద్రంలోని ముదిరాజులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో బాణాసంచా కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం నుండి మొట్టమొదటిసారిగా ముదిరాజ్ నాయకుడు వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేగా గెలవడమే కాక మంత్రి పదవి రావడంపై చాలా సంతోషకర విషయం అని వారు అన్నారు. అంతేకాక ముదిరాజుల సంఖ్య ఉన్న మహబూబ్ నగర్ జిల్లాలో మంత్రి పదవి తగ్గడం సైతం అదృష్టమని వారు అన్నారు. వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. రోజురోజుకు ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కొనంగేరి హనుమంతు,కాకర్ల భీమయ్య, కాంతు కుమార్, పళ్ళ వెంకట రాములు, పళ్ళ గోపాలకృష్ణ పోషల్ రాజేష్, మన్నే బాబు లతో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి



నారాయణపేట టౌన్ జూన్ 9(ఉదయం ప్రతినిధి) ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత దుస్తులు ఉచిత బుక్స్ ఉచిత నోట్ బుక్స్ నాణ్యమైన మధ్యాహ్న భోజనం ప్రతి సంవత్సరం సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ జాతీయ పండుగలలో ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. యుపిఎస్ అప్పిరెడ్డిపల్లి హెడ్మాస్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివితే వివిధ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో గ్రామీణ ప్రాంతంలో చదివే విద్యార్థులకు మాత్రమే ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము మధుసూదన్ రావు, మంగళ, భాను ప్రకాష్,లక్ష్మణ్ ,శిరీష, శశిరేఖ, ప్రతాప్,నర్సింలు నరసింహ, అప్పిరెడ్డిపల్లె పాఠశాల ఉపాధ్యాయ బృందము మాధవి, బాలాజీ పాల్గొన్నారు.

# రాష్ట్ర నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కుంభం శివకుమార్ రెడ్డి



నారాయణపేట టౌన్ జూన్ 9(ఉదయం ప్రతినిధి) రాష్ట్ర మంత్రి వర్గంలో రాష్ట్రమంత్రివర్యులు గా ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరిని సోమవారం హైదరాబాద్ లోని వారి స్వగృహంలో నారాయణపేట జిల్లా మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి, టిపిసిసి సభ్యులు చిట్టెం.అభిజయ్ రెడ్డి,లు మర్యాద పూర్వకంగా కలసి మంత్రికి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.నారాయణపేట జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మీవంతు సహకారం అందించాలని కుంభం. శివకుమార్ రెడ్డి మంత్రి ని కోరారు.ముఖ్యంగా ఈ ప్రాంత రైతుల చిరకాల కోరిక నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం రాబోయే 3 ఏళ్లలో పూర్తి చేసేవిధంగా కృషి చేయాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగంబండ బాలకిష్టారెడ్డి ఉన్నారు.

# భూభారతి నూతన రెవిన్యూ చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



దమ్మపేట, జూన్09(ఉదయం ప్రతినిధి): దమ్మపేట మండలం తెలంగాణ రాష్ట్రంలో గతంలో అమలులో ఉన్న ధరణి వ్యవస్థ వల్ల అనేకరకాల అన్యాయాలు భూ సమస్యలు ప్రజలు ఎదుర్కొన్నారు భూముల రిజిస్ట్రేషన్లు హక్కుల నిర్ధారణ రికార్డుల నిర్వహణ వంటి కీలక అంశాల్లో స్పష్టత లేకపోవడంతో రైతులు భూస్వాములు ఇబ్బందులకు గురయ్యారు ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తరువాత భూభారతి అనే కొత్త పారదర్శకమైన ప్రజల మేలు కాంక్షించే చట్టాన్ని తీసుకువచ్చింది ఈ చట్టం పైలట్ ప్రాజెక్టులుగా కొన్ని మండలాల్లో విజయవంతంగా అమలై ప్రజల మద్దతు పొందింది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 3వ తేది నుంచి 20వ తేది వరకు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయాలలో భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఈ సదస్సులలో ప్రజలకు కొత్త చట్టం ప్రయోజనాలు విధివిధానాలు వివరించబడతాయి గత చట్టం వల్ల నష్టపోయిన వారు అన్యాయానికి గురైన వారు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో పంచాయతీ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులకు ఇవ్వవచ్చు వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా రెవెన్యూ క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు ఈ కార్యక్రమం భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం ముష్టిబండ జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ లో గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అవగాహన సదస్సులలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన భూభారతి రెవెన్యూ చట్టం యొక్క విధివిధానాలను ప్రజలకు వివరించారుఈ కార్యక్రమంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డి , ఆర్ఐభిక్షమయ్య , సీనియర్ అసిసెంట్ వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయులుకు రావు గంగాధరావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

# వ్యర్థ పదార్థాలతో దుర్వాసన..

జడ్చర్ల, జూన్09(ఉదయం ప్రతినిధి):మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీ 14వ వార్డులో రైల్వే ట్రాక్ పక్కన వ్యర్థ పదార్థాలు చెత్త వేయడం వలన దుర్వాసన వస్తుంది. ఈ విషయమై కమిషనర్ కు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, అక్కడ మున్సిపాలిటీ నుండి ఒక హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని కాలిని వాసులు వాపోతున్నారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చొరవ తీసుకోవాలని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# రక్తదానం ఆపదలో ఉన్నవారికి పునర్జన్మ!

**-రాష్ట్ర రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు**



హనుమకొండ, జూన్ 09(ఉదయం జిల్లా ప్రతినిధి) : కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వరంగల్ పార్లమెంటు ఇంచార్జ్ యం. డి. ముస్తాక్ నేహాల్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా పిసిసి సభ్యులు, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు హాజరై, రక్తదాతలను అభినందించారు. అనంతరం వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఈ. వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ "రక్తదానం ఒక మహత్తరమైన సేవ ఇది ఆపదలో ఉన్నవారికి పునర్జన్మ ఇచ్చే సమానమని" పేర్కొన్నారు. రక్తదానం చేసిన యువకులను అభినందిస్తూ, యువతీ యువకులు సమాజ సేవలో ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి బైరబోయిన రమేష్ యాదవ్, పవన్ సాయి, శివతో పాటు సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.నేహాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి.

**-కథలాపూర్ మండలంలోని తండ్రియాల గంభీర్ పూర్ గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సుల సందర్శన**
**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల జూన్ 09 (ఉదయం ప్రతినిధి) రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సోమవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కథలాపూర్ మండలంలోని తండ్రియాల గంభీర్ పూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసిన ఫేత్ వార్ పహాని పాత రికార్డ్ వెరిఫికేషన్ పరిష్కరించాలని అధికారులకు సూచించారు వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు ఈకార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ జీవాకర్ రెడ్డి కథలాపూర్ తహసిల్దార్ వినోద్ రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీపాద ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



జయశంకర్ భూపాలపల్లి జూన్ 09(ఉదయం ప్రతినిధి) శ్రీ పాద చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అంబటిపల్లి గ్రామ తాజ మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి విలాస్ రావు సోమవారం బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు ఈసందర్భంగా విలాస్ రావు మాట్లాడుతూ శనివారం మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతైన అంబటిపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్, శివ మనోజ్, తొగరి రక్షిత్,కర్నాల సాగర్ నాలుగురు యువకులు గోదావరిలో గల్లంతై మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదివారం రాత్రి వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకే శ్రీపాద ట్రస్ట్ ద్వారా ప్రతి కుటుంబానికి పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు అంబటిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి విలాస్ రావు తెలిపారు.

# బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా జూన్09(ఉదయం ప్రతినిధి): బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు





పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇది వరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్-2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్ఓ సంగీత, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల 30 ఏళ్ల ఆత్మీయ సమ్మేళనం

దుబ్బాక, జూన్09(ఉదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 పదవ తరగతి విద్యార్థులు 30 ఏళ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. నాటి పరిస్థితులను జీవన విధానాలను గుర్తు చేస్తూ నేటి సమాజంలో ఏ విధంగా నడుచుకోవాలో, ఆరోగ్యపరమైన, సామాజికపరమైన సలహాలు, సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి వివిధ రకాల ఉద్యోగాలు, వ్యవసాయం చేస్తుండటంతో వారి జీవితాల్లో స్థిరపడినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

# ద్రాక్షారామ లో వైభవంగా జిల్లా స్థాయి యోగా ఉత్సవం

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా**

జూన్09(వుదయం ప్రతినిధి): .( బోడ పాటి వరప్రసాద్)ద్రాక్షారామలో వైభవంగా యోగ ఉత్సవం జరిగింది పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు,ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు,అధికారులు ..డా.బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా, ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధిలో యోగాంధ్ర%-%2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున జిల్లా స్థాయి యోగా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సుమారు 2500 మంది పాల్గొని చేసిన యోగ సాధనకు ద్రాక్షారామ వేదిక గా మారింది.సాంస్కృతిక వారసత్వంతో విరసిల్లే పవిత్ర క్షేత్రంలో నిర్వహించిన ఈ విశిష్ట కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లావ్యాప్తంగా వచ్చిన 2500 మందికి పైగా యోగా ప్రియులు, విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో యోగా కార్యక్రమాల్ని నిర్వహించి ప్రజలకు యోగా పై అవగాహన కల్పించాలనే లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ద్రాక్షారామ లో ఈ యోగా శిబిరాన్ని నిర్వహించారు.మొదట గా



ద్రాక్షారామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , పిఠాపురం శ్రీ పీఠికాపుర యోగా విద్యాపీఠం విద్యార్థులు చే యోగాసనాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కాత్రేనికోన మండలం , నల్లూరు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సమూహంగా ఏర్పడి వివిధ రకాల ఆసనాలు వేశారు.అనంతరం ప్రముఖ యోగ గురువులు పి రామచంద్ర ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న యోగ ప్రియులచే కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం సూక్ష్మ, స్థితిలీకరణ వ్యాయామాలు, ప్రాణాయామ వంటి వాటిని నిర్వహించారు.యోగ గురువులు పలు ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ, యోగా శరీర ఆరోగ్యానికి తోడు మానసిక శాంతికి మార్గదర్శకమని చెప్పారు. ప్రత్యేకించి నిత్యం 30 నిమిషాలు యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు.

కార్యక్రమం అనంతరంలికార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ..లినేటితరం యువత ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకుని ప్రతిరోజు అభ్యసించాలన్నారు.యోగా ఒక ప్రాచీన భారతీయ సంపదని ..దానిని తిరిగి మన జీవితం లోకి తీసుకురావడానికి, దేశ ప్రధాని ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యోగాంధ్ర అనే వినూత్న కార్యక్రమాన్ని రూపొందించి నెల రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు యోగా పై అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించనున్న కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 5 లక్షల మంది పాల్గొనేల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మానసిక ఒత్తిడిని జయించాలన్న, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్న యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండే యోగాను అభ్యసించాలని సూచించారుజిల్లా జాయింట్ టి నిషాంతి కలెక్టర్ మాట్లాడుతూ.యోగాను ఒక రోజు నిర్వహించే కార్యక్రమంగా కాకుండా, ప్రతిరోజూ జీవనశైలిలో భాగంగా చేర్చుకోవాలన్నారు. శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో చేసిన యోగా ఉత్సవం మన సంస్కృతి, ఆరోగ్యం రెండు కలసి పోవడాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు, ఉద్యోగులు యోగా సాధన ద్వారా ఒత్తిడిని అధిగమించి, ఉత్సాహంగా తమ బాధ్యతలు నిర్వహించగలరన్నారు.యోగాంధ్ర%-%2025 అనేది ఒక చైతన్యాత్మక ఉద్యమం అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామసభల ద్వారా ప్రజల్లో యోగా పట్ల ఆసక్తిని పెంచేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టుతున్నానన్నారు. దీని వెనుక ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం %-% 'ఆరోగ్య ఆంధ్ర' సాకారతని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి రాజకుమారి, రామచంద్రపురం ఆర్డీవో డి అఖిల, జిఎం ఇండస్ట్రీస్ పి ప్రసాద్, డిఎంహెచ్ఓ దుర్గారావు దొర, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు, యువత, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజావాణికి (64) ఫిర్యాదులు



రంగారెడ్డి జిల్లా జూన్09వుదయం ప్రతినిధి):సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (64) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 24, ఇతర శాఖలకు 40, మొత్తం 64 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠశాలల్లో, హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలలో ఉండే విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, హాస్టల్స్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని, చిన్నచిన్న సమస్యలు ఉంటే పరిష్కరించాలని, ఆవరణలలో పరిశుభ్రత, పచ్చదనం ఉండాలని, తాగునీటి వసతి వంటి సదుపాయాలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**. హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు**
**ఎంపీడీవో వేణుమాధవ్**



పెద్దవంగర, జూన్ 9 (వుదయం ప్రతినిధి):సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో వేణుమాధవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈసారి ముందస్తుగానే వర్షాలు కురుస్తుండటంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ముందస్తు ప్రణాళికల్లో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో హెల్ప్ లైన్ సెంటర్ 9959720850 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దోమల ద్వారా వచ్చే వ్యాధుల నివారణకు వైద్యశాఖ అధికారులు, సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం పట్ల ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, పైలేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా అన్నిరకాల చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో దోమల నివారణ, పారిశుద్ధ్యం బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేయడం వంటి వాటిపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేయాలన్నారు. ప్రజలు హెల్ప్ లైన్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నేడు రైతులకు వివిధ రంగాలపై అవగాహన.

**కృషి విజ్ఞాన్ శాస్త్రవేత్తల సమక్షంలో.**
**మండల వ్యవసాయ శాఖ అధికారి బోగ శ్రీనివాస్.**



ఖానాపురం జూన్ 9 వుదయం ప్రతినిధి.మంగళవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్పై రైతులకు కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తారని మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ మండల రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమానికి రైతులు సకాలంలో హాజరు కావాలని తెలుపుతూ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరవుతున్నట్లు మండల రైతులకు ఏవో తెలిపారు.

## ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

నర్సంపేట జూన్09వుదయం ప్రతినిధి): నర్సంపేట మదర్స్ ల్యాండ్ స్కూల్ ఆవరణలో జరిగిన ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం కార్యక్రమం జయప్రదం గా జరిగింది. జైష్ట శుద్ధ త్రయోదశి సోమవారం రోజున జరిగిన సందర్భంగా స్వయం సేవక్, ప్రచారక్ బాధ్యులు యాకయ్య, ప్రముఖ్ సంచాలకులు పాశికంటి రమేష్, ప్రముఖ్ యాకయ్య శ్రీ ఐలోని ముఖ్య అతిధిలుగా పాల్గొని ఛత్రపతి శివాజీ హిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని, హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగణ్యుడుగా పేరుగాంచిన వీరుడు అని 1674 జూన్ 6న రాయఘడ్ కోటలో వేద పఠనాల మధ్య శివాజీని క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ 'ఛత్రపతి' అని బిరుదును ప్రదానం చేసారు. శివాజీ 1630 ఫిబ్రవరి 19 వైశాఖ శుక్ల పక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర శివనేరి కోటలో శహజీ భోస్లే, జిజాభాయి దంపతులకు జన్మించాడు. ఎన్నో యుద్ధాలు గెలిచి ఛత్రపతి బిరుదు తో కీర్తినో%శీ%దరు, వచ్చిన వక్తలు అందరూ వారి మాటల్లో ప్రాచీన హిందూ రాజకీయ సంప్రదాయాలను, న్యాయస్థాన



సమావేశాలను పునరుద్ధరించాడు. కోర్టు నిర్వహణలలో పెర్షియన్ భాష కాకుండా మరాఠీ, సంస్కృతం వాడకాన్ని ప్రోత్సహించాడు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కు ఈ దినోత్సవం ఈరోజు చాలా ముఖ్యమైంది. ఆర్.యస్.యస్. సంస్థాగత స్థాయిలో వారు అధికారికంగా జరుపుకునే ఆరు పండుగలలో ఇది ఒకటి. ఇతర ఐదు పండుగలు విజయదశిమి, మకర సంక్రాంతి, ఉగాది, గురుపూర్ణిమ, రక్షాబంధన్ మహోత్సవ్, విజయ పరంపరలో భాగంగా ఈ రోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రచారక్ విష్ణు, ఐలోని సేవ ప్రముఖ్, రమేష్ ప్రిన్సిపాల్, ఎంవీ.కృష్ణ రావు, ధర్మ జాగరణ బాధ్యులు రాజానర్సు, శ్రీధర్ కార్యదర్శి ఋషుంద్ర, రాజు, ఖండ ప్రముఖ్ సాధనంద్ అఖండ రము పొడిలా రాంచంధర్, రాందాస్, ప్రముఖ సంస్థల పెద్దలు హిందూ ధర్మ ప్రచారక్ దాస్యం రంగనాధ స్వామి, బిజెపి నాయకులు మల్యాల వినయ్ కుమార్ , కాసర్ల నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా జూన్09వుదయం ప్రతినిధి): రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డుదారులు జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల నుండి ఈ నెల 30వ తేదీ వరకు పొందవచ్చని తెలిపారు. జిల్లాలో తలెత్తిన సాంకేతిక సమస్యలను ఈ పాస్ ఇంజనీర్ల ద్వారా పరిష్కరించడం జరుగుతుందని, జిల్లాలో సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. తహసిల్దార్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తమ పరిధిలో రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను పర్యవేక్షిస్తారని, జిల్లాలో ఇప్పటివరకు 43.35 శాతంతో 87 వేల 552 మంది లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ డీలర్ కానీ, కార్డుదారులు కానీ రేషన్ సన్న బియ్యం పక్కదారి మళ్లించి విక్రయించినట్లయితే తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ చట్టం ప్రకారం సదరు రేషన్ డీలర్ లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుదారుడు విక్రయించినట్లయితే సదరు కార్డును రద్దు పరచి క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి**







మంచిర్యాల జిల్లా జూన్09వుదయం ప్రతినిధి):నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.నూతన బూత్ స్థాయి అధికారులకి శిక్షణ అందించాలని ,బూత్ స్థాయి అధికారులుగా ప్రభుత్వ ఉద్యోగులు / ఒప్పంద ఉపాధ్యాయులు / అంగన్వాడి టీచర్లు / ఆయా ప్రాంతాలలో పనిచేస్తున్న ఇతర శాఖల ఉద్యోగులను ఎంపిక చేయాలని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1200 ఓటర్లు మాత్రమే ఉండాలని, ఎక్కువగా ఉన్నట్లయితే సహాయక పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు ఈనెల 25వ తేదీ నుండి గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులను నియమించాలని, వారు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు, పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, 25వ తేదీ వరకు గుర్తింపు కార్డులు అందించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో పోలింగ్ కేంద్రాలు, బూత్ స్థాయి అధికారుల నియామకంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండలాధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి





జన్నారం, జూన్ 9(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భూ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు స్వీకరిస్తున్నామని జన్నారం తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ తెలిపారు.గత వారం రోజుల నుండి మండలంలోని వివిధ గ్రామాలలో భూభారతి సదస్సులను నిర్వహిస్తున్నారు. సోమవారం జన్నారం మండలంలోని ఇందనపల్లి పంచాయతీ కార్యాలయం లో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి ఒక చక్కటి వేదిక అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ భానుచందర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత శాల్వతో సత్కరణ



కుకునూర్ పల్లి జూన్09వుదయం ప్రతినిధి): కుకునూర్ పల్లి మండలం కొనాయిపల్లి గ్రామంలో 2024-2025 పదవ తరగతి వార్షిక పలితాలలో 562/600 మార్కులతో కుకునూరుపల్లి మండలంలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన కుమారి పిట్ల స్పందనను ఈరోజు కోనాయిపల్లి మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి గారు శాలువాతో సత్కరించి మేమంటో ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కోనాయిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్రీడాకారులకు సర్టిఫికెట్ల అందజేత

మెదక్, జూన్09వుదయం ప్రతినిధి): గత నెల రోజులుగా మెదక్ పట్టణంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపులో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉండలంటే క్రిడలు ఉపయోగపడతయని అదే విధంగా శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండలంటే క్రిడలు చాలా దొహదం చేస్తాయని వారు వెల్లడించారు.

## బ్రాహ్మణవెల్లంల గ్రామంలో రెవెన్యూ సదస్సు

నకిరేకల్, జూన్09వుదయం ప్రతినిధి): నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల గ్రామంలో సోమవారం భూభారతి చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ వేంకటేశ్వరావు మాట్లాడుతూ.. గ్రామంలోని రైతులందరు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలపైన ఈ సదస్సులో దరఖాస్తులను రెవెన్యూ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 31 వేల 702 మంది రైతుల ఖాతాలలో 360 కోట్ల రూపాయల జమ

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా జూన్09వుదయం ప్రతినిధి): జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 321 కేంద్రాలు ద్వారా 31 వేల 702 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 99 వేల 383 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాల్లో 360 కోట్ల 10 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కరీంనగర్ లోని 68 మిల్లులకు,పెద్దపల్లి లోని 110 మిల్లులకు, జిల్లాలోని 22 మిల్లులకు తరలించి ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు 10 నుండి 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, రైతు పండించిన ధాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత యాసంగి 2023-24 సీజన్లో 1 లక్షా 55 వేల 67 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, యాసంగి 2024-25 సీజన్లో 1 లక్షా 99 వేల 383 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, గతంతో పోలిస్తే ఈ సీజన్లో 78 శాతం అంటే 54 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుండి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించడం జరిగిందని తెలిపారు.

# బిజినెస్

# మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ..

ఇప్పుడు రిలయన్స్ జియో మార్కెట్లో సంచలన సృష్టించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి లక్ష్యం భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ పరిశ్రమపైనే. ఫోన్ పరిశ్రమలో ముఖ్యాంశాలుగా నిలిచిన ముఖేష్ అంబానీ నేతృత్వంలోని కంపెనీ ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ విభాగంపై దృష్టి సారించింది. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ ప్రపంచం కొనసాగుతోంది. రోజురోజుకు మార్కెట్లో సరికొత్త మొబైళ్లు అందుబాటులోకి వస్తున్నాయి. అత్యాధునిక ఫీచర్స్‌ను ఉపయోగించి బడ్జెట్ ధరల్లో విడుదల చేస్తున్నాయి మొబైల్ తయారీ కంపెనీలు. ఇప్పుడు రిలయన్స్ జియో మార్కెట్లో సంచలన సృష్టించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి లక్ష్యం భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ పరిశ్రమపైనే. 4G, 5G, ఫీచర్ ఫోన్ పరిశ్రమలో ముఖ్యాంశాలుగా నిలిచిన ముఖేష్ అంబానీ నేతృత్వంలోని కంపెనీ ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ విభాగంపై దృష్టి సారించింది. కంపెనీ గతంలో అనేక స్మార్ట్‌ఫోన్‌లను కూడా విడుదల చేసినప్పటికీ, జియో ఫోన్ 5G వార్తల్లో నిలుస్తోంది ఎందుకంటే ఇది సాధారణంగా రూ.30,000 లేదా అంతకంటే ఎక్కువ ధర ఉన్న ఫోన్‌లలో మాత్రమే కనిపించే ఫీచర్స్ కలిగి ఉంది. ఇది రూ. 2500 ధరల్లో అందుబాటులో ఉండవచ్చని తెలుస్తోంది. వస్తున్న లీకుల ప్రకారం.. జియో ఫోన్ 5Gలో 200-మెగాపిక్సెల్ వెనుక కెమెరా ఉండవచ్చని తెలుస్తోంది. ఇది చాలా హై-ఎండ్ ఫోన్‌లు మాత్రమే కలిగి ఉంటుంది. దీని అర్థం జియో ఫోన్ 5G మంచి నాణ్యతతో కూడిన ఫోటోలు తీయగలదని తెలుస్తోంది.




దీనికి 32MP ఫ్రంట్ కెమెరా ఉంటుంది. ఇది ఈ రోజుల్లో చాలా మిడ్-రేంజ్ ఫోన్‌ల కంటే ఎక్కువ. ఈ ఫోన్‌కు DSLR -లాంటి" కెమెరా ఉండవచ్చు.బ్యాటరీ కెపాసిటీ: జియో ఫోన్ 5G 7200mAh బ్యాటరీతో వస్తుందని చెబుతున్నారు. ఇప్పుడు రూ. 10,000 లోపు ఫోన్‌లో మీరు అరుదుగా చూసే బ్యాటరీ పరిమాణం ఇది. ఇది పవర్ బ్యాంక్‌లో మీరు ఆశించే బ్యాటరీ పవర్. ఇది 120W ఫాస్ట్ ఛార్జింగ్‌కు మద్దతు ఇస్తుందని వ్యాపిస్తున్న పుకార్ల ద్వారా తెలుస్తోంది. విద్యుత్ సరిగ్గా ఉండని ప్రాంతాల్లో నివాసించే వారికి, సమయానికి ఛార్జర్‌ను కూడా తీసుకెళ్లలేని వారికి ఎంతో ఉపయోగంగా ఉండవచ్చు.ఈ జియో ఫోన్ 5G మీడియాటెక్ డైమెన్సిటీ చిప్‌తో నడుస్తుందని, ఇది రోజువారీ పనులు, యూట్యూబ్, లైట్ గేమింగ్, మల్టీ టాస్కింగ్‌కు సరిపోతుందని టెక్ నిపుణులు భావిస్తున్నారు. మోడల్‌ను బట్టి RAM 16GB వరకు, స్టోరేజ్ 512GB వరకు ఉండవచ్చని తెలుస్తోంది. డిస్‌ప్లే సైజ్.. ఇక ఈ స్మార్ట్‌ఫోన్ 5.5-అంగుళాల డిస్‌ప్లేను 120Hz రిఫ్రెష్ రేట్‌తో కలిగి ఉండే అవకాశం ఉంది. ఇది ఈ ధర శ్రేణికి అసాధారణం. ఇందులో పూర్తి 5G సపోర్ట్, డ్యూయల్-బ్యాండ్ Wi-Fi, బ్లూటూత్ 5.2 మరియు రివర్స్ ఛార్జింగ్ కూడా ఉంటాయట. దీని ద్వారా మీరు ఇతర ఫోన్‌లను ఛార్జ్ చేయవచ్చు. జియో నుంచి వచ్చే ఈ ఫోన్‌లో ఈ ఫీచర్స్ అన్ని ఉన్నట్లయితే స్మార్ట్‌ఫోన్ మార్కెట్ స్వరూపాన్నే మారుస్తుంది. ఇక బేస్ మోడల్ ధర రూ.4,999, రూ.5,999 మధ్య ఉండవచ్చని వినియోగదారులు భావిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు



తాజాగా జూన్9వ తేదీన దేశీయంగా బంగారం ధరలు అతి స్వల్పంగా తగ్గాయి. అంటే తులం బంగారంపై కేవలం పది రూపాయలు మాత్రమే తగ్గింది. ఇటీవల బంగారం ధర ఏకంగా లక్ష రూపాయాలు దాటేసింది. మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేయడం భారతీయ సాంప్రదాయంలో ఉంది. ఇక పెళ్లి సీజన్ వచ్చిందంటే చాలు బంగారం షాపులన్ని వినియోగదారులతో కిటకిటలాడుతుంటాయి. అయితే భారతదేశంలో బంగారం అంటే మహిళలకు ఎంతో ఇష్టం. ధరలు పెరిగినా, తగ్గినా వినియోగదారులకు షాపులన్ని కిటకిటలాడుతుంటాయి. ఇక తాజాగా జూన్9వ తేదీన దేశీయంగా బంగారం ధరలు అతి స్వల్పంగా తగ్గాయి. అంటే తులం బంగారంపై కేవలం పది రూపాయలు మాత్రమే తగ్గింది. ఇటీవల బంగారం ధర ఏకంగా లక్ష రూపాయాలు దాటేసింది. ఆ తర్వాత క్రమ క్రమంగా దిగి వచ్చింది. ఇప్పుడు మళ్లీ లక్ష రూపాయలు దాటేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,110 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,940 రూపాయల వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలోపై అతి స్వల్పంగా అంటే వంద రూపాయల మేర తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం కిలో వెండి ధర లక్షా 6900 రూపాయల వద్ద కొనసాగుతోంది.

# రైతులకు మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయం నుండి విడుదల చేసిన పోస్ట్‌లో ఇప్పుడు దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక జీవనాధారంగా మారిందని ఆర్థిక మంత్రి అన్నారు. దేశంలోని రైతులకు మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోంది. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రకరకాల స్కీమ్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. మోడీ సర్కార్ ముందుగా రైతులకు ప్రాముఖ్యతను ఇస్తుంది. ఈ నేపథ్యంలో దేశంలో లక్షలాది మంది రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామ్ అన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సకాలంలో తక్కువ వడ్డీ రేటుకే రుణ సౌకర్యాన్ని పొందుతున్నారని అన్నారు. దీనికి సంబంధించి వివరాలను ఎక్స్ వేదిక పోస్టు చేశారు. రైతులకు అందించే ఈ రుణాలు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వంటి వ్యవసాయ అవసరాలను తీర్చుకునేందుకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం రైతులకు బలమైన ఆర్థిక సహాయంగా మారిందని, ఇప్పటివరకు 465 లక్షల దరఖాస్తులు ఆమోదించినట్లు చెప్పారు. వీటి పరిమితి రూ.5.7 లక్షల కోట్లకు చేరుకుందని ఆమె



అన్నారు. క్రెడిట్ కార్డుల ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయి. కెసిసి ద్వారా, వ్యవసాయ కార్యకలాపాలకు వారి ఆర్థిక అవసరాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణ రూపంలో రూ.5 లక్షల వరకు సహాయం చేస్తుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయం నుండి విడుదల చేసిన పోస్ట్‌లో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) ఇప్పుడు దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక జీవనాధారంగా మారిందని ఆర్థిక మంత్రి అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి ముఖ్యమైన వస్తువులను కొనుగోలు చేయడంలో, పంట ఉత్పత్తికి సంబంధించిన నగదు అవసరాలను తీర్చడంలో కెసిసి పథకం రైతులకు గొప్ప సౌలభ్యాన్ని అందించిందని ఆమె అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయని ఆమె అన్నారు. రైతు సకాలంలో చెల్లిస్తే, రూ.3 లక్షల వరకు రుణంపై 4 శాతం వడ్డీ మాత్రమే చెల్లించాలి. దీనితో పాటు, రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించినందుకు 3 శాతం అదనపు సత్వర చెల్లింపు ప్రోత్సాహకం కూడా అందిస్తుంది. దీని కారణంగా రైతులు ప్రతి లక్ష రూపాయలపై ప్రతి సంవత్సరం దాదాపు రూ.9,000 వడ్డీని ఆదా చేయవచ్చు. ఇదిలా ఉండగా, ప్రభుత్వం ఇప్పుడు ఈ సబ్సిడీ రుణ పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచింది. దీని వలన రైతులకు మాత్రమే కాకుండా మత్స్యకారులు, పాడి రైతులకు కూడా ప్రయోజనం చేకూరింది. ఇప్పటివరకు 7.7 కోట్లకు పైగా రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందినట్లు కేంద్రం తెలిపింది. 2013లో వ్యవసాయ బడ్జెట్ కేవలం రూ.21,500 కోట్లు మాత్రమేనని, 2024 నాటికి దానిని రూ.1.22 లక్షల కోట్లకు పెంచామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.

# డీఏ బకాయిలు చెల్లించండి ప్లీజ్..
# కేంద్రానికి ఉద్యోగుల డిమాండ్

భారతదేశంలో జనాభాకు అనుగుణంగా ఉద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉంటారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు దేశంలో అధిక సంఖ్యంలో ఉంటారు. అయితే ఈ ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను చెల్లించాలని వారు కేంద్ర ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు. తమ 18 నెలల డీఏ బకాయిలను చెల్లించాలని ఉద్యోగుల దీర్ఘకాల డిమాండ్‌ను మరోసారి తెరపైకి తెచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఏళ్లుగా తమ బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూనే ఉన్నారు. ఏప్రిల్ 23, 2025న జరిగిన నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ది జాయింట్ కన్సల్టేటివ్ మెషినరీ స్టాండింగ్ కమిటీ 63వ సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తారు. కరోనా మహమ్మారి సమయంలో నిలిపేసిన బకాయిలను చెల్లించాలనే డిమాండ్‌ను ఎన్‌సీ-జేసీఎం సిబ్బంది పక్షం గట్టిగా డిమాండ్ చేసింది. ఈ బకాయిలు జనవరి 2020 నుంచి జూన్ 2021 వరకు మూడు విడతల డీఏ/డీఆర్ పెంపుదలకు సంబంధించినవి. దేశవ్యాప్తంగా సంక్షోభ సమయంలో ఆర్థిక కఠినత చర్యలలో భాగంగా వీటిని స్తంభింపజేసారు. కరోనా మహమ్మారి, సంక్షోభ సమయంలో ప్రవేశపెట్టిన వివిధ ఆర్థిక సంక్షేమ పథకాల ఫలితంగా ఏర్పడిన ఆర్థిక భారం కారణంగా నిలుపుదల చేసిన మొత్తాన్ని విడుదల చేయడం



అసాధ్యమని ప్రభుత్వం పేర్కొంటుంది. కరోనాకు సంబంధించిన ఆర్థిక పతనం 2020-21 ఆర్థిక సంవత్సరం దాటి విస్తరించిందని ఇది తరుర్వాత సంవత్సరాల్లో బడ్జెట్ నిర్ణయాలను ప్రభావితం చేస్తుందని ప్రభుత్వం గుర్తించింది. సిబ్బంది పక్షం ఈ అంశాన్ని లేవనెత్తడం ఇదే మొదటిసారి కాదు. 2025 కేంద్ర బడ్జెట్‌కు ముందు ఎన్‌సీ-జేసీఎం ప్రతినిధులు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు.

ఉద్యోగులు, పెన్షనర్లకు ఆర్థిక న్యాయం, పెరుగుతున్న జీవన వ్యయాలను పేర్కొంటూ పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయడాన్ని పరిగణించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాధారణ పరిస్థితుల్లో ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ సంవత్సరానికి రెండుసార్లు అంటే జనవరి, జూలై నెలల్లో వినియోగదారుల ధరల సూచికలో మార్పుల ఆధారంగా సవరిస్తారు. అయితే కరోనా కారణంగా ఏర్పడిన అనిశ్చితి మధ్య ప్రభుత్వం 18 నెలల పాటు డీఏ పెంపును స్తంభింపజేసింది. ఇది దాదాపు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 60 లక్షలకు పైగా పెన్షనర్లపై ప్రభావం చూపింది. జూలై 2021 నుండి డీఏ పెంపుదల తిరిగి ప్రారంభించబడినా స్తంభింపజేసిన వాయిదాలను ఎప్పుడు చెల్లిస్తారో? పేర్కొనలేదు.

దీని ఫలితంగా ఉద్యోగ సంఘాలు, సిబ్బంది సమాఖ్యలు వాటిని పునరుద్ధరించాలని స్థిరమైన డిమాండ్లు చేస్తున్నారు.

# వడ్డీ రేట్లు తగ్గిస్తున్న బ్యాంక్‌లు


రిజర్వ్ బ్యాంక్ కీలక రెపోరేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన నేపథ్యంలో బ్యాంక్‌లు ఆ బాటలో నిర్ణయాలు తీసుకుంటున్నాయి. రుణ ఖాతాదారులకు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ), ఇండియన్ బ్యాంక్, యూకో బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ), కరూర్ వైశ్యా బ్యాంక్ (కేవీబీ) వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్టు ప్రకటించాయి. పీఎన్‌బీ రుణాలపై రెపో లింక్డ్ లెండింగ్ రేటు (ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్)ను 8.85 శాతం నుంచి 8.35 శాతానికి కోత పెడుతోన్నట్టు వెల్లడించింది. కొత్త వడ్డీ రేట్లు జూన్ 9 నుంచి అమల్లోకి రానున్నాయని తెలిపింది. యూకో బ్యాంక్ కూడా అన్ని రకాల కాలపరిమితి రుణాలపై మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ఆర్)ను 10 బేసిస్ పాయింట్లు తగ్గించినట్టు పేర్కొంది. జూన్ 10 నుంచి కొత్త రేట్లు అందుబాటులోకి వస్తాయని పేర్కొంది. దీంతో ఒక్క పూట నుంచి ఏడాది కాలపరిమితిపై వడ్డీ రేట్లు 8.15 శాతం నుంచి 9 శాతం వరకు నిర్ణయించింది. కొత్త వడ్డీ రేట్లు జూన్ 10 నుంచి అమల్లోకి వస్తాయని యూకో బ్యాంక్ తెలిపింది.




కరూర్ వైశ్యా బ్యాంక్ ఆరు నెలల ఎంసీఎల్ఆర్‌ను 9.90 శాతం నుంచి 9.80 శాతంగా, ఏడాది కాలపరిమితి ఎంసీఎల్ఆర్‌ను 10 శాతం నుంచి 9.80 శాతానికి కుదించింది. కొత్త రేట్లు జూన్ 7 నుంచే అమల్లోకి వచ్చాయని వెల్లడించింది. ఇండియన్ బ్యాంక్ రుణాలపై వడ్డీ రేట్లను 8.70 శాతం నుంచి 8.20 శాతానికి కోత పెట్టింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా 8.85 శాతం నుంచి 8.35 శాతానికి తగ్గించింది. జూన్ 6 నుంచే కొత్త రేట్లను అమలు చేస్తున్నట్టు ఇరు బ్యాంక్‌లు వేరువేరుగా ప్రకటించడం విశేషం. ఆర్‌బీఐ ఎంపీసీ భేటీలో రెపోరేటును తాజాగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించి తద్వారా 5.50 శాతానికి చేర్చింది. ఇంతక్రితం ఫిబ్రవరిలో 25 బేసిస్ పాయింట్లు, ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్లు చొప్పున వడ్డీ రేట్లను తగ్గించిన విషయం తెలిసిందే. మొత్తంగా రుణాలపై వడ్డీ ఒక్క శాతం మేర కోత విధించడంతో పాత, కొత్త గృహ, వాహన, వ్యక్తిగత తదితర రుణగ్రహీతలపై వడ్డీ భారం కొంత ఉపశమనం లభించనుంది.

# స్టార్టప్స్‌కు నిబంధనల సంకెళ్లు మోహన్‌దాస్ పాయ్

ప్రభుత్వ స్టార్టప్స్ విధానంపై ఇన్ఫోసిస్ మాజీ డైరెక్టర్/ సీఎఫఓ, ఆరిన్ క్యాపిటల్ చైర్మన్ మోహన్‌దాస పాయ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ నియంత్రణలు ఈ రంగానికి పెద్ద గుది బండలా మారాయన్నారు. దీంతో దేశీయ స్టార్టప్స్ తమకు అవసరమైన పెట్టుబడుల్లో 80 శాతం విదేశాల నుంచి సమకూర్చుకోవాల్సి వస్తోందని చెప్పారు. "2014-2024 మధ్య కాలంలో స్టార్టప్స్‌పై చైనా 83,500 కోట్ల డాలర్లు, అమెరికా 2.32 లక్షల కోట్ల డాలర్లు పెట్టుబడిగా పెట్టాయి. మనం కేవలం 16,000 కోట్ల డాలర్లతో సరిపుచ్చాం. మళ్లీ అందులో 80 శాతం నిధులు విదేశాల నుంచి వచ్చాయి. అంటే మన స్థానిక పెట్టుబడులు పెద్దగా లేవని అర్థం" అన్నారు. ఈ కారణం చేతే స్టార్టప్స్ సంఖ్యలో మన దేశం 1.65 లక్షల స్టార్టప్స్‌తో ప్రపంచంలో మూడో స్థానంలో ఉన్నా, నవ కల్పనలు పెద్దగా లేవని మోహన్ దాస్ పాయ్ స్పష్టం చేశారు. ఈ కంపెనీలను ఆదుకునేందుకు ప్రారంభించిన ఫండ్ ఆఫ్ ఫండ్స్ మూలనిధిని ప్రస్తుత రూ.10,000 కోట్ల నుంచి రూ.50,000 కోట్లకు పెంచాలని కోరారు.



# జాతీయం – అంతర్జాతీయం



## మరోసారి భగ్గుమన్న మణిపూర్

మణిపూర్ ఆదివారం మరో సారి భగ్గుమంది. తెగల మధ్య ఇన్నాళ్ల సంకుల సమరం మరింత అరాచకానికి దారితీసింది. మైతీ తెగ నాయకుడు అరంబాయ్ టెన్గోల్ (ఎటి) వర్గం నాయకుడు కన్ననసింగ్ అరెస్టు తరువాత నిరసనలు చెలరేగాయి. ఈ దశలోనే నిరసనకారులు తమ వంటి పై పెట్రోలు పోసుకుని , ఆత్మాహుతికి పాల్పడుతామని బెదిరించిన ఘటనల వీడియోలు ఇప్పుడు మణిపూర్ అంతటా ప్రచారంలోకి వచ్చాయి. పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికార యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టింది. ఇంఫాల్ లోయ ప్రాంతంలోని ఐదు జిల్లాలో వెంటనే ఇంటర్నెట్ సౌకర్యం నిలిపివేశారు. వదంతులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. భద్రతా బలగాలు పలు చోట్ల పహారా సాగిస్తున్నాయి. జిల్లాల్లో నిషేధాజ్ఞలు వెలువరించారు. శనివారం రాత్రి మైతీ తెగ నేతను పోలీసులు అరెస్టు చేసి తీసుకువెళ్లారు. విషయం సామాజిక మాధ్యమాల ద్వారా తెలియగానే ఆయన అభిమానులు పెద్ద ఎత్తున వీధులలోకి వచ్చారు. కొన్ని ప్రాంతాలలో నల్లటి దుస్తులు వేసుకున్న నిరసనకారులు తమను తాము కాల్చుకుంటామని బెదిరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తమ నేతను విడిచిపెట్టాలని నిరసనకారులు పోలీసులతో తలపడ్డారు. ఈ దశలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. పలు చోట్ల తెగల నడుమ ఘర్షణలు చోటుచేసుకుంటున్నట్లు అనధికారిక వార్తలు వెలువడ్డాయి. తమ ముందు కన్పించిన ప్రభుత్వ సిబ్బందితో నిరసనకారులు ఘర్షణలకు దిగారు. దీనితో వీరిని అదుపులో పెట్టడం సమస్య అయింది. భద్రతా బలగాలతోనే నిరసనకారులు తలపడిన వార్తలతో ఉద్రిక్తతలు రాజుకున్నాయి. ఇంఫాల్‌లో పరిస్థితి దిగజారింది. ఓ గుంపు ఖురాయ్ లాంలంగ్ ప్రాంతంలో ఓ బస్సుకు నిప్పు అంటించింది. రాజ్‌భవన్‌కు అతి సమీపంలోనే ఈ ఘటన జరిగింది. అల్లరిమూకలను చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు శ్రమించాల్సి వచ్చింది. పలుసార్లు భాష్పవాయువు ప్రయోగించారు. కొన్ని ప్రాంతాలలో అల్లరిమూకలు కాల్పులు జరిపిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. అయితే వీటిపై అధికారులు ఎటువంటి ప్రకటన వెలువరించలేదు.

## ట్రంప్‌పై ట్వీట్‌ను తొలగించిన మస్క్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై బహిరంగంగా ఆరోపణలు సంధిస్తున్న టెస్లా అధిపతి ఎలన్ మస్క్ శనివారం కొంత వెనక్కి తగ్గారు. ఎప్‌స్టైన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరు ఉన్నదంటూ సంచలన ట్వీట్ చేసిన మస్క్ దానిని తొలగించారు. తాను ఓ పెద్ద బాంబును పేలుస్తున్నానంటూ మస్క్ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు. ఎప్‌స్టైన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరు ఉన్నదనీ, అందుకే వాటిని బహిర్గతం చేయడం లేదని ఆరోపించారు. "ఈ పోస్టును భవిష్యత్తు కోసం భద్రపర్చుకో. నిజం బయటపడక తప్పదు" అని కూడా వ్యాఖ్యానించారు. ఆ తర్వాత ట్రంప్, మస్క్ మధ్య సామాజిక మాధ్యమ వేదికగా మాటల యుద్ధం నడిచింది. 'ఉద్రిక్తతలను సడలించేందుకు మస్క్‌తో ఫోన్‌లో మాట్లాడతారా' అని బీబీసీ విలేకరి ప్రశ్నించగా "ఆ మతిలేని మనిషితోనా" అని ట్రంప్ బదులిచ్చారు. మస్క్‌తో మాట్లాడాలన్న ఆసక్తిలేదని తేల్చి చెప్పారు. "నేను మస్క్ గురించి ఏమీ ఆలోచించడం లేదు. ఆయనకు ఓ సమస్య ఉంది" అని సీఎన్ఎన్‌కు ట్రంప్ చెప్పారు. తాను లేకపోతే ట్రంప్ ఎన్నికలలో గెలిచి ఉండేవారే కాదని మస్క్ అన్నారు. సెనెట్‌లో డెమొక్రాట్లకు పట్టు ఉండేదని తెలిపారు. కొత్త పార్టీ పెడుతున్నట్టు కూడా మస్క్ ప్రకటించారు. మరోవైపు, మస్క్‌కు ఉన్న ప్రభుత్వ కాంట్రాక్టులన్నింటినీ రద్దు చేస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ వాగ్యుద్ధం నేపథ్యంలో మస్క్ తన ట్వీట్‌ను ఉపసంహరించుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ట్రంప్, మస్క్ మధ్య మళ్లీ సయోధ్య కుదిరే అవకాశం ఉన్నదంటూ ఊహాగానాలు వినవస్తున్నాయి.



## కొలంబియా అధ్యక్ష అభ్యర్థిపై కాల్పులు

కొలంబియా అధ్యక్ష అభ్యర్థి, సెనేటర్ మిగ్యుల్ ఉరిబ్ (39)పై కాల్పులు జరిగాయి. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్టు ప్రభుత్వం, ఆయన పార్టీ, స్థానిక మీడియా నివేదించాయి. పార్టీ ప్రకటన ప్రకారం.. శనివారం రాజధానిలోని ఫోంటిబాన్ పరిసరాల్లోని పబ్లిక్ పార్కులో మిగ్యులే ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అదే సమయంలో ఒక దుండగుడు ఆయనపై వెనక నుంచి కాల్పులు జరిపాడు. మిగ్యుల్‌ను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఈ దాడిపై విచారణ చేపడుతున్నట్టు కొలంబియా రక్షణ మంత్రి పెడ్రో సాంచెజ్ తెలిపారు. ఒక అనుమానితుడిని అరెస్ట్ చేశామని అన్నారు. ఈ హింసాత్మక దాడిని నిష్పాక్షికంగా, తీవ్రంగా ఖండిస్తున్నట్టు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిగ్యుల్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. సమగ్ర దర్యాప్తునకు పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది కొలంబియాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష కన్జర్వేటివ్ డెమోక్రటిక్ పార్టీ నుంచి అధ్యక్ష అభ్యర్థిగా మిగ్యుల్ పోటీ చేస్తున్నారు.

## లాస్ ఏంజెల్స్‌లో నిరసనల హోరు

అమెరికాలోని లాస్ ఏంజెల్స్ నగరంలో అధికారులు జరిపిన ఆకస్మిక ఇమ్మిగ్రేషన్ దాడులు నిరసనలకు దారితీశాయి. ఆందోళనకారులను అడ్డుకునేందుకు పోలీసులు భాష్పవాయు గోళాలు, పెప్పర్ స్ప్రే, ఫ్లాష్ బ్యాంగ్ గ్రెనేడ్లను ప్రయోగించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వలసదారు లపై ఉక్కుపాదం మోపుతుండడంతో ఆగ్రహ జ్వాలలు మిన్నంటుతున్నాయి. అనేక మంది నిరసనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వ ఏజెంట్లు కొందరు శుక్రవారం మధ్యాహ్నం ఓ హోల్‌సేల్ బట్టల దుకాణంలో ప్రవేశించి అనేక మంది ఉద్యోగులను నిర్బంధించారు. దీంతో అక్కడికి చేరుకున్న ప్రజలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. అక్కడి నుంచి వెళ్లిపోవాల్సిందిగా ప్రభుత్వ ఏజెంట్లు హెచ్చరించడంతో ఆందోళనకారుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రభుత్వ ఏజెంట్లను ఓ వ్యక్తి 'పందులు' అని సంబోధిస్తూ కేకలు వేశాడు. మరొకరు వారిని ఫాసిస్టులుగా అభివర్ణించారు. నిరసన తెలుపుతున్న వారిని చెదరగొట్టేందుకు పోలీసులు ఫ్లాష్ బ్యాంగ్ గ్రెనేడ్లు విసిరారు. నిర్బంధించిన వలసదారులను వ్యాన్లలో కుక్కి అక్కడి నుంచి తరలించారు. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో వందలాది మంది ప్రదర్శనకారులు లాస్ ఏంజెల్స్ ఫెడరల్ భవనం వద్దకు చేరుకున్నారు. దాడులు ఆపాలని, సర్వీస్ ఎంప్లాయిస్ ఇంటర్నేషనల్ యూనియన్‌కు చెందిన కాలిఫోర్నియా యూనిట్ అధ్యక్షుడు డేవిడ్ హర్తాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దాడులను చిత్రీకరిస్తున్న కార్మిక నేత హర్తాపై పోలీసులు జులుం ప్రదర్శించడంతో ఆయన గాయపడ్డారు. అనంతరం ఆయనను అరెస్ట్ చేశారు. రాత్రి సమయంలో పోలీసులు రెచ్చిపోయి నిరసనలను అణచివేసేందుకు సిద్ధపడ్డారు. కొందరు నిరసనకారులు పోలీసులపై రాళ్లు రువ్వారు. దీంతో ప్రజలు గుమిగూడడాన్ని చట్టవిరుద్ధంగా అధికారులు ప్రకటించారు. అక్కడ నుంచి వెళ్లకపోతే అరెస్టులు తప్పవని హెచ్చరించారు. కాగా లాస్ ఏంజెల్స్‌లోని మూడు ప్రదేశాలలో నాలుగు తనిఖీలు నిర్వహించామని అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) ప్రతినిధి యస్మీన్ పిట్స్ ఓ కీఫ్ తెలిపారు. మొత్తంగా 44 మందిని అరెస్ట్ చేశామని చెప్పారు. అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించాలన్న ట్రంప్ నిర్ణయానికి అనుగుణంగా లాస్ ఏంజెల్స్‌లో అధికారులు తనిఖీలు జరుపుతున్నారు.

## గాజాలో యుద్ధాన్ని ముగించాలి



గాజాలో యుద్ధాన్ని వెంటనే ముగించాలని డిమాండ్ చేస్తూ సుమారు 30,000మంది ప్రదర్శనకారులు ఇటలీ రాజధాని నగరం రోమ్ వీధుల్లో భారీ ర్యాలీ చేపట్టారు. ఇటలీ ప్రధాన ప్రతిపక్షమైన వామపక్షంతో పాటు పలు పార్టీల పిలుపుమేరకు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన నిరసనకారులు ర్యాలీలో పాల్గొన్నారు. వీరిలో చిన్న పిల్లలతో ఉన్న కుటుంబాలు కూడా ఉన్నాయి. మితవాద ప్రభుత్వం మౌనంగా ఉందని, గాజాలో మారణకాండపై ప్రభుత్వం తన వైఖరిని వెల్లడించాలని నిరసకారులు డిమాండ్ చేశారు. పాలస్తీనా, ప్రతిపక్ష పార్టీల జెండాలను చేతబూని "ఊచకోతను ఆపండి, కుట్రను ఆపండి" అనే ప్లకార్డులను నిరసనకారులు ప్రదర్శించారు. పాలస్తీనియన్ల ఊచ కోతకు, ఇజ్రాయిల్ అధ్యక్షుడు నెతన్యాహూ నేరాలను ఎండగట్టేందుకు ఇది ఒక అపారమైన ప్రజా ప్రతిస్పందనని ఇటలీ సెంటర్ లెఫ్ట్ డెమోక్రటిక్ పార్టీ నేత ఎల్లీష్లీన్ అన్నారు. ఇటలీ ప్రధాని మెలోనీ తీరుపై ఆమె విమర్శలు చేశారు. మెలోని ప్రభుత్వ విధానం మాదిరిగా కాకుండా మౌనంగా ఉండని మరొక ఇటలీ ఉందని అన్నారు. అసాధారణమైన ఊచకోత, క్రూరమైన, అను చితమైన ప్రతిచర్య జరిగినప్పటికీ ఇటాలియన్ ప్రభుత్వం స్పందించడం లేదని ట్యునీషియా ప్రదర్శనకారుడు ఒకరు ఆందోళన వ్యక్తం చేశారు.

## మోడీ హయాంలో రాజ్యాంగ సంస్థల హైజాక్



పాట్నా : ప్రధాని మోడీ ప్రభుత్వంలో రాజ్యాంగ సంస్థలు హైజాక్ అయ్యాయని ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ వ్యాఖ్యానించారు. మోడీ ప్రభుత్వం ఎన్నికల సంఘం (ఈసీ) వంటి రాజ్యాంగ సంస్థలను హైజాక్ చేస్తోందని, ఎన్నికల తేదీలు ప్రకటించకముందే అధికార బీజేపీ ఎన్నికల షెడ్యూల్ గురించి ఎలా తెలుసుకుంటుందని అన్నారు. "2014లో కేంద్రంలో మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని రాజ్యాంగ సంస్థలూ హైజాక్‌కు గురయ్యాయి. ఎన్నికల తేదీలను ఈసీ ప్రకటించడడానికి ముందే బీజేపీ ఐటీ సెల్ తెలుసుకుంటోంది. ఇలా చాలా పరిణామాలను గమనించాం" అని అన్నారు. రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాల్సిన అవసరమున్నదని, వాటిపై ప్రభావం పడితే ప్రజలు ఎలా న్యాయం ఆశించగలరని ప్రశ్నించారు. 2020లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నిష్పక్షపాతంగా, న్యాయంగా జరగలేదని విమర్శించారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వుందని అన్నారు. సాయంత్రానికి ఓట్ల లెక్కింపు ఆగిపోయిందని, సమర్థించుకునేందుకు ఈసీ మూడు మీడియా సమావేశాలను నిర్వహించిందని చెప్పారు. రాత్రిపూట తిరిగి లెక్కింపు ఎందుకు ప్రారంభించారని, విజేతలుగా ప్రకటించబడిన మహాఘట్‌బంధన్ అభ్యర్థులు తర్వాత ఓడిపోయినట్టుగా వెల్లడించారని, వీటికి ఈసీ సమాధానమివ్వాల్సి ఉన్నదని తేజస్వీయాదవ్ పునరుద్ఘాటించారు. మహారాష్ట్ర ఎన్నికలపై ఇండియా బ్లాక్ నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యలకు మద్దతు ప్రకటిస్తున్నానని అన్నారు.

## గ్రెటా థన్‌బర్గ్ నేతృత్వంలోని మానవత' నౌకను అడ్డుకుంటాం

ప్రముఖ పర్యావరణ కార్యకర్త గ్రెటా థన్‌బర్గ్ నేతృత్వంలో పాలస్తీనా వాసులకు మానవతా సహాయం అందించేందుకు వస్తున్న నౌకను అడ్డుకుంటామని ఇజ్రాయిల్ రక్షణమంత్రి ఇజ్రాయిల్ కాట్జ్ ఆదివారం ప్రకటించారు.

ఇజ్రాయిల్ అమానుష దాడులతో పాలస్తీనాలో నెలకొన్న మానవతా సంక్షోభంపై ప్రపంచానికి అవగాహన కల్పించడం, ఇజ్రాయిల్ సముద్ర దిగ్బంధనాన్ని ఛేదించి మానవతా సహాయం అందించడం లక్ష్యంగా ఈ



నౌక గాజా బయల్దేరింది. గ్రెటాతోపాటు పాలస్తీనా సంతతికి చెందిన ఫ్రెంచ్ యూరోపియన్ పార్లమెంట్ సభ్యురాలు రీమా హసన్‌సహా 12మంది కార్యకర్తలు ఫ్రీడమ్ ఫ్లోటిల్లా ఆధ్వర్యాన ఈ నెల 1న ఇటాలియన్ ఓడరేవు కాటానియా నుంచి మాడ్లీన్ నౌకలో బయల్దేరారు. ఆదివారం నాటికి గాజా ప్రాదేశిక జలాల్లోకి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తమ దాడులను వ్యతిరేకిస్తున్నందున ఇప్పటికే ఇజ్రాయిల్ రీమా హసన్‌ను బహిష్కరించింది. గత నెలలో ఫ్రీడమ్ ఫ్లోటిల్లా ఆధ్వర్యాన సహాయం అందించేందుకు వస్తున్న నౌకపై రెండు డ్రోన్లు దాడి చేయడంతో ఆ ఓడ ముందు భాగం దెబ్బతింది.

ఇజ్రాయిల్ దాడి చేసినట్టు అప్పట్లో ఉద్యమకారుల బృందం విమర్శించింది.

## భద్రతా ఏర్పాట్లకు సమయం లేదు

బెంగళూరు : రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) విజయ వేడుకల్లో జరిగిన పొరపాట్లపై పోలీసులకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య నిందారోపణలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా విధాన సౌధ డీసీపీ విడుదల చేసిన లేఖతో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. విధానసౌధ ఆవరణలో అధికంగా జనం గుమిగూడతారని, సమయం లేకపోవడం, భద్రతా సిబ్బంది కొరత వంటి



సమస్యలను ప్రభుత్వం దృష్టికి పోలీసులు తీసుకెళ్లినట్లు లేఖలో స్పష్టమైంది. విధాన సౌధ వేడుకలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగలేదన్నది నిజమే అయినప్పటికీ రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన విధానసౌధలో బహిరంగ కార్యక్రమం నిర్వహించడం, జూన్ 4 ఉదయం విక్టరీ పరేడ్ ఉంటుందని ఏకపక్షంగా ప్రకటించడంతో లక్షలాది మంది వీధుల్లోకి వచ్చారని, చివరికి అది చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాటకు దారితీసిందని పోలీసుల వాదన. ఆర్‌సీబీ జట్టు ఐపీఎల్ ఫైనల్స్‌లో గెలిస్తే వారికి సన్మానం చేయడంపై అభిప్రాయాన్ని కోరుతూ.. జూన్ 3న విధాన సౌధ డీసీపీకి పరిపాలనా సంస్కరణలశాఖ (డీపీఏఆర్) లేఖ రాసింది. జూన్ 4న ఈ లేఖపై విధాన సౌధ డీసీపీ ఎంఎన్ కరిబసవగౌడ స్పందించారు. ఈ కార్యక్రమానికి లక్షలాది మంది ఆర్‌సీబీ అభిమానులు గుమిగూడుతారని, విధాన సౌధ డివిజన్‌లో భద్రతా సిబ్బంది కొరత ఉన్నందున బందోబస్తు చేయడం సమస్యగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బయట నుంచి ఎక్కువ మంది సిబ్బందిని మోహరించడం, శాంతిభద్రతలు, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయపరచడానికి సమయం లేదని తెలిపారు. విధానసౌధలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఎక్కువ సమయం అవసరమని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి పోలీసులు కట్టుబడి ఉంటారని అన్నారు. సన్నాహాలు చేయడానికి తగినంత సమయం లేదని చెబుతూ, వేడుకలను జూన్ 8 (ఆదివారం)కి వాయిదా వేయాలని సూచించారని పలువురు అధికారులు తెలిపారు. వారి సూచనను తోసిపుచ్చారని సమాచారం.

## ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ: దేశరాజధాని ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. నగరంలోని కోడి కాలనీ ప్రాంతంలోని దిల్షాద్ గార్డెన్‌లో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారని అగ్నిమాపక శాఖ అధికారి ఒకరు తెలిపారు. రాత్రి 11.32 గంటలకు తమకు ప్రమాదం గురించి కాల్ వచ్చిందని, వెంటనే బృందాలను అక్కడికి పంపామని అగ్నిమాపక అధికారి అనుప్ సింగ్ తెలిపారు. "మేము వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి మంటలను అదుపులోకి తెచ్చాము. ఈ ప్రమాదంలో రెండు ఈ-రిక్షాలు, కొన్ని మోటార్ సైకిళ్ళు పూర్తిగా కాలిపోయాయి. దురదృష్టవశాత్తు ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులు కూడా ప్రాణాలు కోల్పోయారు" అని సింగ్ చెప్పారు. మృతులను 24 ఏళ్ల వ్యక్తి, 60 ఏళ్ల వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఈ-రిక్షాలను ఛార్జ్ చేయడం వల్ల మంటలు చెలరేగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కిక్కిరిసిపోయిన ముంబై లోకల్ ట్రైన్.. జారిపడి ఐదుగురు మృతి

రైలులో నుంచి జారీ పడి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం ముంబయి లోకల్ ట్రైన్ లో చోటుచేసుకుంది. సోమవారం ముంబయి లోకల్ ట్రైన్‌లో ప్రయాణికులు కిక్కిరిసిపోవడంతో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ముంబైలో రద్దీగా ఉన్న లోకల్ రైలు నుండి పడి ఐదుగురు ప్రయాణికులు మరణించారని రైల్వే అధికారులు తెలిపారు. పుష్పక్ ఎక్స్‌ప్రెస్, కసారా ??లోకల్ ఒకదానికొకటి దాటుతున్న సమయంలో ముంబ్రా-దివా రైల్వే స్టేషన్ల మధ్య ఈ సంఘటన జరిగింది. రద్దీ కారణంగా పలువురు ప్రయాణికులు జారీ పట్టాలపై పడటంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా మరికొంత మందికి గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చక్కని ఆరోగ్యం



## చక్కెర ఎక్కువగా తింటున్నారా..?

ఎక్కువ గా చక్కెర తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని మనలో చాలా మందికి తెలుసు. అయితే ఇది చర్మాన్ని దెబ్బతీసి, వయసు పెరిగినట్లుగా కనిపించేలా చేస్తుందని చాలా మందికి తెలియదు. చక్కెర ఎక్కువగా తినడం వల్ల సాధారణంగా బరువు పెరగడం, మధుమేహం, దంత సమస్యలు వంటివి వస్తాయి. కానీ దీని వల్ల మన చర్మం ఎలా ప్రభావితం అవుతుంది, ముసలితనం త్వరగా ఎందుకు వస్తుందో చాలా మందికి అవగాహన ఉండకపోవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ సమస్య చాలా ముఖ్యమైనది. ఈ విషయంపై పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. అధిక చక్కెర తినడం వల్ల శరీరంలో గ్లైకేషన్ అనే ప్రక్రియ జరుగుతుంది. ఈ ప్రక్రియలో చక్కెర అణువులు చర్మాన్ని బలంగా సాగే గుణంతో ఉంచే కొలాజెన్, ఎలాస్టిన్ అనే ముఖ్యమైన ప్రోటీన్లను దెబ్బతీస్తాయి. దీని వల్ల చర్మం తన మృదుత్వాన్ని, బిగుతును కోల్పోయి వదులైపోతుంది. ఫలితంగా ముడతలు ఏర్పడతాయి.కొలాజెన్, ఎలాస్టిన్ వంటి ప్రోటీన్లు ఈ ప్రక్రియ వల్ల పాడైపోయి చర్మంలోని సహజమైన సాగే గుణం తగ్గిపోతుంది. ఈ కారణంగా ఎక్కువ చక్కెర తీసుకోవడం వల్ల చర్మం త్వరగా ముడతలు, సాగిపోవడం వంటి వృద్ధాప్య లక్షణాలను చూపుతుంది.అధిక చక్కెర తినడం అనేది ఇష్టమైన అలవాటు అయినప్పటికీ.. ఎక్కువ కాలం దీన్ని కొనసాగిస్తే అనేక సమస్యలకు దారితీస్తుంది. అధిక చక్కెర వల్ల శరీరంలో వాపు వస్తుంది. ఇది చర్మం ఎర్రబడటం, రంగు తేడా రావడం, మచ్చలు, కొన్నిసార్లు మొటిమలు, ఇతర చర్మ సమస్యలకు కారణం అవుతుంది. దీని వల్ల చర్మం తన సహజమైన నిగారింపును కోల్పోవడం మొదలు పెడుతుంది. అలాగే ఎక్కువ చక్కెర తీసుకోవడంతో ఖఎ కిరణాల వల్ల చర్మానికి జరిగే నష్టం మరింత పెరుగుతుంది. దీని ఫలితంగా చర్మంపై నల్ల మచ్చలు ఏర్పడతాయి.. సహజ ప్రకాశం తగ్గిపోతుంది.యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే బెర్రీలు, నట్స్, ఆకుపచ్చ కూరగాయలను ఆహారంలో చేర్చుకోవడం చాలా అవసరం. వీటితో పాటు రోజంతా తగినంత నీళ్లు తాగడం ముఖ్యం, ఇది చర్మాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. అలాగే సూర్యరశ్మి నుండి చర్మాన్ని కాపాడుకోవడానికి సన్ స్క్రీన్ ను తప్పకుండా ఉపయోగించాలి. చక్కెర ఎక్కువగా తీసుకోవడం కేవలం ఆరోగ్యానికి హానికరం కాదు.. చర్మం మీద కూడా దీర్ఘకాలికంగా చెడు ప్రభావాలను చూపుతుంది. అందువల్ల చక్కెర బదులు పూర్తి ధాన్యాలు, పండ్లు, పప్పులు వంటి సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారాలను తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ అలవాట్లు ఆరోగ్యకరమైన, కాంతివంతమైన చర్మానికి దోహదపడతాయి.

## ఖర్జూరం, పాలు కలిపి తీసుకుంటున్నారా..?



పిల్లల నుంచి పెద్దల వరకు పాలు అందరికీ ఆరోగ్యకరమైన ఆహారం. పాల ఉత్పత్తులు మన రోజూ వారి ఆహార పదార్థాలలో విరివిగా వాడుతుంటాం. మన శరీరానికి కావాల్సిన ప్రోటీన్స్, కాల్షియం, పొటాషియం, ఫాస్పరస్?, పాలలో పుష్కలంగా లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. కొవ్వు ఎక్కువగా ఉన్నప్పటికీ పాలలోని బయో యాక్టివ్ పదార్థం బాడీలో కొవ్వును కరిగేలా చేస్తుంది. పాలు రోజూ తాగడం వల్ల ఎముకల్లో పగుళ్లు వచ్చే ప్రమాదం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో ఎముకలు బలంగా, దృఢంగా ఉండాలంటే కాల్షియం తప్పనిసరిగా అవసరం. అంతేకాదు.. దంతాలు ఆరోగ్యంగా ఉండేందుకు కూడా కాల్షియం తప్పనిసరి. వయసుకు తగినట్లుగా కండరాలు కదలడానికి, ఎముకల సాంద్రతను, వాటిలో బలాన్ని కాపాడడంలోనూ కాల్షియం కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా మీ మెదడు నుంచి శరీరంలోని ప్రతి భాగానికి సందేశాలను తీసుకువెళ్లడానికి నరాలకు కాల్షియం అవసరం. రక్త నాళాలు మీ శరీరం అంతటా రక్తాన్ని తరలించడంలో కాల్షియం సహాయపడుతుంది, మీ శరీరంలోని అనేక విధులను ప్రభావితం చేసే హార్మోన్లను విడుదల చేయడంలో కాల్షియం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కాల్షియం సమృద్ధిగా లభించే ఆహార పదార్థాలేంటో తెలుసుకోవటం తప్పనిసరి అంటున్నాన్నారు ఆరోగ్య నిపుణులు. పాలు, ఖర్జూరంలో కాల్షియం, ఐరన్ ఎక్కువగా ఉంటుంది. ఈ రెండింటిని కలిపి తీసుకుంటే శరీరానికి పోషకాలు అందుతాయని చెబుతున్నారు. మీరు తరచుగా జీర్ణ సమస్యతో బాధపడుతుంటే, రాత్రి పడుకునే ముందు ఖర్జూరం పాలు తాగండి. దీంతో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. డతాయి. ఖర్జూరం పాలు తాగడం వల్ల నిద్రలేమికి చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. ఖర్జూరంలో ఐరన్, విటమిన్ సి, డి, యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి చర్మాన్ని కాంతివంతం చేస్తాయి. జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి. బరువు పెరగాలనుకునే వారు ఖర్జూరాలను పాలలో నానబెట్టి, రాత్రి పడుకునే ముందు తాగడం మంచిది. ఖర్జూరంలో కేలరీలు, పోషకాలు అధికంగా ఉంటాయి, ఇవి బరువు పెరగడానికి తోడ్పడతాయి. పాలలో ఖర్జూరం కలపడం వల్ల కండరాలకు మంచి పోషకాలు అందుతాయి. ఖర్జూరంలో ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ డ్రింక్ కండరాల నిర్మాణానికి, దృఢంగా ఉండటానికి సహాయపడుతాయి. బిపిని నియంత్రించడానికి పాలలో ఖర్జూరం కలిపి తాగండి. ఎందుకంటే వాటిలో మంచి పొటాషియం ఉంటుంది.

## నేరేడు ఆకులతో ఆరోగ్య ప్రయోజనాలు



నేరేడు పండ్లు మాత్రమే కాదు.. ఈ చెట్టు ఆకులు కూడా ఎన్నోరకాల ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంటాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నేరేడు ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయని చెబుతున్నారు. ఇవి అనేక వ్యాధులను నివారించడంలో అద్భుతంగా పనిచేస్తాయని అంటున్నారు. నేరేడు ఆకులతో అనేక రకాల అనారోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. నేరేడు చెట్టు ఆకులు, బెరడు, కాయలు ఇలా మొత్తం అన్నీ మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఉపయోగపడతాయని అంటున్నారు. నేరేడు ఆకుల ద్వారా చాలా రకాల వ్యాధులను తగ్గించవచ్చు అంటున్నారు. మధుమేహం బాధితులకు నేరేడు ఆకులు వరంగా చెబుతున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. నేరేడు ఆకుల్లో ఉండే ఔషధ గుణాలు రక్తంలో చక్కెర నెమ్మదిగా విడుదల అయ్యేలా చేస్తాయి. దీంతో క్రమంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. నేరేడు ఆకుల నుంచి రసం తీసి పావు టీస్పూన్ చొప్పున భోజనానికి ముందు తీసుకున్నట్టయితే మంచి ఫలితం ఉంటుంది. లేదంటే, ఈ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు భోజనానికి అరగంట ముందు ఒక కప్పు మోతాదులో తీసుకుంటూ ఉంటే.. మీ బ్లడ్ షుగర్ అదుపులో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి నేరేడు ఆకులతో ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు. నేరేడు ఆకుల్లో ఉండే సమ్మేళనాలు జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. తరచూ విరేచనాల సమస్యతో బాధపడేవారు నేరేడు ఆకుల కషాయాన్ని తాగితే ఉపశమనం పొందుతారు. కాలేయం పనితనం మెరుగుపడడానికి కూడా నేరేడు ఆకుల కషాయం ఎంతో మేలు చేస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. జ్వరం నుంచి ఉపశమనం పొందడానికి కూడా ఈ ఆకులు సహాయపడతాయి. నేరేడు ఆకుల రసంలో ధనియాలు వేసి తీసుకున్నట్లయితే జ్వరం తగ్గిపోతుంది. అధిక బరువుతో బాధపడేవారికి కూడా నేరేడు ఆకులు ఉపయోగపడతాయి. నేరేడు ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నోరును ఆరోగ్యంగా ఉంచుతాయి. నేరేడు ఆకులను నేరుగా నమిలి తింటుండాలి. దీంతో నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. నేరేడు ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి.

## లవంగం ఆరోగ్య ప్రయోజనాలు..!



లవంగంలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. రోజు ఒక లవంగం నమలడం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అందుకే లవంగాలని పోషకాల పవర్‌హౌజ్ అని కూడా అంటారు. ఇందులో పవర్ ఫుల్ యాంటీ ఆక్సిడెంట్స్, యూజీనాల్ ఉంటాయి. ఇది ఓ రకమైన యాంటీ ఆక్సిడెంట్, ఇది శరీరాన్ని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడేందుకు హెల్ప్ చేస్తుంది. లవంగంలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. రోజు ఒక లవంగం నమలడం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అందుకే లవంగాలని పోషకాల పవర్‌హౌజ్ అని కూడా అంటారు. ఇందులో పవర్ ఫుల్ యాంటీ ఆక్సిడెంట్స్, యూజీనాల్ ఉంటాయి. ఇది ఓ రకమైన యాంటీ ఆక్సిడెంట్, ఇది శరీరాన్ని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడేందుకు హెల్ప్ చేస్తుంది. లవంగాలు నోటి పూత, గొంతు వాపులతో కూడా పోరాడుతుంది. రోజూ లవంగం తీసుకుంటే కీళ్ళనొప్పులు, ఆర్థరైటిస్ గణనీయంగా తగ్గుతాయి. క్రమం తప్పకుండా లవంగాలు తీసుకోవడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి.

లవంగం నమలడం వల్ల గొంతు నొప్పి తగ్గుతుంది. లవంగంలో ఉన్నటువంటి ఔషధ గుణాల వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. కాలేయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఖాళీ కడుపుతో లవంగం నమలడం వలన రక్తపోటు నియంత్రణలో ఉంచుకునేందుకు సహాయపడుతుంది. లవంగాలను ఖాళీ కడుపుతో తీసుకోవడం వలన ఇన్‌ఫెక్షన్ల నుండి పోరాడే శక్తి లభిస్తుంది, రోగ నిరోధక శక్తి లభిస్తుంది. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్ లక్షణాలు లవంగాల్లో అధికంగా ఉండటం వలన ఓరల్ హెల్త్ మెరుగవుతుంది. లవంగాల్లో సంప్రాదాయమైన ఔషధ గుణాలున్నాయి. దీని వలన పంటి నొప్పి,ఓరల్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. లవంగాల్లో జీర్ణ శక్తి పెంచే ఎంజైమ్స్ ఉంటాయి, దీని వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. లవంగాలలో ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి, కె ఉన్నాయి. మాంగనీస్ మెదడు పనితీరును పెంచుతుంది మరియు ఎముకలు గట్టి పడటానికి ఉపయోగపడుతుంది. లవంగాలలో యాంటీమైక్రోబియల్ లక్షణాలు తిమ్మిర్లు, అలసట, అతిసారము వంటి రుగ్మతలకు కారణమైన బ్యాక్టీరియా పెరుగుదలను నియంత్రించడంలో సహాయపడుతుంది. లవంగం నూనె చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికీ బాగా పనిచేస్తుంది. లవంగాలలో ఉన్న యాంటీబ్యాక్టీరియల్ లక్షణాలు అంటువ్యాధులకు కారణమైన బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుంటుంది. లవంగం నూనె బ్రాంకైటిస్, ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యలను, జలుబు, దగ్గు వంటి వాటిని తగ్గిస్తుంది. లవంగంలో శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉంటాయి. ఇందులో యుగెనల్ ఉంటుంది. ఇది మంట సమస్యను తగ్గిస్తుంది. ఇది క్రమంగా ప్రాణాంతక వ్యాధుల నుంచి దూరంగా ఉంచుతుంది. లవంగాలని తీసుకుంటే ఆర్థరైటీస్, గుండె సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, పంటి నొప్పి, కడుపుపూతల వంటి సమస్యలను నివారిస్తాయి. లవంగం నూనె శరీరం జీవక్రియను ప్రభావితం చేసి శరీర ఉష్ణోగ్రత తగ్గించి రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది.

## బరువు తగ్గాలనుకుంటున్నారా?



కాఫీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇష్టపడతారు. కాఫీ శరీరానికి సహజమైన శక్తిని అందిస్తుంది. అలాగే, ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. తియ్యని కాఫీ తాగడం అనేది మీ దినచర్యలో మీరు చేసే ఆరోగ్యకరమైన మార్పు. మీ రోజువారీ ఆహారంలో తీయని కాఫీని చేర్చుకోవటం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కాఫీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇష్టపడతారు. కాఫీ శరీరానికి సహజమైన శక్తిని అందిస్తుంది.

అలాగే, ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. తియ్యని కాఫీ తాగడం అనేది మీ దినచర్యలో మీరు చేసే ఆరోగ్యకరమైన మార్పు. మీ రోజువారీ ఆహారంలో తీయని కాఫీని చేర్చుకోవటం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే, కాఫీ మీకు ఉత్తమ ఎంపిక. తీయని కాఫీ తాగడం ద్వారా మీ బరువును అదుపులో ఉంచుకోవచ్చు. అలాగే, కాఫీలో ఉండే కెఫిన్ జీవక్రియను పెంచడానికి, కొవ్వును కాల్చడానికి సహాయపడుతుంది. కెఫీన్ మీ హృదయ స్పందన రేటు, శక్తి వ్యయాన్ని తాత్కాలికంగా పెంచుతుంది. రోజంతా ఎక్కువ కేలరీలను బర్న్ చేయడంలో మీకు సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్ల ప్రధాన వనరులలో కాఫీ ఒకటి. క్యాన్సర్, గుండె జబ్బులు, అకాల వృద్ధాప్యంతో సహా అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్, సెల్-డ్యామేజింగ్ మాలిక్యూల్స్ హానికరమైన ప్రభావాలతో పోరాడటానికి యాంటీఆక్సిడెంట్లు శరీరానికి సహాయపడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు కొన్ని వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగలవు. అలాగే, తియ్యని కాఫీ మీ శరీరం మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. తగిన మోతాదులో కాఫీ తాగితే గుండె సమస్యలు, డయాబెటీస్, స్ట్రోక్స్ తదితర సమస్యల నుంచి రక్షణ లభిస్తుంది. చర్మ, ప్రోస్టేట్ వంటి క్యాన్సర్లు రాకుండా కాపాడుతాయి. రోజూ జరిగే కొన్ని విషయాలు మనల్ని బాగా అలసిపోయేలా చేస్తాయి. ఇది మానసిక అలసట, ఒత్తిడికి కారణమవుతుంది. తీయని కాఫీ తాగడం వల్ల మన మానసిక స్థితి మెరుగుపడుతుందని అంటారు. కాఫీలోని కెఫిన్ మన మెదడులో డోపమైన్, సెరోటోనిన్ వంటి హార్మోన్లను విడుదల చేయడానికి సహాయపడుతుంది. కాఫీ సువాసన, దాని రుచి మన మనస్సు శ్రేయస్సుకు సహాయపడుతుంది. రోజుకు రెండు లేదా మూడు కప్పుల కాఫీ తాగేవారు ఎక్కువకాలం జీవిస్తారని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. కాఫీ అలవాటు డిప్రెషన్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లకు అద్భుతమైన మూలం. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. హార్ట్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## తులసి ఆకులు నములుతున్నారా..?



తులసి మన సంస్కృతిలో ఎంతో పవిత్రమైన మొక్క. ఈ మొక్కను పూజిస్తారు. ఆయుర్వేద వైద్యం ప్రకారం కూడా తులసి చాలా ఔషధ గుణాలు కలిగిన మొక్కగా గుర్తింపు పొందింది. తులసి ఆకుల్ని టీగా, కషాయం రూపంలో తీసుకుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో కొందరు నేరుగా తులసి ఆకులు నమలడం గురించి చర్చిస్తారు.

ఇది మన ఆరోగ్యానికి మంచిదా..? తులసి ఆకుల్లో ఉండే రసాయనాలు పళ్ల మీద చెడు ప్రభావం చూపవచ్చు. ముఖ్యంగా తులసి ఆకులలో ఉండే ఆర్సెనిక్ లాంటి పదార్థాలు పళ్ల మెత్తని పొర ఎనామెల్ ని నెమ్మదిగా దెబ్బతీస్తాయి. అందువల్ల తులసి ఆకులను మెల్లగా నమలడం వల్ల పళ్లకు నష్టం కలుగుతుంది. చాలా కాలం ఇలా చేస్తే.. పళ్లలో నొప్పి, పాడవడం లేదా సున్నితత్వం లాంటి సమస్యలు రావచ్చు. అలాగే తులసి ఆకులపై ఉండే తక్కువ ఆమ్ల గుణం వల్ల నోటిలో అలసట, ఎర్రటి మచ్చలు ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇవి చర్మ సున్నితత్వం ఎక్కువ ఉన్న వారికి మరింత ఇబ్బంది కలిగిస్తాయి. అందుకే వైద్యులు తులసి ఆకులను నేరుగా నమలకూడదని.. వాటి రసాన్ని నీటిలో ఉడకబెట్టి తీసుకోవాలని సూచిస్తారు. హిందూ సంప్రదాయంలో తులసి మొక్క దేవతల ప్రత్యక్ష రూపంగా భావిస్తారు. అందుకే ఈ మొక్కను ఎంతో గౌరవంగా పవిత్రంగా చూసుకుంటారు. ఈ నమ్మకం ప్రకారం తులసి ఆకులను చేతులతో జాగ్రత్తగా తీసుకోవాలి.. పళ్లతో కట్ చేయడం అనారోగ్యకరంగా, పవిత్రతకు విరుద్ధంగా భావిస్తారు. కొన్ని వేద గ్రంథాలలో ఈ విషయాన్ని స్పష్టం చేస్తూ తులసి ఆకులను పళ్లతో నమలడం ఆపేయాలని చెబుతారు. ఈ పద్ధతి పాటించకపోతే చెడు శక్తులు కలిగే అవకాశం ఉంది అని నమ్మకం ఉంది. అందుకే తులసి ఆకులను ముందుగా నీటిలో మరిగించి.. కషాయం లేదా టీ తయారు చేసి తీసుకోవడం ఎక్కువ మంది ఇష్టపడతారు.మీరు తులసి ఆకులను ఆరోగ్యకరంగా ఉపయోగించాలనుకుంటే.. ఉదయం ఖాళీ కడుపుతో నీటిలో తులసి ఆకులను కొద్దిగా ఉడకబెట్టి ఆ నీటిని తాగడం మంచిది. దీనికి కొద్దిగా తేనె లేదా అల్లం చేర్చి తీసుకుంటే మరింత రుచికరంగా ఆరోగ్యకరంగా ఉంటుంది. ఈ విధంగా తీసుకుంటే.. తులసిలోని వైద్య ప్రయోజనాలను పూర్తిగా పొందవచ్చు.

# సినిమా



## చిరు ఫ్యాన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వబోతున్న అనీల్ రావిపూడి

మెగాస్టార్ చిరంజీవి కుర్ర హీరోలతో పోటీ పడుతూ సినిమాలు చేస్తున్నారు. ఆయన ఇటీవల విశ్వంభర చిత్ర షూటింగ్ పూర్తి చేసి ఇప్పుడు అనీల్ రావిపూడి దర్శకత్వంలో చేస్తున్నాడు. డైరెక్టర్ వశిష్టతో చేసిన విశ్వంభర చిత్రం సోషియో ఫాంటసీ సినిమాగా తెరకెక్కుతుంది . ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా, కీరవాణి విశ్వంభరకు సంగీతం అందిస్తున్నాడు.అయితే విశ్వంభర సినిమాపై ఇప్పటి వరకు ఎటువంటి అప్ డేట్ రాలేదు. కాని ఇటీవల మొదలైన అనిల్ రావిపూడి సినిమా మాత్రం పరుగులు పెడుతోంది. ఇక ఈసినిమా స్టార్ట్ అయిన అప్పటి నుంచి నిత్యం ఏదో ఒక వార్త టాలీవుడ్‌లో హల్‌చల్ చేస్తూనే ఉంది. ఈ మూవీ ఇప్పటికే తొలి షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్టు తెలుస్తుండగా, మరి కొద్ది రోజులలో రెండో షెడ్యూల్ మొదలు పెట్టనున్నారట. చిరంజీవి కెరీర్లో 157వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్లో చిరంజీవి డ్యూయల్ రోల్ లో కనిపించనున్నారనే వార్త ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అయింది. రెండు పాత్రలలో ఒక పాత్ర వింటేజ్ చిరంజీవిని గుర్తు చేసేలా ఉంటుందని, మరో పాత్ర ఫుల్ యాక్షన్ మోడ్‌లో ఉంటుందట. అయితే దీనిపై మూవీ టీమ్ నుంచి ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. కాని టాలీవుడ్ సర్కిల్ లో మాత్రం ఈ రూమర్ షికారు చేస్తోంది.ఇప్పుడు నయనతార , చిరంజీవిపై ఫ్యామిలీ సీన్స్ చిత్రీకరిస్తున్నాడట అనీల్ రావిపూడి. వారిద్దరి మధ్య వచ్చే కామెడీ సీన్స్ చాలా బాగా వచ్చాయని అంటున్నారు. ఈ సీన్స్ సినిమాకి హైలైట్ అవుతాయని అంటున్నారు. ఈ సినిమాను సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరంజీవి గత సినిమాలన్నీ యాక్షన్ డ్రామాలు కాగా, ఈసారి ప్యూర్ కామెడీ ఎంటర్‌టైనర్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ తో పాటు, కామన్ ఆడియన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మెగా157 సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, ఆయన ఈ మూవీ కోసం అద్భుతమైన బాణీలు రూపొందిస్తున్నట్టు తెలుస్తుంది.



## ఓటీటీలో ఆకట్టుకుంటున్న రీతూ వర్మ తొలి వెబ్ సిరీస్

బ్యూటిఫుల్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ రీతూ వర్మ నటించిన తొలి వెబ్ సిరీస్ 'దేవిక అండ్ డాని. 'శ్రీకారం' ఫేమ్ బి. కిశోర్ ఈ సిరీస్ కి దర్శకత్వం వహించగా, సూర్య వశిష్ట, శివ కందుకూరి హీరోలుగా నటించారు. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ కామెడీ, హారర్ వెబ్ సిరీస్ ప్రస్తుతం జియో హాట్ స్టార్ స్ట్రీమింగ్ అవుతుంది. రీతు వర్మ ఓటీటీ లో డెబ్యూ , పల్లెటూరి అమ్మాయి గా క్యారెక్టర్ కి చాలా బాగా సెట్ అయింది అందంగా ఉంది , టీచర్ గా ప్రాబ్లం వస్తే ఎదిరించే అమ్మాయి లాగా బాగా చేసింది. సూర్య వశిష్ఠ స్క్రీన్ ప్రెజెన్స్ బాగుంది , శివ కందుకూరి పల్లెటూరి అబ్బాయి గా బాగా సెట్ అయ్యాడు. సుబ్బరాజు నీ పల్లెటూరి క్యారెక్టర్ లో కొత్తగా అనిపించాడు. చాలా రోజుల తర్వాత కోవై సరళ గారు ఒక మంచి పాత్రలో కనిచించారు... సిరీస్ కి ఫ్రెష్ ఫీలింగ్ అనిపించింది.




## గోపీచంద్ మలినేనితో మరోసారి చేతులు కలిపిన బాలకృష్ణ

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ రెండు రోజుల్లో తన 65వ పుట్టినరోజును జరుపుకోబోతున్నాడు. ఈ క్రమంలోనే ఆయన బర్త్‌డే సందర్భంగా వరుస అప్‌డేట్‌లు రాబోతున్నాయి. ఇప్పటికే అఖండ 2 టీజర్‌ను ప్రకటించిన చిత్రయూనిట్ తాజాగా మరో అప్డేట్‌ను ప్రకటించారు. తనకు వీరసింహారెడ్డి లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య తన తదుపరి సినిమాను చేయనున్నాడు.





## షూటింగ్ పూర్తిచేసుకున్న కార్తీ 'సర్దార్ 2'

తమిళ నటుడు కార్తీ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రాలలో సర్దార్ ఒకటి. పీఎస్ మిత్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం తమిళంతో పాటు తెలుగులోనూ రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమాకు తాజాగా సీక్వెల్‌ను రాబోతున్న విషయం తెలిసిందే. పీఎస్ మిత్రన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మాళవిక మోహనన్ కథానాయకగా నటిస్తుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా షూటింగ్ తాజాగా కంప్లీట్ చేసుకున్నట్లు కార్తీ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. థాయిలాండ్‌లోని హావా హిన్ ఎయిర్‌పోర్ట్‌లో చిత్రయూనిట్‌తో కేక్ కట్ చేస్తూ.. సర్ధార్ 2 షూటింగ్ పూర్తయినట్లు తెలిపాడు. 'సర్దార్ 2' సినిమాకు యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. పార్ట్ 1కు జీవీ ప్రకాష్ కుమార్ సంగీత దర్శకుడిగా పని చేయగా, సీక్వెల్‌కు యువన్ శంకర్ రాజాను తీసుకోవడం సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతోంది. అంతేకాకుండా, ఈ సీక్వెల్‌లో స్టార్ నటుడు ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటించబోతున్నారు. 'సర్దార్ 2' చిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై లక్ష్మణ్ కుమార్, ఇషాన్ సక్సేనా నిర్మిస్తున్నారు.

## కన్నప్ప ఓటీటీ గురించి మంచి విష్ణు క్లారిటీ

ప్రస్తుతం తెలుగు సినిమా వ్యవహారాలు దాదాపు ఓటీటీ సంస్థల చేతుల్లోకి వెళ్లిపోయాయి. మూవీని ఏ తేదీన థియేటర్లలో విడుదల చేయాలనేది వారే నిర్ణయిస్తున్నారు. పాన్ ఇండియా మూవీస్‌కి పర్లేదు గానీ చాలామంది చిన్న, మీడియం బడ్జెట్ పెట్టే నిర్మాతలు.. తమ చిత్రాల్ని పూర్తి చేసినా సరే రిలీజ్ చేయలేకపోతున్నారు. ఈ క్రమంలోనే మంచు విష్ణు 'కన్నప్ప' ఓటీటీ గురించి పలు రకాల రూమర్స్ వినిపిస్తున్నాయి. వాటి గురించి అడగ్గా.. విష్ణు తాజా ఇంటర్వ్యూలో సమాధానమిచ్చాడు. 'కన్నప్ప' ఓటీటీ డీల్ కుదిరిందా? అని అడగ్గా.. 'వాళ్లు ఓ ఫిగర్ చెప్పారు అది నాకు నచ్చలేదు. హిట్ అయ్యాక అమ్మితే ఎంత ఇస్తారని అడిగాను. అప్పుడు వాళ్లు చెప్పిన ఫిగర్ నాకు నచ్చింది. డబ్బులు రెడీ చేస్కోండి. విడుదలయ్యాక వస్తాను అని చెప్పాను' అని విష్ణు చెప్పుకొచ్చాడు. ఇతడి కాన్ఫిడెన్స్ చూస్తుంటే సినిమాపై చాలా నమ్మకంతోనే ఉన్నాడనిపిస్తుంది. చూడాలి మరి ఫలితం ఎలా వస్తుందో? మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'. గత చిత్రాలు సరిగా ఆడకపోవడంతో చాన్నాళ్ల పాటు గ్యాప్ తీసుకుని ఈ సినిమా చేశాడు. భారీ బడ్జెట్ పెట్టి స్వయంగా నిర్మించాడు. ఇందులో ప్రభాస్, మోహన్ లాల్, మోహన్ బాబు, అక్షయ్ కుమార్, కాజల్.. ఇలా చాలామంది స్టార్స్ కీలక పాత్రలు పోషించారు. మార్కెట్ పరంగా చూసుకుంటే దక్షిణాది స్టార్స్ చాలామంది ఉన్నారు. సినిమా హిట్ అయితే ఓటీటీల నుంచి డిమాండ్ ఉండొచ్చు. ఒకవేళ తేడా కొడితే మాత్రం అంతే సంగతులు. జూన్ 27న 'కన్నప్ప' సినిమా థియేటర్లలోకి రానుంది. చాన్నాళ్ల క్రితం తొలుత ఓ టీజర్ రిలీజ్ చేయగా.. విపరీతమైన ట్రోలింగ్ వచ్చింది. కాస్త గ్యాప్ తీసుకుని మరో టీజర్ రిలీజ్ చేయగా, నెగిటివిటీ కాస్త తగ్గింది. ప్రస్తుతం ప్రమోషన్ల బాధ్యత విష్ణునే తీసుకున్నాడు. పలు ఇంటర్వ్యూలు ఇస్తూ బిజీగా ఉన్నాడు. త్వరలో తెలుగు రాష్ట్రాల్లో ఈవెంట్ చేయబోతున్నాడు. దీనికి ప్రభాస్ కూడా హాజరవుతాడని టాక్.



# పాక్‌లో ఉగ్రవాదాన్ని పోత్సహిస్తే ప్రమోషన్లు.. లేదంటే బేడీలు




**వాషింగ్టన్:** ప్రపంచంలోనే కరుడుగట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా అగ్రనేత ఒసామా బిన్‌లాడెన్‌ను పట్టించడంలో సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ)కి సాయం చేసిన డాక్టర్ షకీల్ అఫ్రీదీపై పాకిస్థాన్ కఠిన చర్యలు తీసుకోవడాన్ని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ తీవ్రంగా తప్పుబట్టారు. షకీల్ అఫ్రీదిని విడుదల చేయాలంటూ అమెరికా చట్టసభ సభ్యుడు బ్రాడ్ షెర్మన్ చేసిన డిమాండ్ సరియైనదేనన్నారు. షకీల్ అఫ్రిదీని విడుదల చేయాలని పాకిస్థాన్ నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. ఒకవేళ అదే జరిగితే.. 9/11 నాటి ముంబయి ఉగ్రదాడుల బాధితులకు న్యాయం జరగడంలో కీలక ముందడుగు పడినట్లవుతుందన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. పహల్గాం ఉగ్రదాడి, అనంతరం భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి వివరించేందుకు శశిథరూర్ నేతృత్వంలోని అఖిలపక్ష కమిటీ.. అమెరికాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం జరిగిన సమావేశంలో బ్రాడ్ షెర్మన్.. పాకిస్థాన్ వైద్యుడి ప్రస్తావన తీసుకొచ్చారు. దీనిపై తాజాగా శశిథరూర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. " బ్రాడ్ షెర్మన్ డిమాండ్‌ను స్వాగతిస్తున్నాం. బిన్ లాడెన్‌కు పాకిస్థాన్ ఆశ్రయం కల్పించింది. ఆయన ఎక్కడ ఉన్నాడన్న సమాచారాన్ని లీక్ చేశాడన్న కారణంతో ఓ వైద్యుడిని అక్రమంగా అరెస్టు చేసి, చిత్ర హింసలు పెడుతోంది. ఒక వేళ ఆ వ్యక్తే ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే అవార్డులు, రివార్డులు వచ్చేవి." అంటూ పాక్ సైన్యాధ్యక్షుడిగా ఉన్న జనరల్ ఆసిం మునీర్‌కు.. దేశంలో అత్యున్నత సైనిక హోదా కలిగిన 'ఫీల్డ్ మార్షల్'గా పాక్ ప్రభుత్వం ఉద్యోగోన్నతి కల్పించిన విషయాన్ని పరోక్షంగా దుయ్యబట్టారు. అఫ్రీదీ పాకిస్థాన్‌కు చెందిన వైద్యుడు. లాడెన్ కుటుంబసభ్యులకు సంబంధించిన డీఎన్ఏ నమూనాలను సేకరించేందుకు సీఐఏ పోలియో టీకా కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఆయన సాయం చేశారు. ఈ క్రమంలో 2011లో అబోట్టాబాద్ మిలిటరీ కంటోన్మెంట్ శివారులోని ఓ సురక్షిత ప్రాంతంలో ఉన్న లాడెన్‌పై అమెరికా దాడి చేసి హతమార్చింది. ఇదంతా అఫ్రీదీ వల్లనేనని భావించిన పాక్ అధికారులు వెంటనే అఫ్రీదిని అరెస్టు చేశారు. 2012లో అక్కడి కోర్టు ఆయనకు 33 ఏళ్లు జైలు శిక్ష విధించింది. అప్పటి నుంచి అతడు జైల్లోనే ఉంటున్నారు.

# ప్రభుత్వ డాక్టర్‌కు ఊరట.. సీఎం జోక్యంతో తప్పిన సస్పెన్షన్ ముప్పు



**ఇంటర్నెట్ డెస్క్:** గోవా ఆరోగ్య శాఖా మంత్రి విశ్వజిత్ రాణె ఆగ్రహానికి గురైన ప్రభుత్వ డాక్టర్ రుద్రేశ్‌కు ఊరట లభించింది. సీఎం ప్రమోద్ సావంత్ జోక్యంతో ఆయనకు సస్పెన్షన్ ముప్పు తప్పింది. డా. రుద్రేశ్‌ను సస్పెండ్ చేయబోమని సీఎం ఆదివారం పేర్కొన్నారు. 'డా.రుద్రేశ్ కుట్టికార్‌ను సస్పెండ్ చేయబోమని గోవా ప్రజలకు భరోసా ఇస్తున్నాను' అని సీఎం తెలిపారు. ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం, మెడికల్ టీమ్ కట్టుబడి ఉందని అన్నారు. ప్రజల జీవితాలను కాపాడుతున్న వైద్యులు, వైద్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. డా.రుద్రేశ్ కుట్టికార్ గోవా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి విశ్వజిత్ ఆ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలకు వచ్చారు. ఓ వైద్యుడు పేషెంట్‌లకు అందుబాటులో ఉండేందుకు నిరాకరించారన్న ఫిర్యాదు అందడంతో మంత్రి ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా డా.రుద్రేశ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీరు నోటిని అదుపులో పెట్టుకోవాలి. మీరు డాక్టర్. సాధారణంగా నాకు కోపం రాదు. మీరు మాత్రం ప్రవర్తన నియంత్రించుకోవాలి. ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా పేషెంట్లతో మర్యాదగా నడుచుకోవాలి' అని అన్నారు. ఆ తరువాత ఆసుపత్రి సూపరింటెండెంట్ వైపు చూస్తూ.. 'ఆయన స్థానంలో మరో సీఎమ్ఓను నియమించండి. ఆయన సస్పెన్షన్ ఫైలుపై నేను సైన్ చేస్తాను. వెంటనే ఆయన సస్పెండ్ కావాలి. ఇలా నేను ఎప్పుడూ అమర్యాదగా మాట్లాడింది లేదు. కానీ దీన్ని మాత్రం సహించను' అని మంత్రి ఆదేశించారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విమర్శలు వెల్లువెత్తాయి. మంత్రిపై గోవా పీసీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. మంత్రి తన అధికారదర్పం ప్రదర్శించారని, ఇది తలవంపులు తెచ్చే ఘటన అని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే జోక్యం చేసుకున్న గోవా సీఎం.. డాక్టర్‌ను సస్పెండ్ చేయట్లేదని తాజాగా పేర్కొన్నారు.

# భగ్గుమన్న మణిపూర్.. ఏటీ నేత అరెస్టుతో ఉద్రిక్తత



**ఇంఫాల్/గౌహతి/న్యూఢిల్లీ:** మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. కొందరు యువకులు బృందంగా ఏర్పడి, తాము పెట్రోల్ పోసుకుని, నిప్పంటించుకుంటామని బెదిరింపులకు దిగారు. వీరు మెయిటీ కమ్యూనిటీకి చెందిన అరంబై టెంగోల్ (ఏటీ) సంస్థ కీలక నేత కనన్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేయడంతో నిరసనలకు దిగారు. కనన్ సింగ్ మెయిటీ, కుకీ జాతి ఘర్షణల్లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. భద్రతా దళాలు ఏటీ నేత కనన్ సింగ్‌ను అరెస్టు చేసిన దరిమిలా ఇంఫాల్‌లో శనివారం రాత్రి నిరసనలు చెలరేగాయి. నిరసనకారులు రోడ్డుపై టైర్లు తగలబెట్టి రోడ్లను దిగ్బంధించారు. ఆ సమయంలో కాల్పుల శబ్దం కూడా వినిపించినట్లు స్థానికులు చెబుతున్నారు. నల్లని టీ-షర్టులు ధరించిన యువకుల బృందం పెట్రోల్ బాటిళ్లతో రోడ్లపై నిరసనకు దిగింది. 2024 ఫిబ్రవరిలో జరిగిన అదనపు పోలీసు సూపరింటెండెంట్ మోయిరంగ్థెం అమిత్ ఇంటిపై దాడి , ఒక సీనియర్ పోలీసు అధికారి కిడ్నాప్‌లో కనన్ సింగ్ ప్రధాన నిందితుడు. అప్పుడు అతను రాష్ట్ర పోలీసు కమాండో యూనిట్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. విధులలో నిర్లక్ష్యం కారణంగా అప్పట్లో అతనిని సస్పెండ్ చేశారు. ఆ తర్వాత కనన్ సింగ్ ఏఐలో భాగస్వామిగా మారాడు. నిందితుడు కనన్ సింగ్ తిరుగుబాటు గ్రూపు కుకి నేషనల్ ఆర్మీ (కేఎన్ఏ)లో కీలకంగా వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కాగా ఏటీ అనేది కుకీ గ్రామాలపై దాడులకు దిగుతున్న రాడికల్ మెయిటీ మిలీషియా అని కుకీ తెగలు ఆరోపిస్తున్నాయి. పోలీసు ఆయుధాల దోపిడీ కేసుల్లో పలువురు ఏటీ సభ్యులు కూడా ఉన్నారు. కాగా కుకీ, జోమి, హ్మార్ తెగలు పలు తిరుగుబాటు గ్రూపులలో భాగస్వామ్యం వహిస్తున్నాయి. ఈ తెగలకు చెందిన వారిలో చాలామంది మణిపూర్ హింసలో పాల్గొన్నారనే ఆరోపణలున్నాయి. గతంలో చోటుచేసుకున్న మణిపూర్ హింసాయుత ఘటనల్లో 260 మందికి పైగా జనం ప్రాణాలు కోల్పోయారు. 50 వేలమంది నిరాశ్రయులయ్యారు.

## 2026లో తమిళనాట బీజేపీ గెలుపు తథ్యం

**చెన్నై:** వచ్చే ఏడాది జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని కూటమి విజయం సాధించడం తథ్యమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. అవినీతి డీఎంకే పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. తమిళనాడులోనే కాకుండా పశ్చిమబెంగాల్‌లో కూడా బీజేపీ సత్తా చాటుతుందన్నారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కార్యకర్తలతో మధురైలో ఆదివారంనాడు జరిగిన సమావేశంలో అమిత్‌షా ప్రసంగించారు.

**మోదీ నిధులు ప్రజలకు చేరడం లేదు**

అధికార డీఎంకే అవినీతి, ప్రభుత్వ వైఫల్యాలను అమిత్‌షా విమర్శలు గుప్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 10 శాతం హామీలను కూడా అమలు చేయలేదని అన్నారు. ఎన్ని వాగ్దానాలు అమలు చేసారో జాబితా ఇవ్వాలని ముఖ్యమంత్రి స్టాలిన్‌ను సవాలు చేసారు. తమిళంలో ఇంజనీరింగ్ విద్యతో సహా హైయర్ ఎడ్యుకేషన్‌ను పట్టించుకోవడం లేదన్నారు. కల్తీ మద్యం మరణాల నుంచి టీఏఎస్ఎంఏసీలో రూ.39,000 కోట్ల స్కామ్ వరకూ డీఎంకే 100 శాతం విఫల ప్రభుత్వంగా నిలిచిందని ఆరోపించారు. స్టాలిన్ ప్రభుత్వం కేంద్ర నిధులను దుర్వినియోగం చేసిందని, కీలకమైన అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. మోదీ నిధులు తమిళనాడు ప్రజలకు చేరడం లేదని, వాటిని డీఎంకే దారిమళ్లిస్తోందని ఆరోపించారు.

**ఎన్నికల కదనరంగం**

రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు బీజేపీ కార్యకర్తలందరికీ చాలా కీలకమని, ప్రతి ఒక్కరూ చేతులు పైకెత్తి విజయ సంకల్పం చేయాలని అమిత్‌షా ఉత్తేజపరిచారు. బీజేపీ ఇటీవల సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, ఒడిశాలో గెలిచామని, హర్యానాలో అధికారాన్ని నిలుపుకొన్నామని, 26 ఏళ్ల తర్వాత ఢిల్లీలో తిరిగి అధికారంలోకి వచ్చామని చెప్పారు. జనాభా ఆధారిత నియోజకవర్గాల పునర్విభజన వల్ల తమిళనాడుకు పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గిపోతుందంటూ డీఎంకే ఆందోళనపై మాత్రం అమిత్‌షా ఎలాంటి ప్రస్తావన చేయలేదు.

# రాహుల్ 'ఫిక్సింగ్' వ్యాసానికి సీఎం ఫడ్నవీస్ కౌంటర్ ఆర్టికల్



**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో(2024)మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒక ప్రముఖ పత్రికలో వ్యాసం రాశారు. దీనిపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ, రాహుల్ ఆర్టికల్‌కు కౌంటర్‌గా మరో పత్రికలో వ్యాసం రాశారు. కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ)లోని శరద్ పవార్ వర్గం, శివసేనలోని ఉద్ధవ్ థాకరే వర్గాల కూటమి ఊహించని ఓటమిని చవిచూసిందని పేర్కొంటూ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ విధానాన్ని రాహుల్ గాంధీ తప్పుపట్టారు. దీనిపై 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో వ్యాసం రాశారు. దీనికి కౌంటర్‌గా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ రాసిన వ్యాసం నేడు(ఆదివారం)ఒక మరాఠీ దినపత్రికలో ప్రచురితమయ్యింది. దానిలో ఫడ్నవీస్ కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారని, అందుకే వారు ఇప్పుడు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం)లను తప్పుబడుతూ, ప్రజాస్వామ్య ప్రతిష్టను దిగజారుస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్రలో జరిగే ప్రతి ఎన్నికల్లోనూ ఈవీఎంలపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రతిపక్ష పార్టీలకు అలవాటుగా మారిందన్నారు. రాహుల్ గాంధీ వైఫల్యాన్ని అంగీకరించలేని నేత అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన ఎన్నికల్లో వినియోగించిన ఈవీఎంలు సరైనవేనా? అంటూ ఫడ్నవీస్ ప్రశ్నించారు. కాంగ్రెస్, ఎన్‌సీపీలోని శరద్ పవార్ వర్గం, ఉద్ధవ్ థాకరే శివసేనల మహా వికాస్ అఘాడి కూటమి నవంబర్ 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని 288 అసెంబ్లీ స్థానాల్లో 46 స్థానాలను మాత్రమే గెలుచుకుంది. అప్పటి మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ, బీజేపీల మహాయుతి కూటమి 235 సీట్లను గెలుచుకుంది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లను గెలుచుకుంది. ఇది రాష్ట్ర చరిత్రలో రికార్డుగా నిలిచింది.

## మహిళల అభివృద్ధే లక్ష్యంగా పనిచేశాం



**దిల్లీ:** మహిళల అభివృద్ధి కోసం ఎన్డీఏ సర్కార్ చేపట్టిన పథకాలు, కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి గుర్తు చేశారు. మహిళల నేతృత్వంలో సాధించిన విజయాలను ప్రస్తావించారు. కేంద్రంలో వరుసగా మూడోసారి మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటై రేపటికి ఏడాది పూర్తి కావొస్తోంది. ఈ నేపథ్యంలోనే 11 ఏళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన విజయాలను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "విద్యా, క్రీడలు, స్టార్టప్, సైన్స్ ఇలా అన్ని రంగాల్లో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపైనా మన దేశ కీర్తిని పెంచుతున్నారు. అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీఏ సర్కార్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. స్వచ్ఛ భారత్ ద్వారా వారి గౌరవాన్ని కాపాడడం నుంచి జన్‌ధన్ ఖాతాలతో వారిని ఆర్థికంగా బలోపేతం చేసేంత వరకు ఎన్నో పథకాలు అమలు చేశాం. పేద మహిళల ఆరోగ్యం దృష్ట్యా 'ఉజ్వల్ యోజన' పథకం కింద గ్యాస్ సిలిండర్లు అందించాం. 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన'తో పేదలకు ఉచితంగా ఇళు నిర్మించి ఇచ్చాం. ప్రతి ఆడబిడ్డను రక్షించేందుకు, వారు ఉన్నతంగా ఎదిగేందుకు 'బేటీ బచావో, బేటీ పడావో'ను అమలు చేశాం. పేదలు, రైతులు, యువత కోసం ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని మీరంతా చూశారు. మహిళా సాధికారతే లక్ష్యంగా 11 ఏళ్లుగా కృషి చేస్తున్నాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## దేశంలో కోవిడ్ కలకలం



**ఢిల్లీ:** భారత్‌లో రోజురోజుకూ కోవిడ్-19 యాక్టివ్ కేసులు పెరగడం ఆందోళన రేకెత్తిస్తోంది. దేశంలో కొత్తగా 1,131 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. దీంతో కేసుల సంఖ్య ఆరు వేలు దాటింది. దేశంలో ఆదివారం ఉదయం 8 గంటల నాటికి కోవిడ్-19 యాక్టివ్ కేసుల సంఖ్య 6,133కి చేరుకుందని ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కోవిడ్‌తో దక్షిణాది రాష్ట్రాల్లో ఆరుగురు మృతి చెందారు. కేరళలో ముగ్గురు, కర్ణాటకలో ఇద్దరు, తమిళనాడులో ఒకరు మృతి చెందారు. కేరళలో 1950, గుజరాత్‌లో 822, బెంగాల్‌లో 693, మహారాష్ట్రలో 595, కర్ణాటకలో 366, ఏపీలో 86, తెలంగాణలో 10 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కోవిడ్ మృతుల సంఖ్య కూడా పెరగడంతో మరో 'కరోనా వేవ్'ముంచెత్తుతుందా అన్న భయాలు సైతం వివిధ వర్గాల ప్రజల్లో నెలకొన్నాయి. కేరళలో అత్యధిక పాజిటివ్ కేసులు నమోదు కాగా, ఢిల్లీ, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, రాజస్తాన్ తర్వాతి స్థానాల్లో నిలుస్తున్నాయి. కేరళలో శనివారం నాటికి (గత 24 గంటల్లో) 192, గుజరాత్‌లో 107, పశ్చిమబెంగాల్‌లో 58, కర్ణాటకలో 15, ఆంధ్రప్రదేశ్‌లో 12 కొత్త యాక్టివ్ కేసులు వెలుగు చూశాయి. అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లోనూ యాక్టివ్ కేసులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం కేసుల వ్యాప్తికి కారణమైన ఒమిక్రాన్ సబ్‌వేరియెంట్లు, లీనియేజ్‌లు ఎగువ శ్వాసకోశ వ్యవస్థ (అప్పర్ రెస్పిరేటరీ) పైనే ప్రభావం చూపుతున్నందున పెద్దగా భయపడాల్సిన పనిలేదని వైద్య నిపుణులు అంటున్నారు.

## ముదురుతున్న తొక్కిసలాట వివాదం



**బెంగళూరు:** చిన్నస్వామి స్టేడియం వద్ద జూన్ 4న జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందిన ఘటనపై కర్ణాటక ప్రభుత్వం పలు సస్పెన్షన్లు, సీఐడీ దర్యాప్తునకు ఆదేశించినప్పటికీ నిరసనల దాడి తగ్గుముఖం పట్టడం లేదు. కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు విధాన సౌధలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ఆదివారం నిరసనలు తెలిపారు. సీఎం, డిప్యూటీ సీఎం రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేసారు. ఇదే సమయంలో, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై గవర్నర్ గిరీష్ కుమార్‌కు బెంగళూరు నివాసి ఒకరు ఫిర్యాదు చేసారు. సీఎం నిర్లక్ష్యంతోనే తొక్కిసలాట చోటుచేసుకుని 11 మంది మృతికి దారితీసిందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. బెంగళూరులోని కొట్టిగేపల్య నివాసి అయిన గిరిష్ కుమార్ ఈ ఫిర్యాదు చేశారు. రాయల్ ఛాలెంజెర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీల్ విజయోత్సవంలో పాల్గొనాలంటూ ముఖ్యమంత్రి ప్రజలను వ్యక్తిగతంగా ఆహ్వానించారని, తగినంత భద్రతా చర్యలు తీసుకోకుండానే ఆయన ప్రజలను ఆహ్వానించారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఆర్‌సీబీ వంటి ప్రైవేట్ క్రికెట్ ఫ్రాంచైస్ కోసం గ్రాండ్ రెసెప్షన్‌కు ఆతిథ్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని గిరీష్ కుమార్ ప్రశ్నించారు. ఐపీఎల్ అనేది కమర్షియల్ వెంచర్ అని, ఇందులో నేషనల్ ప్రైడ్ కంటే లాభాల ఉద్దేశమే ఉంటుందని పేర్కొన్నారు. క్రీడాకారులను ఫ్రాంచైస్‌లు కొనుగోలు చేసి డబ్బులు కోసం ఆటలు నిర్వహిస్తుంటాయని, దేశం కోసమో, రాష్ట్రం కోసమో కాదన్నారు. ఇలాంటి సెలబ్రేషన్లను నేషనల్ హీరోలైన సైనికులకో, ఒలంపిక్ అథ్లెట్ల కోసమో చేసే సెలబ్రేషన్స్‌తో పోల్చకూడదన్నారు. ఆర్‌సీబీ టీమ్‌కు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయంలో స్వాగతం పలకాల్సిన అవసరం కూడా లేదని ఆయన అన్నారు. పౌరులను కాపాడే బాధ్యతలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ఇందుకు బాధ్యులను గుర్తించాలని ఆ ఫిర్యాదులో గిరీష్ కుమార్ కోరారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.